PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 220 | విజయవాడ, గురువారం 13 మార్చి 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Thursday 13 March 2025 | Rs

ఆర్థిక రుగ్మతలను పట్టించుకోని మోడీ

- తొందరపాటు నిర్ణయాలతో అనర్థాలు
- నత్తనడకన హామీల అమలు
- విమర్శకులు, ముస్లింలే లక్ష్యంగా ప్రతీకార చర్యలు

7

ఫైనల్ బెర్త్ ఎవరిదో..?

- నేడు ముంబయి-గుజరాత్ జట్ల మధ్య డబ్ల్యుపిఎల్ ఎలిమినేటర్ మ్యాచ్

8

చేతల్లో సాధికారత

డీ లిమిటేషన్ పూర్తయితే అసెంబ్లీకి 75 మంది మహిళలు

అసెంబ్లీలో సిఎం చంద్రబాబు ప్రకటన



ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మహిళా సాధికరతను తమ ప్రభుత్వం మాటల్లో కాకుండా చేతల్లో చూపుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. శాసన సభలో 'మహిళా సాధికారత'పై జరిగిన చర్చకు బుధవారం ఆయన సమాధానమిస్తూ మహిళలకు ఆస్తి హక్కును తొలిసారి కల్పించింది టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్‌టి రామారావేనని చెప్పారు. ఆ స్ఫూర్తితోనే ఇప్పటికీ తమ ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. విద్య, ఉద్యోగాల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు అమలు చేసినట్లు తెలిపారు. స్థానిక సంస్థల్లో కూడా 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చినట్లు చెప్పారు. డీ లిమిటేషన్ ప్రక్రియ పూర్తయితే 75 మంది మహిళలు అసెంబ్లీకి వస్తారని తెలిపారు. రాష్ట్రంలోని 42 వేల మంది ఆశావర్కర్లకు గ్రాట్యుటీ అమలు చేయాలని నిర్ణయించినట్లు, పదవీ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచుతున్నట్లు చెప్పారు. 55 వేల మంది అంగన్వాడీ కార్యకర్తలకు, 48 వేల మంది ఆయాలకు మేలు చేసే విధంగా గ్రాట్యుటీ అమలుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. వచ్చే ఏడాది కాలంలో లక్ష మంది డ్వాక్రా మహిళలను వ్యాపారవేత్తలుగా మార్చనున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యేలు అందరూ సహకరిస్తే నియోజకవర్గానికి వెయ్యి మంది చొప్పున 1.75 లక్షల మందిని ఈ విధంగా అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉందన్నారు. మహిళల భద్రత కోసం 13 రకాల అంశాలతో శక్తి యాప్‌ను తీసుకొచ్చినట్లు తెలిపారు. 10 లక్షల ఎకరాల్లో మహిళా రైతులు ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారని, ఈ సంఖ్యను 50 లక్షల ఎకరాలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న పెన్షన్లలో మహిళలే 50 శాతం కంటే అధికంగా ఉన్నారని తెలిపారు. ఒక్క రోజులో రూ.5 కోట్ల విలువైన 3.80 లక్షల లావాదేవీలు నిర్వహించి 35,220 డ్వాక్రా ఉత్పత్తులను ఆన్‌లైన్ మార్కెట్ చేసి రికార్డు సాధించామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అరకు కాఫీని ప్రమోట్ చేస్తున్నట్లు చెప్పారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు 24 సంస్థలతో ఒప్పందాలను చేసుకున్నట్లు తెలిపారు. అమూల్ లాగా రాష్ట్రంలో మహిళల ఉత్పత్తులకు ఒక బ్రాండ్ తీసుకురానున్నట్లు చెప్పారు. అరటి పీచుతో బ్యాగ్‌లు, చీరలు, బొమ్మలు తయారు చేస్తున్నారని, గుర్రపు డెక్కతో కూడా బ్యాగ్‌లు తయారు చేస్తూ సంపద సృష్టిస్తున్నారని తెలిపారు. మరోవైపు ఆస్తిలో తల్లికి, చెల్లికి వాటా ఇవ్వడానికి నిరాకరించే వ్యక్తి గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నారని అన్నారు. ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సిన వ్యక్తే ఇలా చేస్తే ఎలా అని ప్రశ్నించారు.

అడుగంటుతున్న 'శ్రీశైలం' 3

- 70 టిఎంసిలకు పడిపోయిన నీటి నిల్వ

'ఉపాధి' చూపండి!

- విజయవాడలో మహాధర్నా
- కేటాయింపులు పెంచకపోతే నేతల ఇళ్లు ముట్టడిస్తాం : బి. వెంకట్
- పోరాటాలకు అండగా ఉంటాం : వి.శ్రీనివాసరావు

చేసిన పనికి వేతనాలివ్వండి!!

నినదించిన వ్యవసాయ కార్మికులు

అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్

ప్రజాశక్తి-అమరావతిబ్యూరో

'ఉపాధి పనైనా చూపండి ...తిండైనా పెట్టండి' 'ఆకలితో చంపొద్దు ..చేసిన పనికి వేతనాలివ్వండి' అంటూ వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున చేసిన నినాదాలతో విజయవాడలోని ధర్నా చౌక్ బుధవారం మారుమ్రోగింది. ఉపాధి హామీ చట్టాన్ని సమర్ధవంతంగా అమలు చేసి వలసలు నివారించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం(వ్య.కా.స) చేపట్టిన మహాధర్నాలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన వ్యవసాయ కార్మికులు భాగస్వాములయ్యారు. ఉపాధి పనుల కోసం, బకాయిల చెల్లింపుల కోసం వీరు చేసిన నినాదాలతో ఈ ప్రాంతం మారుమ్రోగింది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావుతో పాటు ఎపి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి, ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబులు ధర్నాకు హాజరై సంఘీబావం తెలిపారు. మహాధర్నా సందర్భంగా జరిగిన సభకు వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. శివనాగమణి అధ్యక్షత వహించారు. సభలో వ్యవసాయ కార్మిక సంఘం (ఎఐడబ్ల్యూయు) అఖిల భారత ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టంపై దాడి చేస్తోందన్నారు. ఉపాధి పనుల నిర్వహణపై అనేక ఆంక్షలు పెడుతోందని చెప్పారు. ఉపాధి పనుల్లో మెటీరియల్ కాంపోనెంట్ నిధులను 10 శాతం నుంచి 40 శాతానికి పెంచి యంత్రాల పనులుగా మార్చేసిందని, ఏడాది కాలంలోనే దేశంలో ఆరు కోట్ల జాబ్ కార్డులు రద్దు చేసిందని తెలిపారు. ఏటా కేంద్ర బడ్జెట్ సైజ్ పెరుగుతున్నా మూడేళ్లుగా ఉపాధి చట్టానికి కేటాయింపులు పెంచలేదని, రూ. 86 వేల కోట్లు మాత్రమే కేంద్రం కేటాయిస్తోందని తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణ పెరగడంతో కార్మికుల పని దినాలు 34 రోజులకు పడిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు దేశంలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, అగ్రవర్ణ పేదల్లో 55 శాతం మంది ఉపాధి పనులు చేస్తున్నారని, ఉపాధి హామీకి రూ. 2.5 లక్షల కోట్లు బడ్జెట్‌లో కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ చట్టానికి నిధులు పెంచితే గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు అవకాశం ఏర్పడుతుందని అన్నారు. ఉపాధి హామీ చట్టంపై రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధి పనులకు ఎక్కువ నిధులు తెచ్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రధాని మోదీపై ఒత్తిడి తీసుకురావాలని అన్నారు. కేటాయింపులు పెంచకుంటే రాబోయే రోజుల్లో ఎంపిలు, ఎమ్మెల్యేలు, మంత్రుల ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో వామపక్షాలు బలపడితే వ్యవసాయ, పారిశ్రామిక కార్మికులు, పేద రైతులు, కౌలు రైతులు హక్కులు పరిరక్షించబడతాయని చెప్పారు. యుపిఎ 1 హయాంలో వామపక్షాల చొరవతోనే ఉపాధి హామీ చట్టం కేంద్రం తీసుకు వచ్చిందని గుర్తు చేశారు. వామపక్షాలు అధికారంలో వున్న కేరళలో మిగతా 2లో

మహాధర్నాలో పాల్గొన్న వ్యవసాయ కార్మికులు

అదానీకి సమన్లు అందజేయండి

- అహ్మదాబాద్ సెషన్స్ కోర్టును కోరిన కేంద్ర న్యాయ శాఖ

న్యూఢిల్లీ : న్యూయార్క్ కోర్టులో ఉన్న కేసుకు సంబంధించి అమెరికా సెక్యూరిటీలు-ఎక్స్ఛేంజ్ కమిషన్ (ఎస్ఇసి) పంపిన సమన్లను అదానీ గ్రూప్ ఛైర్మెన్ గౌతమ్ అదానీకి అందజేయాల్సిందిగా కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ అహ్మదాబాద్ సెషన్స్ కోర్టును కోరింది. హేగ్ కన్వెన్షన్ కింద సహాయం అందజేయాల్సిందిగా ఎస్ఇసి నుండి వచ్చిన అభ్యర్థన నేపథ్యంలో కేంద్ర న్యాయ శాఖ ఈ చర్య తీసుకుంది. హేగ్ కన్వెన్షన్ ప్రకారం నిందితులకు చట్టపరమైన పత్రాలను అందజేయడంలో సభ్య దేశాలు పరస్పరం సహకరించుకోవాల్సి ఉంటుంది. ఎస్ఈసీ నుండి వచ్చిన అభ్యర్థనను గత నెల 25వ తేదీన న్యాయ శాఖకు చెందిన లీగల్ అఫైర్స్ డిపార్ట్‌మెంట్ (డిఎల్ఎ) అహ్మదాబాద్ కోర్టుకు పంపిందని అధికారిక రికార్డులు చెబుతున్నాయి. సమన్లను అదానీకి చెందిన అహ్మదాబాద్ చిరునామాలో అందజేయాలని అందులో కోరింది. అదానీ గ్రీన్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్‌లు అయిన గౌతమ్ అదానీ, ఆయన మేనల్లుడు సాగర్ అదానీలు ఇంధన ప్రాజెక్టులు పొందేందుకు భారతీయ అధికారులకు భారీగా ముడుపులు అందించారంటూ మిగతా 2లో

మండలిలోకి మార్షల్స్

- ఫీజు రీయింబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతిపై చర్చకు వైసిపి పట్టు
- ఛైర్మన్ తిరస్కరణతో ఆందోళన
- పలుమార్లు వాయిదా

మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతున్న బొత్స

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని, నిరుద్యోగ భృతి పథకంపై చర్చించాలని కోరుతూ వైసిపి సభ్యులు శాసనమండలిలో పట్టుబట్టారు. దీనికి ఛైర్మన్ కె మోషేనురాజు తిరస్కరించడంతో ఆందోళనకు దిగారు. దీంతో మూడుసార్లు మండలి వాయిదా పడింది. ఆ తరువాత ప్రారంభమైన సభలోనూ వైసిపి సభ్యుల ఆందోళన కొనసాగుతుండటంతో ఛైర్మన్ ఆదేశాలతో మార్షల్స్ మండలిలోకి ప్రవేశించారు. దీంతో వైసిపి సభ్యులు వాకౌట్ చేశారు. బుధవారం సభ ప్రారంభంకాగానే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, నిరుద్యోగ భృతిపై చర్చించాలని మోషేనురాజుకు వైసిపి సభ్యులు టి మాధవరావు తదితరులు వాయిదా తీర్మానం అందించారు. దీనిని తిరస్కరిస్తున్నట్లు ఛైర్మన్ ప్రకటించడంతో, చర్చించాలని వైసిపి సభ్యులు వారి స్థానాల నుంచి ఛైర్మన్ పోడియం ముందుకొచ్చి ఆందోళన చేశారు. ఆ సమయంలోనే ఛైర్మన్ ప్రశ్నోత్తరాలను ప్రారంభించేందుకు ప్రయత్నించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వమే బకాయిలు పెట్టి, వారే ధర్నాలు చేస్తున్నారని అన్నారు. బకాయిలు ఎందుకు పెట్టారో చెప్పాలని ప్రశ్నించారు. విద్యారంగంపై స్వల్పకాలిక చర్చ ఉందని, ఆ సమయంలో వీటిపై చర్చిద్దామన్నారు. సభ్యులు ఆందోళన కొనసాగించడంతో ప్రారంభమైన 15 నిమిషాల తరువాత సభను వాయిదా వేశారు. తిరిగి సభ ప్రారంభమైన తరువాత కూడా వైసిపి సభ్యులు తమ ఆందోళనను కొనసాగించారు. వారి ఆందోళనల మధ్యలోనే ఛైర్మన్ ప్రశ్నోత్తరాలను నిర్వహించారు. ప్లకార్డులతో వైసిపి సభ్యులు ఛైర్మన్ పోడియం ఎక్కి నినాదాలు చేయడంతో మరోసారి సభ వాయిదా పడింది. మూడోసారి సభ ప్రారంభమైన తరువాత కూడా వైసిపి సభ్యులు ఆందోళన కొనసాగిస్తుండటంతో ఛైర్మన్ ప్రశ్నోత్తరాలు పూర్తిచేసి సభను వాయిదా వేశారు. అనంతరం సభ ప్రారంభం కాకముందే మార్షల్స్ లోపలికి వచ్చి ఛైర్మన్ పోడియం వైపు ఎవరూ వెళ్లకుండా ఇరువైపులా అడ్డుగా నిలబడ్డారు. అయినా మార్షల్స్‌ను నెట్టుకొని ఛైర్మన్ పోడియం వైపు వెళ్లేందుకు వైసిపి సభ్యులు అరుణ్‌కుమార్, రమేష్ యాదవ్, మాధవరావు, కాంట్రాక్టర్ భాషా, రుహుల్లా తదితరులు ప్రయత్నించారు. ఈ సందర్భంలో మార్షల్స్‌కు వైసిపి సభ్యులకు మధ్య స్వల్ప తోపులాట జరిగింది. ఈ క్రమంలో మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ మార్షల్స్‌ను ప్రవేశపెట్టడం దురదృష్టకరమని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మార్షల్స్‌ను ఎలా ఉపయోగించారో తెలుసుకోవాలని బొత్సకు చెప్పారు. ఈ చర్యకు నిరసనగా తాము సభనుంచి వాకౌట్ చేస్తున్నట్లు బొత్సతో పాటు వైసిపి సభ్యులు సభ నుంచి బయటకు వెళ్లారు.

ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలి

డిఎస్‌సి రోడ్డు మ్యాప్ ప్రకటించాలి

ప్రైవేట్ యూనివర్సిటీలను నియంత్రించాలి

మండలిలో పిడిఎఫ్ డిమాండ్ 2

డీలిమిటేషన్‌పై ఏకాభిప్రాయం అవశ్యం

- హోలీ సందర్భంగా విద్వేషాలకు బిజెపి యత్నం
- కవ్వింపు చర్యల ఉచ్చులో పడొద్దని ప్రజలకు వినతి
- సిపిఎం పొలిట్‌బ్యూరో

న్యూఢిల్లీ : లోక్‌సభ, శాసనసభ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ (డీలిమిటేషన్) వల్ల దక్షిణాది రాష్ట్రాల్లో సీట్ల సంఖ్య తగ్గే అవకాశాలు వున్న నేపథ్యంలో దీనిపై ఏకాభిప్రాయానికి రావాల్సిన అవసరముందని సిపిఎం పొలిట్‌బ్యూరో తెలిపింది. అలాగే హోలీ, శుక్రవారం ప్రార్థనలు ఒకే రోజు రావడంతో బిజెపి నేతలు ముస్లింల పట్ల విద్వేషాన్ని రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని, ప్రజలు ఇలాంటి కవ్వింపు చర్యల ఉబిలో పడకుండా శాంతియుతంగా వేడుకలు జరుపుకోవాలని పిలుపునిచ్చింది. ఈ నెల 11, 12 తేదీల్లో సమావేశమైన సిపిఎం పొలిట్‌బ్యూరో పలు అంశాలపై చర్చలు జరిపింది. అనంతరం ఒక ప్రకటన జారీ చేసింది. ఆ వివరాలు..

శాంతియుతంగా హోలీ

హోలీ ఉత్సవాలకు సంబంధించి యుపి, బీహార్, మధ్యప్రదేశ్‌కు చెందిన మంత్రులు, ఎంఎల్‌ఎలు సహా పలువురు బిజెపి నేతలు చేసిన రెచ్చగొట్టే వ్యాఖ్యలను పొలిట్‌బ్యూరో తీవ్రంగా ఖండించింది. హోలీ పండుగ శుక్రవారం వచ్చింది. రంజాన్ సందర్భంగా ముస్లింల ప్రార్థనలు కూడా అదే రోజు జరగనున్నాయి. ఈ విషయమై శాంతి భద్రతలను చక్కగా నిర్వహిస్తామని హామీ ఇవ్వడానికి బదులుగా యుపి ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ కూడా ముస్లింలను బెదిరించారు. ఇటువంటి వ్యాఖ్యలు ముస్లింల్లో ఉద్రిక్తతలు సృష్టించడానికి, వారిని భయపెట్టడానికి ఉద్దేశించినవేనని పొలిట్‌బ్యూరో పేర్కొంది. శాంతియుతంగా హోలీ పండుగ జరిగేలా కేంద్రం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పొలిట్‌బ్యూరో డిమాండ్ చేసింది. ఎలాంటి కవ్వింపు చర్యల ఉబిలో పడరాదని అన్ని కమ్యూనిటీలకు విజ్ఞప్తి చేసింది.

డీలిమిటేషన్‌తో ఏ రాష్ట్రమూ ఇబ్బంది పడకూడదు

డీలిమిటేషన్ ప్రక్రియ వల్ల ఏ రాష్ట్రమూ ఇబ్బంది పడకూడదని సిపిఎం పేర్కొంది. 2026 తర్వాత నిర్వహించిన జనగణన ప్రాతిపదికగా శాసనసభా, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను చేపట్టాల్సి వుంది. తాజా జనాభా గణాంకాల ప్రకారం పునర్విభజన నిర్వహిస్తే పార్లమెంట్‌లో దక్షిణాది రాష్ట్రాల రాజకీయ ప్రాతినిధ్యం తగ్గిపోనుంది. అలాంటి తగ్గింపు రాజకీయంగా, ప్రజాస్వామికంగా అన్యాయమైనది, పైగా సమాఖ్య సూత్రాన్ని దెబ్బతీస్తాయి. అందువల్ల ఈ పునర్విభజన ప్రక్రియపై ఏకాభిప్రాయానికి రావాలని పొలిట్‌బ్యూరో కోరుతోంది. ఈ ప్రక్రియలో ఏ రాష్ట్రమూ కూడా సీట్ల వాటా దామాషాలో కుదింపుతో ఇబ్బంది పడకూడదు.

అమెరికా టారిఫ్‌ల బెదిరింపు

అమెరికాకు ఎగుమతి చేసే భారత ఉత్పత్తులపై టారిఫ్‌లను పెంచుతామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బెదిరిస్తున్నారు. ఏప్రిల్ 2 నుండి ప్రతీకార సుంకాలు విధిస్తామని ఇప్పటికే ప్రకటించారు. కానీ మోడీ ప్రభుత్వం ఈ అంశంపై మౌనం పాటిస్తోంది. దేశ ప్రయోజనాలను పణంగా పెట్టి ట్రంప్‌తో రాజీ పడేందుకు ప్రయత్నిస్తోంది. భారత పరిశ్రమల ప్రయోజనాలపై భారత ప్రభుత్వం ధృఢమైన వైఖరి తీసుకోవాలని, తగు ప్రతీకార చర్యలు తీసుకోవాలని పొలిట్‌బ్యూరో డిమాండ్ చేసింది.

పార్టీ మహాసభ

పార్టీ 24వ అఖిల భారత మహాసభ కోసం రాజకీయ నిర్మాణ నివేదిక ముసాయిదాపై పొలిట్‌బ్యూరో చర్చించింది. మార్చి 22, 23 తేదీల్లో జరిగే కేంద్ర కమిటీ సమావేశంలో ఈ ముసాయిదాను ప్రవేశపెట్టి, చర్చించిన అనంతరం ఆమోదిస్తారు.

అటవీ ప్రాంతమన్న సాకుతో

కాశినాయన అన్నదాన సత్రాలు ధ్వంసం

- టిడిపి కూటమి సర్కారు తీరుపై స్థానికుల ఆగ్రహం

ప్రజాశక్తి- కడప ప్రతినిధి/కాశినాయన

వైఎస్ఆర్ జిల్లా బద్వేల్ నియోజకవర్గ పరిధిలోని కాశినాయన క్షేత్రానికి చెందిన స్నానపు గదులను, కుమ్మరుల, రజకుల అన్నదాన సత్రాలను, గోశాల, గెస్ట్‌హౌస్‌లను అటవీశాఖ అధికారులు కూల్చివేయడం దుమారం రేపుతోంది. అటవీ ప్రాంతంలో ఇవి ఉన్నాయనే సాకుతో అధికారులు ఈ చర్యకు పాల్పడ్డారు అదాని, అంబాని వంటి పారిశ్రామికవేత్తలకు అటవీ ప్రాంతంలో ఇష్టానుసారంగా వేలాది ఎకరాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న సంగతి తెలిసిందే. అదే సమయంలో సామాన్యులు, పేదలు, యాత్రికుల ఆకలిని తీరుస్తున్న అన్నదాన సత్రాన్ని ఇతర వసతి సదుపాయలపై ప్రభుత్వం విరుచుకుపడటం కలకలం రేపింది. నాలుగు రోజుల క్రితం కూల్చివేసిన అన్నదాన సత్రాన్ని అన్నమయ్య కళాపీఠానికి చెందిన విజయశంకరస్వామిజీ పరిశీలించారు. సనాతన ధర్మాన్ని కాపాడతామనే పేరుతో వచ్చిన పవన్‌కల్యాణ్, చంద్రబాబు... కాశినాయన క్షేత్రం పట్ల వివక్ష చూపడం విస్మయాన్ని కలిగిస్తోందని ఆయన అన్నారు.

పవన్ కల్యాణ్ శాఖలోనే...

సనాతన ధర్మాన్ని తలకెత్తుకున్నానని పదేపదే ప్రకటించిన డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు చెందిన అటవీశాఖలోనే ఈ పరిణామం చోటుచేసుకోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. అన్ని దానాల్లోకెల్లా అన్న దానం గొప్పదని హిందూ ధర్మం చాటి చెబుతుండగా దానికి భిన్నంగా కూల్చివేతలకు ఎలా దిగుతారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.కాశినాయన క్షేత్రానికి చెందిన పలు అన్నదాత సత్రాలు, ఇతర వసతి సదుపాయాలను తొలగించాలని అటవీశాఖ అధికారులు కొంత కాలంగా హుకుం జారీ చేస్తున్నారని, దీనిని అడ్డుకోవాలని స్థానికులు పలువురు మిగతా 7లో

కాశినాయన క్షేత్రం అన్నదాన సత్రాన్ని కూల్చివేస్తున్న ఫారెస్టు అధికారులు (ఫైల్)

30 రోజుల కాల్పుల విరమణ !

- రష్యాతో తక్షణమే చర్చలు
- జెడ్డా సమావేశంలో అమెరికా ప్రతిపాదనకు ఉక్రెయిన్ అంగీకారం

7

చిత్తూరులో దోపిడీ దొంగల హల్‌చల్

- తుపాకులతో షాపింగ్ మాల్‌లోకి చొరబాటు
- సినిమా ఫక్కీలో పోలీసుల రెస్క్యూ ఆపరేషన్
- నలుగురు అరెస్టు
- ఇద్దరు పరారీ

5

రాజ్యాంగాన్ని సబ్జెక్టుగా పరిచయం చేయాలి

- మండలి చైర్మన్ సూచన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విద్యలో రాజ్యాంగాన్ని ఒక సబ్జెక్టుగా తీసుకురావాలని శాసనమండలి చైర్మన్ కె మోషేనురాజు విద్యాశాఖమంత్రి నారా లోకేష్‌కు సూచించారు. విద్య సంస్కరణలపై శాసనమండలిలో బుధవారం జరిగిన చర్చ సందర్భంగా చైర్మన్ జోక్యం చేసుకుంటూ ఈ సూచన చేశారు. సమాజంలో రాజ్యాంగంపై ఒక అపోహ కొనసాగుతోందన్నారు. దీనివల్ల రెండు వర్గాలుగా విడిపోయే విధానం కొనసాగుతుందన్నారు. రాజ్యాంగాన్ని ఒక సబ్జెక్టుగా ప్రవేశపెడితే దానిపై ఉన్న అపోహ తొలిగి విద్యార్థులందరూ స్నేహభావంతో ఉంటారని సూచించారు. చత్తీస్‌ఘడ్, ఢిల్లీ వంటి రాష్ట్రాలు ఇప్పటికే ఒక సబ్జెక్టుగా విద్యార్థులకు ప్రవేశపెట్టాయని తెలిపారు. రాష్ట్రంలో కూడా ప్రవేశపెడితే రాజ్యాంగంపై గౌరవం పెరిగేందుకు, చట్టాలపై అవగాహన చేసుకునే అవకాశం ఉందన్నారు. పెద్దమనసుతో రాజ్యాంగాన్ని సబ్జెక్టుగా పరిచయం చేయాలని సూచించారు. వైద్య, విద్యలలో సమాజంలో సామాజిక అసమానతలు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పెద్దలకు ఒక్కలా, పేదలకు మరోలా జరుగుతోందని, దీనిని ఎలా సమాంతరం చేస్తారో వివరంగా చెప్పాలని కోరారు. రాజ్యాంగ లక్ష్యాలను తెలిపే పీఠికను ఉన్నత పాఠశాల స్థాయి నుంచి పిజి వరకు ఒక పేజి ముద్రించాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు సూచించారు.

బోరుగడ్డకు బెయిల్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వివిధ కేసుల్లో నిందితుడిగా రాజమండ్రి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న వైసిపి సానుభూతిపరుడు బోరుగడ్డ అనిల్‌కుమార్‌ను గుంటూరు పట్టాభిపురం పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. గతంలో ఒక ఫాస్టర్‌ను బెదిరించిన కేసులో పట్టాభిపురం పోలీసులు రాజమండ్రి జైలుకు వచ్చి పిటి వారంట్‌పై అనిల్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఫాస్టర్ మరియదాసు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా అరెస్టు చేసి గుంటూరు కోర్టులో హాజరుపరిచారు. కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. దీంతో పట్టాభిపురం పోలీసులు తిరిగి ఆయనను రాజమండ్రి జైలుకు తరలించారు.

ఎమ్మెల్సీ నామినేషన్ల పరిశీలన పూర్తి

- ఐదుగురి నామినేషన్లకు ఆమోదం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

శాసన మండలిలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు నామినేషన్ల పరిశీలన ప్రక్రియను అధికారులు పూర్తి చేశారు. ఐదు స్థానాలకు ఐదుగురు అభ్యర్థులు అందించిన నామినేషన్లు చెల్లుబాటు అయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వనితారాణి బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. పరిశీలన అనంతరం టిడిపి అభ్యర్థులు కావలి గ్రీష్మ ప్రసాద్, బి.తిరుమల నాయుడు, బీదా రవిచంద్ర, జనసేన అభ్యర్థి కె.నాగేంద్రబాబు, బిజెపి అభ్యర్థి సోము వీర్రాజు నామినేషన్లు నిబంధనల ప్రకారం చెల్లుబాటు అయ్యేవిగా ఉండటంతో శాసన సభ ఎన్నికల రిటర్నింగ్ అధికారి నామినేషన్లను ఆమోదించారు.

గ్రానైట్ వ్యాపారుల సమస్యలు పరిష్కరిస్తాం

- మంత్రి కొండపల్లి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గ్రానైట్ వ్యాపారుల సమస్యలను వీలైనంత త్వరితగతిన పరిష్కరిస్తామని ఎంఎస్ఎంఇ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. తాడిపత్రి ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి నేతృత్వంలో గ్రానైట్ వ్యాపారుల బృందం సచివాలయంలో మంత్రిని బుధవారం కలిసి తమ సమస్యలు తెలియజేసింది. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ... గ్రానైట్ వ్యాపారులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని, వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రివర్గం దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు తెలిపారు. విద్యుత్ చార్జీలు, రాయల్టీ సహా ఇతర పన్నుల తగ్గించాలని వ్యాపారులు కోరారు. లేకపోతే గ్రానైట్ రంగం మనుగడే కష్టంగా మారే పరిస్థితి ఉందని చెప్పారు.

నాట్స్ సంబరాలకు ఆహ్వానం

అమెరికా ఫ్లోరిడా, తంపాలో జులై 4 నుండి జరిగే నార్త్ అమెరికా తెలుగు అసోసియేషన్ ఎనిమిదో సంబరాల్లో పాల్గొనాలని ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాయకులు ప్రవాసాంధ్రుల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ను కోరారు. బుధవారం ఆయనను అమెరికా తెలుగుసంఘం సభ్యులు కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. మంత్రిని కలిసిన వారిలో మండాడి శ్రీహరి, గుత్తికొండ శ్రీనివాస్, పిన్నమనేని ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

అదానీకి సమన్లు అందజేయండి

(మొదటి పేజీ తరువాయి)

ఎస్ఈసీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ముడుపుల కేసు అదానీ గ్రూపులో కలకలం రేపింది. అయితే 1977వ సంవత్సరపు ఫారిన్ కరప్ట్ ప్రాక్టీసెస్ యాక్ట్ అమలును నిలిపివేస్తూ డోనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయంతో ఆ కంపెనీ ఊపిరి పీల్చుకుంది. అమెరికాలో అదానీపై పెద్దగా చట్టపరమైన చర్యలు ఉండబోవని భావిస్తోంది. ఇదిలావుండగా చట్టపరమైన సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ అమెరికాలో వ్యాపార అవకాశాలను అన్వేషించేందుకు అదానీ గ్రూప్ ప్రయత్నాలు ప్రారంభించింది.

సమస్యల పరిష్కారానికి

కాటికాపరులు ఉద్యమించాలి

- డియస్‌యంయం జాతీయ నాయకులు వి.శ్రీనివాసరావు

సదస్సులో మాట్లాడుతున్న వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-అమరావతిబ్యూరో

కాటి కాపరులు తమ సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలని దళిత సోషణ్ ముక్తి మంచ్ (డియస్‌యంయం) జాతీయ నాయకులు వి.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. వారి పోరాటాలకు సిపిఎం అండగా నిలుస్తుందని అన్నారు. స్మశానంలో గుంతలు తీసి, పూడ్చి కాల్చే కాటికాపరుల రాష్ట్ర సదస్సు విజయవాడ క్రీస్తురాజుపురం సున్నపుబట్టీల సెంటర్‌లోని పూలే అంబేత్కర్ భవన్‌లో బుధవారం జరిగింది. సంఘ రాష్ట్ర నాయకులు జి.కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో శ్రీనివాసరావు మాట్లాడుతూ కాటికాపరులకు ప్రభుత్వాలు సరైన, గుర్తింపు, గౌరవం ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆలిండియా ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ మాట్లాడుతూ కాటికాపరులకు ప్రభుత్వాలు భూమి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పిస్తేనే గౌరవ ప్రదంగా జీవించగలరని అన్నారు. కాటికాపరుల సమస్యలను వ్యవసాయ కార్మిక సంఘం, డియస్‌యంయంలు సంయుక్తంగా కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళతామని అన్నారు. కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దళితులకు అవకాశాలు రాకుండా అడ్డుకుంటోందన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం తగినన్ని దళితుల అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించడం లేదని అన్నారు. ఐక్య ఉద్యమాలతోనే నిధులు రాబట్టుకోగలని అన్నారు. సంఘ రాష్ట్ర నాయకులు ఎండి ఆనంద్‌బాబు మాట్లాడుతూ జిల్లా, మండల స్థాయిల్లో స్మశానవాటికల్లో సర్వేలు నిర్వహించి వృత్తిలో ఏఏ కులాలున్నాయో గుర్తించి ప్రభుత్వానికి నివేదిక అందించాలన్నారు. కెవిపిఎస్ ఉపాధ్యక్షులు జి.నటరాజ్, ఓ.రంగమ్మ, డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్రాంతికుమార్, నాయకులు రమణ, యోగానంద్, హుస్సేన్ తదితరులు సభలో పాల్గొన్నారు.

ఈ ఏడాదిలోనే ఉపాధ్యాయుల భర్తీ

- ఎస్‌సి కమిషన్ నివేదికపై చర్చించి నిర్ణయం
- పారదర్శకంగా ఉపాధ్యాయుల సీనియారిటీ లిస్ట్
- కలిసికట్టుగా ఆంధ్ర మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ విధానం
- విద్యా సంస్కరణలపై మండలిలో నారా లోకేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను ఈ ఏడాదిలోనే భర్తీ చేస్తామని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బుధవారం శాసన మండలిలో ప్రకటించారు. శాసన మండలిలో విద్యాశాఖలో సంస్కరణలపై లఘు చర్చకు మంత్రి నారా లోకేష్ సుదీర్ఘ వివరణలో ఈ ఏడాదిలో డిఎస్‌సి నోటిఫికేషన్‌పై ఎలాంటి అనుమానం అక్కర్లేదన్నారు. వర్గీకరణపై వన్ మ్యాన్ కమిషన్ నివేదిక వచ్చిందని, ప్రభుత్వ పరిశీలనలో ఉందన్నారు. నివేదికపై చర్చ అనంతరం కేబినెట్ ఆమోదంతో ఎస్సీ కమిషన్ కు పంపి, నోటిఫికేషన్ విడుదల చేసిన వెంటనే డిఎస్‌సి నోటిఫికేషన్ ఇస్తామని మంత్రి లోకేష్ తెలిపారు. ఈ ఏడాదిలోనే ఉపాధ్యాయుల భర్తీ పూర్తిచేస్తామన్నారు. ఉపాధ్యాయులపై బోధనేతరపనుల వత్తిడి లేకుండా చూస్తామని వీరికి సింగిల్ యాప్ తీసుకువస్తామన్నారు. టీచర్ల సీనియారిటీ విషయంలో రాష్ట్ర చరిత్రలో మొదటిసారి సినియారిటీ లిస్ట్ ను పారదర్శకంగా రూపొందిస్తున్నామని, ఏవైనా సలహాలు, సూచనలు ఉంటే ఇవ్వాలన్నారు.

టీచర్ ట్రాన్స్ ఫర్ యాక్ట్ ను ఈ సమావేశాల్లోనే తీసుకువస్తామని తెలిపారు. కలిసికట్టుగా ఆంధ్ర మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ను ప్రపంచానికి పరిచయం చేద్దామని వివరించారు. గడచిన ఐదేళ్లలో 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారని తెలిపారు. గత ప్రభుత్వ హయంలో ఉపాధ్యాయులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేస్తామని ప్రకటించారు. గత ప్రభుత్వ హయాంలో రూ.4,271 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లిస్తామన్నారు. కొత్త ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానంలో ఏప్రిల్ 24 తర్వాత నేరుగా కాలేజీ అకౌంట్ లోకి నిధులు జమచేస్తామని, ఇప్పటికే వెయ్యి కోట్ల రూపాయలు చెల్లించామని కొంతమంది కాలేజీ యాజమాన్యాలు విద్యార్థుల వద్ద బలవంతంగా ఫీజులు వసూలు చేస్తున్నారని అటు వంటి కళాశాలలపై చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

గత ప్రభుత్వం ఎలాంటి సన్నద్ధత లేకుండా వెయ్యి పాఠశాలల్లో సీబీఎస్ఈ ప్రవేశపెట్టారని, ఉపాధ్యాయులకు ఎలాంటి శిక్షణ ఇవ్వలేదన్నారు. విద్యార్థులను సన్నద్ధం చేయలేదన్నారు. దీని వల్ల చాలా మంది ఇబ్బంది పడ్డారన్నారు. నాడు-నేడు కింద మొదటి విడత పనులు పూర్తిచేసేందుకు రూ.881 కోట్లు అవసరమని నాడు-నేడులో అభివృద్ధి చేసిన పాఠశాలలనే విలీనం పేరుతో మూసివేశారని తెలిపారు. విద్యార్థుల యూనిఫాంలు, కిట్ల పంపిణీలో ఎక్కడా అక్రమాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, వీటిపై రాజకీయనాయకుల ఫోటోలు లేవన్నారు. ఈ ఏడాది ఇంటర్‌లో ప్రవేశాలు పెరిగాయన్నారు.

గతప్రభుత్వంలో విసీల నియామకంలో అనేక అక్రమాలు జరిగాయని, వైసిపికి అనుకూలంగా ఉన్న వారిని నియమించారని తెలిపారు. తాము విసిల నియామకంలో పారదర్శకంగా వ్యవహరించామని తెలిపారు స్వాంతంత్ర్య సమరయోధుల గురించి విద్యార్థులకు తెలియజేస్తామన్నారు. గంజాయి, డ్రగ్స్ ను నియంత్రణకు యుద్ధం ప్రకటించామని డ్రగ్స్ వద్దు బ్రో క్యాంపెయిన్ నిర్వహిస్తున్నామని ప్రతి విద్యా సంస్థలో ఈగల్ కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 15 ఏళ్ల తర్వాత ఇంటర్ విద్యలో సంస్కరణలు తీసుకువస్తున్నామని తెలిపారు. అలాగే విశ్వవిద్యాలయాల్లో అనేక సంస్కరణలు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో ఖాళీగా ఉన్న 3,282 పోస్టులు భర్తీ చేస్తామని, అడ్మినిస్ట్రేషన్ కోసం యూనిఫైడ్ యాక్ట్ తీసుకువస్తామని, డీప్ టెక్ యూనివర్సిటీ ఏర్పాటుచేయాలని భావిస్తున్నామన్నారు. లా, స్పోర్ట్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామన్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీల విషయంలో సమస్యలు పరిష్కరిస్తామన్నారు. లైబ్రరీలను బలోపేతం చేస్తామన్నారు.

ఒక్క రూపాయీ భారం మోపం

- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో విద్యుత్ వినియోగదారులపై ఒక్క రూపాయి ఛార్జీ భారం మోపేది లేదని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. శాసన సభలో బుధవారం జరిగిన డిమాండ్లపై చర్చలో భాగంగా మంత్రి మాట్లాడుతూ... విద్యుత్ కొనుగోళ్లను 60 శాతం తగ్గించినట్లు తెలిపారు. ఎపి జన్‌కో విద్యుత్ ఉత్పత్తిని పెంచిందన్నారు. 2014-19 మధ్య రాష్ట్రంలో మిగులు విద్యుత్ ఉండగా, గత ప్రభుత్వం ఈ రంగాన్ని అస్థవ్యస్థం చేసిందన్నారు. థర్మల్ పవర్ ప్లాంట్లలో ఉత్పత్తి నిలిపివేసి ప్రైవేటు సంస్థల నుంచి అధిక మొత్తం చెల్లించి విద్యుత్ కొనుగోలు చేసిందన్నారు.

చంద్రన్న బీమా అమలుపై కమిటీ

రాష్ట్రంలో చంద్రన్న బీమా పథకం అమలుపై సిఎస్ నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేసినట్లు కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. శాసనసభలో డిమాండ్లపై చర్చలో భాగంగా మంత్రి సమాధానమిస్తూ... గత ప్రభుత్వ హయాంలో 3,553 మంది వివిధ ప్రమాధాల్లో చనిపోతే కేవలం 942 మందికే బీమా చెల్లించారన్నారు. మిలిన వారికి వాలంటీర్లనతో తప్పుడు నివేదికలు సేకరించి బీమా లేకుండా చేశారని చెప్పారు. భవన నిర్మాణ కార్మికుల బోర్డును పునర్యవస్థీకరించి, నిలిపివేసిన 12 పథకాలను అమలు చేస్తామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 9 చోట్ల ఇఎస్ఐ ఆసుపత్రులు ఏర్పాటుకు ప్రతిపాదించామన్నారు.

పట్టణ ప్రాంతాల్లో 1.50 కోట్ల మంది జనాభా

గ్రామాల నుంచి పట్టణాలకు ప్రజలు వలస రావడంతో పట్టణ జనాభా 1.50 కోట్లకు చేరిందని పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. శాసన సభలో డిమాండ్లపై చర్చకు సమాధానమిస్తూ... మున్సిపాలిటీల్లో నిధుల కొరతను పరిష్కరించేందుకు సిఎఫ్ఎంఎస్‌తో సంబంధం లేకుండా మున్సిపాలిటీల్లో నిధులు అక్కడే ఖర్చు చేసకునేలా నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఈ బడ్జెట్‌లో మున్సిపల్ శాఖకు 13,862.29 కోట్లు కేటాయించారని, గత బడ్జెట్ కంటే 17 శాతం అధికమన్నారు. అమృత్ 2.0లో రూ.10వేల కోట్లతో హైబ్రిడ్ యాన్యుటీ విధానంలో తాగునీటి పథకం రూపొందించామన్నారు.

ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలి

- డిఎస్‌సి రోడ్డు మ్యాప్ ప్రకటించాలి
- ప్రైవేట్ యూనివర్సిటీలను నియంత్రించాలి
- మండలిలో పిడిఎఫ్ డిమాండ్

పిడిఎఫ్ ఎమ్మెల్సీలు కెఎస్ లక్ష్మణరావు, ఐవి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ప్రభుత్వ యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే భర్తీ చేయడంతో పాటు, డిఎస్‌సికి రోడ్ మ్యాప్ ప్రకటించాలని పిడిఎఫ్ డిమాండ్ చేసింది. విద్యాశాఖలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకువస్తున్న సంస్కరణలపై శాసనమండలిలో బుధవారం చర్చ జరిగింది. ఈ చర్చల్లో పాల్గొన్న పిడిఎఫ్ సభ్యులు ఈ మేరకు తక్షణం చర్యలు తీసుకోవాలని కోరారు. కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ యూనివర్సిటీల్లో ప్రొఫెసర్, అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులు సుమారు 5వేల వరకు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. కోర్టు కేసులు అడ్డంకి పేరుతో భర్తీ చేయడం లేదన్నారు. బోధించే సిబ్బంది లేకుండా యూనివర్సిటీలు ఎలా పనిచేస్తాయని ప్రశ్నించారు. కోర్టు కేసులు పరిష్కరించి నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బిఆర్ అంబేద్కర్, తెలుగు యూనివర్సిటీల కేంద్రాలను రాష్ట్రంలో ప్రారంభించి అడ్మిషన్లు నిర్వహించాలని కోరారు. ప్రైవేట్ యూనివర్సిటీలపై రాష్ట్రప్రభుత్వం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ఈ యూనివర్సిటీల్లో విద్యార్థుల సంఖ్యకు పరిమితి లేదని, సీట్ల భర్తీలో రిజర్వేషన్ల విధానం లేదన్నారు. ఫీజులపై కూడా నియంత్రణ లేదన్నారు. ఎలాంటి ప్రమాణాలు లేకుండా రాష్ట్రంలో ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు నడుస్తున్నాయని చెప్పారు. గత ప్రభుత్వం డిగ్రీ కోర్సుల్లో మేజర్, మైనర్ విధానం ప్రవేశపెట్టిందని, దీనివల్ల కొన్ని సబ్జెక్టుల్లో మాత్రమే విద్యార్థులు చేరుతున్నారని తెలిపారు. కాబట్టి మేజర్, మైనర్ విధానాన్ని పున: పరిశీలించాలని కోరారు. ప్రభుత్వ డిగ్రీ, జూనియర్, పాలిటెక్నిక్ కళాశాలల్లో పనిచేస్తున్న అధ్యాపకులను రెగ్యులర్ చేయాలని కోరారు. ప్రైవేట్ కళాశాలల్లో పిజి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తింపచేయకుండా గత ప్రభుత్వం తీసుకొచ్చిన జివో 77ను రద్దు చేయాలని కోరారు. స్థానిక సంస్థలు ప్రజల నుంచి వసూలు చేస్తున్న గ్రంథాలయాల పన్నును గ్రంథాలయాలకు చెల్లించాలని కోరారు. తెలుగు అకాడమీ కోసం శాశ్వత భవనం ఏర్పాటు చేయాలని కోరారు. ముఖ్యమంత్రి తొలిసంతకం చేసిన మెగా డిఎస్సి భర్తీకి రోడ్డు మ్యాప్ ప్రకటించాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్లకు గుర్తింపు కార్డులు, హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు.

రాజ్యాంగ లక్ష్యాలకు అనుగుణంగా బోధన: ఐ వెంకటేశ్వరరావు

దేశ రాజ్యాంగ లక్ష్యాలకు అనుగుణంగా పాఠశాలల్లో బోధన ఉండాలని మరో పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వరరావు రాష్ట్రప్రభుత్వానికి సూచించారు. పాఠ్యాంశ పుస్తకాలు, సిలబస్ రాజ్యాంగ లక్ష్యాలకు అనుగుణంగా ఉండాలని కొఠారి కమిషన్ చెప్పిందన్నారు. పాత భావాలు,పనికిరాని భావాలు కాకుండా దేశం, సమాజానికి ఉపయోపడే పద్ధతుల్లో రాజ్యాంగ లక్ష్యాలకు అనుగుణంగా సూక్తులు, బోధనలు ఉండాలని సూచించారు. ప్రభుత్వ ప్రాథమిక విద్యను విధ్వంసం కావడానికి ప్రపంచబ్యాంకు, దాని అనుబంధ ప్రాజెక్టులే కారణమని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాథమిక విద్యను ప్రపంచ బ్యాంకు ప్రయోగశాలగా మార్చారన్నారు. అధికారంలోకి వచ్చిన పార్టీలు కూడా వారి రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా పాఠశాల విద్యను మార్చేశారని విమర్శించారు. కొఠారి కమిషన్ మార్గదర్శకాలను పరిగణన లోకి తీసుకోకుండా పిల్లలకు బడిని దూరం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యాహక్కు చట్టం ప్రకారం 1 నుంచి 8వ తరగతి వరకు మాతృభాషలోనే జరగాలని, అప్పుడే పిల్లలకు అర్థమవుతోందన్నారు. కానీ రాజకీయ ప్రయోజనం కోసం ఇంగ్లీష్ మీడియాన్ని ప్రవేశపెడుతున్నారని చెప్పారు. 2007లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం సిబిఎస్ఇ సిలబస్ విధానాన్ని తీసుకొచ్చేందుకు అభిప్రాయాలు, చర్చలు నిర్వహించిందన్నారు. జాతీయ పరిశోధన విద్యామండలి(ఎన్‌సిఇఆర్‌టి) కంటే రాష్ట్ర పరిశోధన విద్యామండలి (ఎస్‌సిఇఆర్‌టి) సిలబస్ బాగుందనే అభిప్రాయానికి ప్రభుత్వం వచ్చిందన్నారు.

'ఉపాధి' చూపండి!

(మొదటి పేజీ తరువాయి)

మహాధర్నాలో అభివాదం చేస్తున్న నాయకులు బి వెంకట్, వి శ్రీనివాసరావు, వి వెంకటేశ్వరరావు, హరిబాబు, శివ నాగమణి తదితరులు

వ్యవసాయ కార్మికులకు సంక్షేమ చట్టం ఉందని తెలిపారు. ఉపాధి పని ఉంటే వ్యవసాయ కార్మికులకు కూలి కోసం బేరమాడే శక్తి వుంటుందని అన్నారు. అందుకే ఈ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్రం చూస్తోందన్నారు. రాష్ట్రంలో 13 లక్షలు జాబ్ కార్డులు తగ్గించారన్నారు. మరింతగా తగ్గించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఈ పరిస్థితుల్లో ఉపాధి చట్టాన్ని పరిరక్షించుకునేందుకు , డిమాండ్ల సాధనకు వ్యవసాయ కార్మిక సంఘం చేసే ఆందోళనలు, పోరాటాలకు సిపిఎం అండగా నిలుస్తుందన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 100 రోజులు ఉపాధి పని పూర్తి చేసుకున్న గ్రామీణ పేదలకు అదనంగా పని దినాలు కల్పించాలన్నారు. నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలన్నారు. సమ్మర్ అలవెన్స్ 30 శాతం కలపాలని, ప్రతి వారం ప్లే స్లిప్‌లు ఇవ్వాలన్నారు. వలస కార్మికులకు గుర్తింపు కార్డులిచ్చి ఉచిత రవాణా సదుపాయం కల్పించాలన్నారు. ప్రమాదాల్లో చనిపోయిన కార్మికులకు బీమా సౌకర్యం రూ. 25 లక్షల నగదు, రెండు ఎకరాల భూమి ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ఆధార్ అనుసంధాన పేమెంట్ పథకాన్ని రద్దు చేయాలని, రోజు కూలిని రూ. 600కు పెంచాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లు పరిష్కరించకుంటే రాబోయే రోజుల్లో గ్రామ సచివాలయాలు, జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల వద్ద ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్య.కా.స రాష్ట్ర నాయకులు అన్వేష్, ఎం. పుల్లయ్య, అంకణాల ఆంజనేయులు, ఎం.కృష్ణమూర్తి, కోట కల్యాణ్, ఇ. అప్పారావు, పిల్లి రామకృష్ణ, జె.సత్యనారాయణ, ఎ.శ్రీనివాసు, ఈశ్వరరావు, పిల్లి ప్రసాద్ పాల్గొన్నారు.

జెఎల్‌పిఎం సమస్య పరిష్కారానికి చర్యలు

- అసెంబ్లీలో రెవెన్యూశాఖ మంత్రి అనగాని

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

జాయింట్ ఎల్‌పిఎంలలో ఏర్పడిన సమస్యల వల్ల భూముల మ్యుటేషన్ చేసుకునేందుకు సమస్యలు ఏర్పడ్డాయని, వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాదు తెలిపారు. బుధవారం ఉదయం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సందర్భంగా సభ్యులు పూసపాటి అదితి విజయలక్ష్మి, గౌతు శిరీష, మిరియాల శిరీషాదేవి, బండారు శ్రావణిశ్రీ, వేమిరెడ్డి ప్రశాంతి, కొణతాల రామకృష్ణ తదితర సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. గత ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో తలెత్తిన సమస్యలను దాదాపు 98 శాతం పరిష్కరించామని పేర్కొన్నారు. రీసర్వే ప్రాజెక్టును శాస్త్రీయంగా అమలు చేయకపోవడం వల్లనే ఈ సమస్యలు తలెత్తాయని పేర్కొన్నారు.. భూ యజమానుల కోరిక మేరకు సరిహద్దుల్లో తప్పులు దిదేందుకు బిఎస్ఓ 34 పేరా నెంబరు 8లో వీలు కల్పించామని చెప్పారు. ఇప్పటి వరకూ సబ్ డివిజన్ కోసం 85,571 దరఖాస్తులు రాగా 69,142 దరఖాస్తులు పరిష్కరించామని పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకున్న ప్రత్యేక చర్యల వల్ల రైతులు, భూయజమానులు తమ భూములు రిజిస్ట్రేషన్ చేసుకునే వీలు కలిగిందని తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో 6688 గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేశారని, అదంతా తప్పుల తడకగా మారిందని అన్నారు.

జర్నలిస్టుల సమస్యలపై...

జర్నలిస్టులకు ఏ మండలంలో రేషన్‌కార్డు ఉంటే ఆ మండలంలోనే ఇళ్లస్థలం ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నామని వివరించారు. భూ సంబంధం అంశాలపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం జర్నలిస్టులకు ఇళ్లస్థలాల కేటాయింపుపై అధ్యయనం చేసి సిఫార్సు చేస్తుందని తెలిపారు. సుప్రీం కోర్టు తీర్పు ఉన్న నేపథ్యంలో జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఎలా ఇవ్వాలన్న కోణంలో కసరత్తు చేస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం జర్నలిస్టులను మోసం చేసిందని పేర్కొన్నారు.

తలసేమియా రోగులకు ఉచితంగా రక్తం : మంత్రి సత్యకుమార్

తలసేమియా రోగులకు ఎంత రక్తం అవసరం అయితే అంత ఉచితంగా ఇస్తున్నామని వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు. బిజెపి సభ్యులు విష్ణుకుమార్‌రాజు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. పరిస్థితి తీవ్రత, చికిత్స రకం, రోగి ప్రభుత్వ లేదా ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారా అనే అంశం అధారంగా ఖర్చు ఉంటుందని వివరించారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం చికిత్స చేస్తున్నామని చెప్పారు. వారికి నెలకు రూ.10 వేల పెన్షన్ ఇస్తున్నామని వివరించారు.

జూన్ నాటికి 3 లక్షల ఇళ్లు

- మంత్రి పార్థసారథి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

జూన్ నెలాఖరులోగా 3 లక్షల ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి గృహప్రవేశాలకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో బుధవారం ఆయన మాట్లాడుతూ... గత ప్రభుత్వ హయాంలో 18.04 లక్షల ఇళ్లు మంజూరైతే 5.87 లక్షల ఇళ్లు మాత్రమే పూర్తి చేసిందని, 12.20 లక్షల ఇళ్లను అసంపూర్తిగా వదిలేసిందని పేర్కొన్నారు. యూనిట్ విలువ రూ.1.80 లక్షల్లో కేవలం రూ.30 వేలు మాత్రమే గత ప్రభుత్వం లబ్ధిదారులకు చెల్లించిందన్నారు. ఎస్సి, బిసి లబ్ధిదారులకు రూ.50 వేలు, ఎస్టిలకు రూ.75 వేలు, పివిటిజిలకు 1 లక్ష అదనపు ఆర్థిక సాయం అందించేందుకు ఇటీవలే ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. పిఎం జన్‌మాన్, పిఎంఎవై అర్బన్, పిఎంఎవై రూరల్ పథకాల కింద 5,98,710 మందికి ఈ అదనపు సాయం వర్తిస్తుందన్నారు.

పుస్తకాన్ని విడుదల చేస్తున్న హేమలత, సి హెచ్ నరసింగారావు, కుమార్

'విశాఖ ఉక్కుకు ఊతమివ్వని ప్యాకేజీ' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-అమరావతిబ్యూరో

విజయవాడలో దుర్గాపురంలోని సిఐటియు రాష్ట్ర కార్యాలయంలో బుధవారం జరిగిన సిఐటియు రాష్ట్ర కమిటీ సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో విశాఖ స్టీల్ ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ప్రచురించిన 'విశాఖ ఉక్కుకు ఊతమివ్వని ప్యాకేజీ' పుస్తకాన్ని ఆవిష్కరించారు. సిఐటియు ఆలిండియా అధ్యక్షులు డాక్టర్ హేమలత, రాష్ట్ర అధ్యక్షులు ఎ.వి.నాగేశ్వరరావు, ప్రదాన కార్యదర్శి నర్సింగరావు, విశాఖ జిల్లా అధ్యక్షులు కె.ఎం. శ్రీనివాసరావు, కార్యదర్శి ఆర్ కుమార్ తదితరులు పుస్తక ఆవిష్కరణలో పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారానికి 15 నుంచి ఎస్‌ఎఫ్‌ఐ నిరసన దీక్షలు

ప్రజాశక్తి-అమరావతిబ్యూరో

ఈ నెల 15వ తేదీ నుండి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి విజయవాడలో నిర్వహిస్తున్న నిరసన దీక్షలను నిర్వహిస్తున్నట్లు ఆ సంఘ రాష్ట్ర కార్యదర్శి ఎ.అశోక్ తెలిపారు. విజయవాడ ఎంబి విజ్ఞాన కేంద్రంలో నిరసన దీక్షల పోస్టర్‌ను ఎస్ఎఫ్ఐ నాయకులు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ గతంలో తమ సంఘం చలో విజయవాడ పిలుపునిచ్చిన సందర్భంలో ప్రభుత్వం చర్చలకు పిలిచి రూ. ఐదు వేల కోట్ల ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లిస్తామని, జివో 77 రద్దు చేస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు. ఈ హామీలను ప్రభుత్వం నిలబెట్టుకోవాలని అన్నారు. ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు గోపి నాయక్, కార్యదర్శి సిహెచ్ వెంకటేశ్వరరావు తదితరులు పోస్టర్‌ను ఆవిష్కరించారు.

బెయిల్ రాకపోతే ఆత్మహత్యే శరణ్యం : పోసాని

ప్రజాశక్తి గుంటూరు జిల్లా ప్రతినిధి

చంద్రబాబు నాయుడు, పవన్‌కల్యాన్‌లను దూషించిన కేసులో సినీ నటుడు పోసాని కృష్ణమురళిని పోలీసులు గుంటూరులో జడ్జి ఎదుట మంగళవారం హాజరుపరిచారు. పిటి వారెంట్‌పై కర్నూలు నుంచి తీసుకొచ్చి శ్యామలనగర్‌లో ఉన్న జడ్జి నివాసంలో హాజరుపరిచారు. విచారణ అనంతరం పోసాని కృష్ణమురళికి న్యాయమూర్తి రిమాండ్ విధించారు. అంతకుముందు పోసాని తరుపున సీనియర్ న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించారు. వ్యక్తిగత కోపంతో ఫిర్యాదు చేశారని, ఈ కేసులో సెక్షన్ 111 వర్తించదని తెలిపారు. ఈ సందర్భంగా జడ్జి సమక్షంలో పోసాని కన్నీరు పెట్టుకున్నారు. నా ఆరోగ్య పరిస్థితి బాగాలేదని, రెండు ఆపరేషన్లు చేసి స్టంట్‌లు వేశారని కంటతడిపెట్టుకున్నారు. నాకు భార్యాబిడ్డలు ఉన్నారని తెలిపాడు. రెండు రోజుల్లో బెయిల్ రాకపోతే ఆత్మహత్యే శరణ్యమని జడ్జి ఎదుటే లాయర్లతో పోసాని వాపోయారు.

కోటరీ నుండి బయటపడితేనే జగన్‌కు భవిష్యత్తు

- సిఐడి విచారణకు హాజరైన విజయసాయి రెడ్డి

ప్రజాశక్తి - కంకిపాడు

తన చుట్టూ ఉన్న కోటరీ నుంచి బయటపడిన రోజే జగన్‌కు భవిష్యత్ ఉంటుందని మాజీ ఎంపి విజయసాయిరెడ్డి అన్నారు. చెప్పుడు మాటలు నమ్మితే నాయకుడు, ప్రజలు, పార్టీ నష్టపోతుందన్నారు. సిఐడి విచారణలో భాగంగా కృష్ణా జిల్లా తాడిగడప మున్సిపల్ పరిధి కానూరులో గల సిఐడి కార్యాలయానికి బుధవారం విజయసాయిరెడ్డి వచ్చారు. సుమారు నాలుగు గంటలపాటు అధికారులు విచారించారు. విచారణ అనంతరం బయట మీడియాతో విజయసాయి రెడ్డి మాట్లాడుతూ.. సిఐడి కేసులో కర్త, కర్మ, క్రియ అన్ని విక్రాంత్ రెడ్డేనని పేర్కొన్నారు. లిక్కర్ స్కామ్‌లో కూడా తన ప్రమేయం లేదన్నారు. కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి సూత్రధారి, పాత్రధారి అని ఇంతకు ముందే తెలియచేశానని చెప్పారు. వైసిపిలో విశ్వసనీయతో పని చేశానని, కొందరు ద్వితీయ శ్రేణి నాయకులు తనకు, జగన్‌కు మధ్య అభిప్రాయ భేదాలు సృష్టించారని చెప్పారు. తాను దిగిన మెట్లపై వారు పైకెక్కారని తెలిపారు. చాలామంది పాత్రదారులు, సూత్రధారులు ఉన్నారన్నారు. కొందరి వల్ల జగన్‌కు తాను దూరమయ్యానని, జగన్ మనసులో తనకు స్థానం లేదని, అందువల్ల వైసిపిని వీడుతున్నట్లు నేరుగా జగన్‌కు చెప్పానని వెల్లడించారు.

విష్ణు కళాశాలకు బాంబు బెదిరింపు

- రాత్రి వరకూ తనిఖీలు

ప్రజాశక్తి - భీమవరం టౌన్

పశ్చిమగోదావరి జిల్లా కేంద్రం భీమవరం ప్రజలు బాంబు బెదిరింపు మెయిల్‌తో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. జాతీయ స్థాయిలో శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ, డాక్టర్ బివి రాజు ఫౌండేషన్ విద్యాసంస్థల ప్రాంగణంలోని విష్ణు డెంటల్ కళాశాలలో బాంబు పెట్టినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ రామరాజుకు బుధవారం మధ్యాహ్నం మెయిల్ వచ్చింది. యాజమాన్యం అప్రమత్తమై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విద్యార్థులను, అధ్యాపకులను, సిబ్బందిని బయటకు పంపించేశారు. జిల్లా ఎస్‌పి అద్నాన్ నయీం పర్యవేక్షణలో బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ రంగంలోకి దిగి విష్ణు డెంటల్ కళాశాలలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. అలాగే డాగ్ స్క్వాడ్‌ను సైతం రంగంలోకి దింపి అనుమానిత వస్తువులు, పరికరాలు ఏవీ లభించలేదు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సైబర్ క్రైమ్ టీమ్ రంగంలోకి దిగి మెయిల్ ఎక్కడ నుంచి వచ్చిందనే కోణంలో దర్యాప్తు ప్రారంభించారు. దీనిపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు భీమవరం రూరల్ ఎస్ఐ వీర్రాజు తెలిపారు.

చెవిరెడ్డికి నోటీసు అందజేస్తున్న యర్రగొండపాలెం ఎస్ఐ చౌడయ్య

'చెవిరెడ్డి'కి నోటీసులు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

గత ఎన్నికల్లో నమోదైన ఐదు కేసులకు సంబంధించి వైసిపి సీనియర్ నేత చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి పోలీసులు బుధవారం నోటీసులు అందజేశారు. యర్రగొండపాలెంలో మూడు కేసులు, పెద్దదోర్నాలలో ఒకటి, పెద్దారవీడులో ఒక కేసు గత ఎన్నికల్లో చెవిరెడ్డిపై ఉన్నాయి. ఈ కేసులపై 41 సిఆర్‌పి నోటీసులను ఒంగోలులోని వైసిపి ప్రకాశం జిల్లా కార్యాలయంలో ఉన్న చెవిరెడ్డికి పోలీసులు అందజేశారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ నోటీసులు, అరెస్టులతో వైసిపిని ఎవ్వరూ అణచలేరన్నారు. తన మీద టిడిపి ప్రభుత్వం గతంలో 88 కేసులు పెట్టిందని గుర్తు చేశారు. ఇప్పుడు ఐదు కేసులు కాదు 50 కేసులైనా జడిసేది లేదన్నారు. తమది పోరాటాలలోంచి పుట్టిన పార్టీ అని, ఎన్ని కేసులు పెట్టినా ప్రజల వెంట ఉండి పోరాడుతామని చెప్పారు.

అడుగంటుతున్న 'శ్రీశైలం'

- 70 టిఎంసిలకు పడిపోయిన నీటి నిల్వ
- వేసవి రాకముందే ఖాళీ అవుతున్న జలాశయం

ప్రజాశక్తి- కర్నూలు ప్రతినిధి

తెలుగు రాష్ట్రాల జీవనాడి శ్రీశైలం జలాశయంలో నీటి నిల్వలు అడుగంటుతున్నాయి. జలాశయ నీటి నిల్వ సామర్థ్యం 215.8070 టిఎంసిలు కాగా, ప్రస్తుతం 70.2053 టిఎంసిలకు పడిపోయాయి. జలాశయ డెడ్ స్టోరేజీ 34 టిఎంసిలు. ఈ దృష్ట్యా ఇంకా 36 టిఎంసిలను మాత్రమే వాడుకునేందుకు వీలుంది. ఇప్పటికే విద్యుదుత్పత్తి కోసం తెలంగాణ 358.94 టిఎంసిలు, మన రాష్ట్రం 199.38 టిఎంసిలను కలిపి మొత్తం 558.32 టిఎంసిల నీటిని దిగువ నాగార్జునసాగర్‌కు వదిలేశాయి. అవి కాకుండా పోతిరెడ్డిపాడు ద్వారా 240 టిఎంసిలను పెన్నా బేసిన్‌కు తరలించారు. హంద్రీనీవా, గాలేరునగరి, ముచ్చుమర్రి, మల్యాల తదితర ఎత్తిపోతల పథకాలతో కలిపి ఇప్పటివరకు శ్రీశైలం నుంచి 646 టిఎంసిల నీటిని విడుదల చేశారు. గతేడాది వర్షాలు సమృద్ధిగా కురవడంతో కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టులన్నీ పొంగిపొర్లాయి. అక్టోబర్ 25 నాటికి శ్రీశైలం రిజర్వాయర్ 215 టిఎంసిలతో కళకళలాడింది. ప్రస్తుతం వేసవి రాకముందే పరిస్థితి తారుమారవుతోంది. శ్రీశైలం జలాశయ గరిష్ట నీటిమట్టం 885 అడుగులు. 810 అడుగుల వరకు ఉంటే హంద్రీనీవా సుజల స్రవంతి పథకానికి నీటిని తీసుకోవచ్చు. ప్రస్తుతం 845.10 అడుగుల నీటిమట్టం ఉంది. హంద్రీనీవా కాలువకు ఈ నెల 15 నుంచి నీటి సరఫరా ఆపేస్తామని జలవనరుల శాఖ అధికారులు ప్రకటించారు. కర్నూలు జిల్లాలో హంద్రీనీవా ప్రధాన కాలువ వెంట నందికొట్కూరు నుంచి పత్తికొండ వరకు రైతులు రబీలో పంటలు వేశారు. నీటిని ఆపేస్తుండడంతో ఉమ్మడి కర్నూలు జిల్లాలో సుమారు 30 వేల ఎకరాల్లో వేరుశనగ, మిరప, కూరగాయలు సాగు చేస్తున్న రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అనంతపురం జిల్లాలో కసాపురం నుంచి జీడిపల్లి వరకు 20 వేల ఎకరాలకు నీరందక పంటలు ఎండిపోయే ప్రమాదం ఉంది. రబీ పంటలు పూర్తి స్థాయిలో చేతికి రావాలంటే ఏప్రిల్ వరకు సాగునీరు ఇవ్వాలి. ఇరు తెలుగు రాష్ట్రాలూ విద్యుదుత్పత్తి పేరిట పోటీపడి దిగువకు నీటిని విడుదల చేస్తుండడంపై పర్యావరణవేత్తలు, సాగునీటి నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నల్లమల అభయారణ్యంలో వన్యప్రాణుల మనుగడకు అవసరమైన మేరకు జలాశయంలో నిల్వలు ఉండేలా చూడాలంటున్నారు. ఉన్న నీటి నిల్వలను జాగ్రత్తగా వాడుకోవాలని, 90 టిఎంసిలకు తగ్గకుండా నిర్వహించాలని కోరుతున్నారు. ఆ దిశగా కృష్ణా నది యాజమాన్య బోర్డు (కెఆర్ఎంబి) చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

తుంగభద్రలోనూ తగ్గిన నీటి నిల్వ

కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు నీటిని అందించే తుంగభద్ర జలాశయంలోనూ వేసవి రాకముందే నీటి నిల్వలు తగ్గుతున్నాయి. ఈ జలాశయం నీటి నిల్వ సామర్థ్యం 105.473 టిఎంసిలు కాగా, ప్రసుత్తం 23.79 టిఎంసిలు ఉన్నాయి. జలాశయ గరిష్ట నీటిమట్టం 1,633 అడుగులు కాగా, 1,601.69 అడుగులకు పడిపోయాయి. గతేడాది ఆగస్టు 11న తుంగభద్ర డ్యామ్ 19వ గేట్ ప్రమాదవశాత్తు కొట్టుకుపోవడంతో దాదాపు 40 టిఎంసిల నీరు వృథాగా పోయింది.

లారీని ఢీకొట్టిన ఆర్‌టిసి బస్సు

- 11 మందికి గాయాలు

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

ప్రమాదంలో దెబ్బతిన్న బస్సు ముందుభాగం

ఎదురుగా వెళ్తున్న లారీని ఓవర్‌టేక్ చేయబోయిన ఆర్‌టిసి బస్సు అదుపు తప్పింది. ఈ ప్రమాదంలో 11 మంది గాయాలపాలయ్యారు. ఈ ఘటన ఏలూరు జిల్లా నగర శివారులోని రామచంద్ర ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో బుధవారం చోటు చేసుకుంది. ఏలూరు మూడో పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కాకినాడ డిపోకు చెందిన సూపర్ లగ్జరీ బస్సు మంగళవారం రాత్రి కాకినాడ నుంచి గుంటూరుకు బయలుదేరింది. బస్సు తెల్లవారుజామున 4:30 సమయంలో ఏలూరు జాతీయ రహదారిలోని రామచంద్ర ఇంజనీరింగ్ కళాశాల సమీపానికి చేరుకునేసరికి ముందుగా వెళ్తున్న లారీని ఓవర్‌టేక్ చేయబోయి అదుపుతప్పి అదే లారీని వెనుక నుంచి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్‌తో సహా మొత్తం 11 మందికి గాయాలయ్యాయి. ప్రమాద సమయంలో బస్సులో 15 మంది ప్రయాణికులు ఉన్నారు. గాయాలపాలైన వారిని 108 వాహనాల్లో ఏలూరు సర్వజన ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంతో గంటన్నర పాటు విజయవాడ వైపు వెళ్లే ట్రాఫిక్ స్తంభించింది. పోలీసులు రెండు గంటలు శ్రమించి బస్సును లారీని పక్కకు జరిపి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ఎపిఎస్ ఆర్‌టిసి జోనల్ చైర్మన్, బోర్డు డైరెక్టర్ రెడ్డి అప్పలనాయుడు పరామర్శించారు. ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అండగా ఉంటుందన్నారు. వారికి అవసరమైన సహాయం అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు.

శక్తి యాప్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సినీ నటి మీనాక్షిచౌదరి

మహిళల రక్షణ కోసం శక్తి యాప్

- ఏలూరులో ప్రారంభించిన సినీ నటి మీనాక్షిచౌదరి

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

పోలీసులు ప్రవేశపెట్టిన శక్తి యాప్‌ను మహిళలు, విద్యార్థినులు, ఉద్యోగినులు ఆపద సమయాల్లో వినియోగించుకుని రక్షణ పొందాలని సినీ నటి మీనాక్షి చౌదరి అన్నారు. ఏలూరు నగరంలోని షాపింగ్ మాల్‌లో బంగారు ఆభరణాల దుకాణాన్ని ప్రారంభించేందుకు ఆమె బుధవారం వచ్చారు. ఈ సందర్భంగా అదే నగల దుకాణం వద్ద ఏలూరు డిఎస్‌పి శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శక్తి యాప్‌ను మీనాక్షి చౌదరి ప్రారంభించి, యాప్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల భద్రత కోసం శక్తి యాప్‌ను ప్రత్యేకంగా రూపొందించినట్లు తెలిపారు. ఈ యాప్‌ను సెల్‌ఫోన్లలో ఇన్‌స్టాల్ చేసుకోవడం ద్వారా ఆపద సమయాల్లో మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. నిరంతరం మహిళలకు రక్షణగా నిలుస్తున్న మహిళా పోలీసులకు అభయ రక్షక దళ టీమ్‌కు ఆమె అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ సిఐ సుబ్బారావు, మూడో పట్టణ సిఐ కోటేశ్వరరావు, ప్రముఖ నిర్మాత అంబికా కృష్ణ, సిఎంఆర్ సంస్థల అధినేత, సిబ్బంది పాల్గొన్నారు.

దమ్ముంటే ఆరోపణలను నిరూపించండి

- టిడిపికి వైసిపి ఎంపి మిథున్ రెడ్డి సవాల్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

టిడిపికి దమ్ముంటే లిక్కర్ స్కామ్‌పై చేస్తున్న ఆరోపణలను నిరూపించాలని వైసిపి లోక్‌సభ పక్షనేత పివి మిథున్ రెడ్డి సవాల్ విసిరారు. బుధవారం నాడిక్కడ ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పాలనను గాలికి వదిలేసి, తప్పుడు ఆరోపణలతో వ్యక్తిత్వ హననానికి, కక్ష సాధింపు చర్యలకు పూనుకుంటోందని అన్నారు. మొదట రూ.50 వేల కోట్ల స్కామ్ అని ప్రచారం చేశారని, ఇప్పుడు రూ.3,000 కోట్ల స్కాం అని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఢిల్లీలో ప్రభుత్వ దుకాణాలను ప్రైవేటులో నడిపారని, వైసిపి హయాంలో పారదర్శకంగా ప్రభుత్వమే దుకాణాలను నిర్వహించిందని తెలిపారు. భూములు కబ్జా చేశామని ఆరోపణలు చేశారని, అఫిడవిట్‌లో కాకుండా అదనంగా తమకు ఎటువంటి భూమి ఉన్నా చూపించాలని అన్నారు. అరెస్టు చేసిన గౌతమ్ తేజ్‌కి పాలిగ్రాఫ్ టెస్ట్ చేశారని, అందులో కూడా ఆయన నేరం చేయలేదని తేటతెల్లమైందని అన్నారు. వందల మైన్స్‌లో కాదు, ఒక్క మైన్స్‌లోనైనా అక్రమాలు చూపాలని అన్నారు. ఒక్క ఆరోపణకైనా సాక్ష్యం చూపించారా? అని ప్రశ్నించారు. ఎర్రచందనం అక్రమ దందా, అటవీ భూముల కబ్జా వంటి తప్పుడు ఆరోపణలు చేశారని పేర్కొన్నారు. తమ కుటుంబానికి 75 ఎకరాల భూమి ఉందని కలెక్టర్ రిపోర్టు ఇచ్చారని, కలెక్టర్ చేసిన దర్యాప్తులో కూడా టిడిపి ఆరోపణలు రుజువు కాలేదని అన్నారు.

ప్రజల గొంతుకవుతాం...!

- వైసిపి ఆవిర్భావ సభలో జగన్‌మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

'ప్రజల కష్టాల నుండి వైసిపి పుట్టింది. వారికి తోడుగా నిలిచింది. ఇప్పుడు కూడా ప్రజల గొంతుక అవుతాం. వారి తరపున ప్రశ్నిస్తాం.' అని మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. వైసిపి 15వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ఆయన పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ వైసిపి స్థాపించి 15 సంవత్సరాలు అవుతోందని, ఈ పదిహేను ఏళ్లలో పది సంవత్సరాలు ప్రతిపక్షంలోనే ఉన్నామని చెప్పారు. 'ప్రతి పక్షంలో కూర్చోవడం కొత్తేమీ కాదు. పది సంవత్సరాలు ప్రతిపక్షంలోనే అధికారపక్షానికి దీటుగా నిలిచాం.' అని అన్నారు.. కళ్లుమూసి తెరిచేలోపు ఏడాది అయిపోయిందని, మరో మూడు, నాలుగేళ్లలో వైసిపినే అధికారంలోకి వస్తుందని చెప్పారు. టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన పదినెలల్లో సూపర్‌సిక్స్, సూపర్‌సెవన్ అన్నీ గాలికెగిరిపోయాయని అన్నారు. ఫీజులు, విద్యాదీవెన, రీయంబర్స్‌మెంట్‌కు సంబంధించి ఏడాదికి రూ.2,800 కోట్లు కేటాయించాలని, వసతి దీవెన కింద రూ.1,100 కోట్లు కేటాయించాలని, మొత్తంగా రూ.3,900 కోట్లు కేటాయించాల్సి ఉంటే రూ.700 కోట్లు ఇచ్చి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. 2025-26కు సంబంధించి విద్యార్థులకు రూ.7,100 కోట్లు కేటాయించాల్సి ఉండగా, రూ.2,600 కోట్లు మాత్రమే కేటాయించారని తెలిపారు. వైసిపి ఎప్పుడూ ప్రజలకు తోడుగా ఉంటుందని చెప్పారు. అనంతరం విద్యార్థుల ఫీజు అంశంపై ఎక్స్‌లో పోస్టు కూడా చేశారు.

ఆవిర్భావ దినోత్సవంలో మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ, పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీపార్వతి, మహిళా విభాగం అధ్యక్షులు వరుదు కల్యాణి, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

భూ ఆక్రమణదారుల నుంచి 'ఓటేరు'ను కాపాడతాం

- సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

ఓటేరు చెరువు ఆక్రమణలు పరిశీలిస్తున్న అఖిలపక్షం నేతలు, సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ

భూ ఆక్రమణదారుల నుంచి ఓటేరు చెరువును కాపాడి తీరుతామని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ తెలిపారు. చెరువు ఆక్రమణ తొలగించే వరకు పోరాటం చేయనున్నట్లు స్పష్టం చేశారు. తిరుపతిలోని ఓటేరు చెరువును ఆయన బుధవారం పరిశీలించారు. పట్టపగలే అందరూ చూస్తుండగానే చెరువును పూడ్చేందుకు కబ్జాదారులు యత్నించిన వైనాన్ని ఆయనకు సిపిఐ, సిపిఎం, ఆర్‌పిఐ నాయకులు వివరించారు. తొలుత నీటిని నదిలోకి మళ్లించి ప్రణాళికబద్ధంగా జాతీయ రహదారిపై ఉన్న ఆక్రమణకు యత్నించిన వైనాన్ని పరిశీలించారు.

తొలి రోజు నుంచి వామపక్ష పార్టీలు చెరువు వద్ద నిరసన తెలపడంతో ఆక్రమణ ఆగినట్లు ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ దుర్మార్గంగా చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములు కబ్జాకు పాల్పడడం దారుణమన్నారు. తిరుపతిలో అనేక చెరువులు ఇప్పటికే ఆక్రమణకు గురయ్యాయని, బ్రిటీష్ కాలం నాటి ఓటేరు చెరువును ఆక్రమించేందుకు ఒడిగట్టడం దుర్మార్గమైన చర్య అని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇంకుడు గుంతలకు ప్రాధాన్యత అంటాడని, చెరువులు పూడ్చేసి కబ్జా చేస్తుంటే చూస్తూ ఉంటారని, ఇది ఎక్కడి న్యాయమని ప్రశ్నించారు. పరిసర ప్రాంతాల ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి చెరువును ఆక్రమణదారుల నుంచి విముక్తి కలిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఆక్రమిత చెరువు భాగాన్ని పూడిక తీయించి చెరువును సుందరీకరణ చేపట్టి రక్షణ కవచాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జల ఈశ్వరయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ రామానాయుడు, ఓటేరు చెరువు పరిరక్షణ వేదిక కన్వీనర్ కె పద్మనాభ రెడ్డి, సిపిఎం నాయకులు హేమలత, జయచంద్ర, ఆర్‌పిఐ నాయకులు పి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

పట్టుకున్న గంజాయి ప్యాకెట్లను, నిందితులను చూపుతున్న ఎస్‌పి వకుల్ జిందాల్

70 కిలోల గంజాయి పట్టివేత

- ఐదుగురు అరెస్టు

ప్రజాశక్తి-విజయనగరంకోట

విజయనగరం జిల్లా ఎస్.కోట పోలీసు స్టేషను పరిధిలోని బొడ్డవర చెక్ పోస్టు వద్ద అక్రమంగా తరలిస్తున్న 70.100 కిలోల గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. వారు వినియోగించిన కారును స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు వివరాలను ఎస్‌పి వకుల్ జిందాల్ బుధవారం మీడియాకు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. అక్రమంగా గంజాయిని తరలిస్తున్నట్లు పక్కా సమాచారం అందడంతో పోలీసులు బొడ్డవర చెక్ పోస్టు వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. అరకు వైపు నుండి వస్తున్న టాటా ఇండిగో కారును తనిఖీ చేయగా కారు డిక్కీలో 56 గంజాయి ప్యాకెట్లు (70.1కిలోలు) ఉన్నట్లు గుర్తించారు. రెవెన్యూ అధికారుల సమక్షంలో గంజాయిని సీజ్ చేసి, కారులో ఉన్న ఐదుగురు వ్యక్తులు అదుపులోకి తీసుకున్నారు. వారిలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఉజ్జయిని ప్రాంతానికి చెందిన షా ఆలం, బెంగుళూరు ప్రాంతానికి చెందిన షేక్ అజాజ్, ఒడిశా రాష్ట్రం మల్కనగిరికి చెందిన రంజిత్ బిస్వాస్, నిఖిల్ తపాలి, బిశ్వజిత్ మహల్దార్ ఉన్నారు. నిందితుల నుంచి నాలుగు మొబైల్ ఫోన్‌లు, రూ.20,300 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌పి తెలిపారు.

బాలికను మోసగించిన వ్యక్తిపై పోక్సో కేసు

ప్రజాశక్తి-రాజవొమ్మంగి (అల్లూరి జిల్లా)

బాలికను ప్రేమ పేరుతో మోసగించిన అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండల కేంద్రానికి చెందిన చిత్తారపు రాంబాబుపై పోక్సో కేసు నమోదు చేసినట్లు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎన్.సన్యాసినాయుడు తెలిపారు. ఆ కేసు వివరాలను ఆయన బుధవారం మీడియాకు తెలిపారు. రాజవొమ్మంగికి చెందిన ఇంటర్మీడియట్ చదువుతున్న ఓ బాలికకు రాంబాబు మాయమాటలు చెప్పి, పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడు. ఇదే విషయమై బాధిత బాలిక తల్లి రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ నరసింహమూర్తి ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు సాగుతోంది.

మీడియాతో మాట్లాడుతున్న దస్తగిరి

మరింత భద్రత కల్పించండి : దస్తగిరి

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

వైఎస్.వివేకానందరెడ్డి హత్య కేసులో సాక్షుల వరుస మరణాల నేపథ్యంలో తనకు మరింత భద్రత కల్పించాలని అప్రూవర్, కీలక సాక్షి దస్తగిరి పోలీసులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం వైఎస్‌ఆర్ జిల్లా ఎస్‌పిని కలవడానికి ఆయన కార్యాలయానికి వచ్చారు. ఎస్‌పి అందుబాటులో లేకపోవడంతో త్రిబుల్‌సి ఛాంబర్ అధికారిని కలిసి సమస్యను విన్నవించారు. అనంతరం మీడియాతో దస్తగిరి మాట్లాడుతూ.. వైసిపి సర్కారు హయాంలో తనకు ప్రాణాపాయం ఎక్కువగా ఉండడంతో టూ ప్లస్ టూ గన్‌మెన్, ఎస్కార్టు భద్రతను కల్పించారని చెప్పారు. టిడిపి కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన తరువాత ఒన్ ప్లస్ ఒన్ గన్‌మెన్ తరహాలో భద్రతకు తగ్గించారని తెలిపారు. తనకు భద్రతను పెంచాలని కోరడంతో పాటు గతంలో కడప సెంట్రల్ జైలులో బెదిరింపులు ఎదురైన సంగతిని సైతం ఎస్‌పికి వివరించడానికి వచ్చానని తెలిపారు. తాజాగా అసెంబ్లీలో సైతం వివేకా హత్య కేసు చర్చకు వచ్చిన నేపథ్యంలో త్వరగా వాస్తవాలను నిగ్గుతేల్చే పనిలో ఉన్న నేపథ్యంలో తనకు భద్రత కల్పించాలని కోరారు.

ఎల్‌ఐసిలో మళ్లీ వాటాల విక్రయం..!

- 2-3 శాతం అమ్మాలని కేంద్రం యోచన

న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగంలోని దిగ్గజ జీవిత బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్‌ఐసి)లో 2-3 శాతం వాటాలను విక్రయించాలని మోడీ సర్కార్ యోచిస్తోంది. 2022లో ఐపిఒకు వచ్చిన సమయంలో 3.5 శాతం వాటాకు సమానమైన 22.13 కోట్ల షేర్లను విక్రయించింది. దీంతో రూ.21,000 కోట్ల నిధులను తమ ఖజానాలో వేసుకుంది. ప్రభుత్వానికి ప్రస్తుతం ఎల్‌ఐసిలో 96.5 శాతం వాటా ఉంది. కాగా.. 2027 నాటికి ఇందులో కనీసం 10 శాతం వాటాను ప్రయివేటు శక్తులకు కట్టబెట్టాలని బిజెపి ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. మార్కెట్ పరిస్థితులకు అనుకూలంగా క్రమంగా వాటాలను విక్రయించాలనేది ప్రభుత్వ వ్యూహమని మింట్ ఓ కథనంలో వెల్లడించింది.

వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26)లో 2-3 శాతం వాటా విక్రయం ద్వారా రూ.9,500 కోట్ల నుంచి రూ.14,500 కోట్ల వరకు నిధుల్ని సమకూర్చుకొనే అవకాశం ఉంది. 2027 మే నాటికి ఎల్‌ఐసిలో కనీసం 10 శాతం వాటాలను విక్రయించాలని సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) ఆదేశించింది. ఈ వాటాలను చిన్న విడతలుగా ఉపసంహరించు కోవాలని కేంద్రం యోచన. ప్రపంచంలోనే బీమా రంగంలో ఎల్‌ఐసి మూడో అత్యంత బలమైన కంపెనీగా గుర్తింపును పొందింది. బ్రాండ్ స్ట్రెంత్ ఇండెక్స్ (బిఎస్ఐ)లో 100కు గాను 88 స్కోర్ పొందినట్లు బ్రాండ్ ఫైనాన్స్ ఇన్సూరెన్స్ 100 రిపోర్ట్-2025లో ఇటీవల వెల్లడించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో ఎల్‌ఐసి నికర లాభాలు 17 శాతం పెరిగి రూ.11,056 కోట్లకు చేరాయి.

ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.9,444.42 కోట్ల లాభాలు నమోదు చేసింది. గడిచిన క్యూ3లో ముఖ్యంగా ఉద్యోగుల వ్యయాలు తగ్గడంతో ప్రధానంగా నిర్వహణ వ్యయాలు తగ్గి సంస్థ మెరుగైన లాభాలకు దోహదం చేశాయి.

79 శాతం తగ్గిన ఎంఎఫ్ పెట్టుబడులు

న్యూఢిల్లీ : ప్రస్తుత ఏడాది జనవరితో పోల్చితే గడిచిన ఫిబ్రవరిలో మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడుల్లో ఏకంగా 79 శాతం పతనం చోటు చేసుకుంది. ఈక్విటీ ఎంఎఫ్‌లు 26 శాతం తగ్గి రూ.29,303 కోట్లకు పరిమితమయ్యాయి. జనవరిలో ఈ మొత్తం రూ.39,687 కోట్లుగా నమోదయ్యిందని అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా (ఎఎంఎఫ్ఐ) వెల్లడించింది. డెట్ మ్యూచువల్ ఫండ్స్‌లో జనవరిలో అత్యధికంగా రూ.1.28 లక్షల కోట్ల పెట్టుబడులు నమోదు కాగా.. ఫిబ్రవరిలో రూ.6,525 కోట్ల మేర పెట్టుబడులు తరలిపోయాయి. స్మాల్‌క్యాప్ ఫండ్స్‌లో పెట్టుబడులు 35 శాతం తగ్గాయి. జనవరిలో రూ.5,720 కోట్లుగా ఉన్న ఈ మొత్తం ఫిబ్రవరిలో రూ.3,722 కోట్లకు చేరింది. మిడ్‌క్యాప్ ఫండ్స్‌లోనూ 34 శాతం క్షీణతతో రూ.3,406 కోట్లకు తగ్గాయి. ఇంతక్రితం నెలలో రూ.5,147 కోట్ల పెట్టుబడులు చోటు చేసుకున్నాయి. మ్యూచుఫల్ ఫండ్స్ ఇండస్ట్రీ పరిధిలో ఉన్న నికర ఆస్తుల నిర్వహణ 4 శాతం క్షీణించి రూ.64.26 లక్షల కోట్లకు చేరింది. గడిచిన ఫిబ్రవరి సిప్‌ల్లోనూ పెట్టుబడులు 2 శాతం తగ్గి రూ.26,400 కోట్లుగా చోటు చేసుకున్నాయి.

స్పేస్‌ఎక్స్‌తో రిలయన్స్ జియో ఒప్పందం

న్యూఢిల్లీ : రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన రిలయన్స్ జియో ఎలన్ మస్క్‌కు చెందిన స్టార్‌లింక్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. భారతీ ఎయిర్‌టెల్ బాటలోనే జియో కూడా భారత్‌లో శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను అందించడానికి వీలుగా స్టార్‌లింక్‌లో భాగస్వామ్యమయ్యింది. ఈ ఒప్పందంతో దేశంలో హై స్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ సేవల్ని అందివ్వనున్నట్లు రిలయన్స్ జియో సిఇఒ మాథ్యూ ఒమన్ ఓ ప్రకటనలో తెలిపారు. జియో సంస్థ తన రిటేల్ ఔట్‌లెట్ల ద్వారా స్టార్‌లింక్ పరికరాలను అందించనుందన్నారు

ఫుడ్ డెలివరీ విభాగంలోకి ర్యాపిడో..!

హైదరాబాద్ : ప్రముఖ క్యాబ్ బుకింగ్ సేవల సంస్థ ర్యాపిడో ఫుడ్ డెలివరీ విభాగంలోకి రావడానికి కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం ఈ రంగంలో పాతుకుపోయిన స్విగ్గీ, జొమాటోలకు పోటీని ఇవ్వాలని భావిస్తోంది. ఇందుకోసం పలు రెస్టారెంట్ సంస్థలతో ర్యాపిడో చర్చలు జరుపుతుందని సమాచారం. ప్రస్తుతం ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌లలో అమలుచేస్తున్న కమిషన్ విధానాన్ని సవాలు చేసేలా ప్రణాళికలు రూపొందిస్తోందని తెలుస్తోంది.

సామ్‌సంగ్ నుంచి గెలాక్సీ బుక్ 5సిరీస్ పిసిలు

న్యూఢిల్లీ : ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ సామ్‌సంగ్ కొత్తగా ఎఐ ఆధారిత గెలాక్సీ బుక్5 సిరీస్ పర్సనల్ కంప్యూటర్లను విడుదల చేసింది.

గెలాక్సీ బుక్5 ప్రో, బుక్ ప్రో 360, బుక్5 360 మోడళ్లను ఆవిష్కరించింది. గెలాక్సీ ఎఐ సహా మైక్రోసాఫ్ట్ కాపిలోట్ ప్లస్ పిసి అనుభవం, ఇంటెల్ కోర్ అల్ట్రా సిరీస్ 2 ప్రాసెసర్‌తో వీటిని అభివృద్ధి చేసింది. వీటి ప్రారంభ ధరలను రూ.1,14,990గా నిర్ణయించింది.

మిత్సుబిషి కోసం ఆజాద్ ఇంజనీరింగ్ యూనిట్

హైదరాబాద్ : మిత్సుబిషి హెవీ ఇండస్ట్రీస్ కోసం ప్రత్యేకంగా లీన్ మాన్యుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీని ప్రారంభించినట్లు ఆజాద్ ఇంజనీరింగ్ తెలిపింది. హైదరాబాద్‌లోని తునికొల్లారంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక న్యూ లీన్ తయారీ కేంద్రం ప్రారంభోత్సవంలో ఎంహెచ్ఐ ఎనర్జీ సిస్టమ్ జిటిసిసి బిజినెస్ డివిజన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మసాహిటో కటావోకా, తెలంగాణ పరిశ్రమలు, ఐటి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, ఆజాద్ ఇంజనీరింగ్ చైర్మన్, సిఇఒ రాకేష్ చోప్దార్ తదితరులు పాల్గొన్నారు.

ఎంహెచ్ఐతో ఆజాద్ ఇంజనీరింగ్ దశాబ్దకాల భాగస్వామ్యంలో ఈ లీన్ మాన్యుఫాక్చరింగ్ ఒక ప్రధాన మైలురాయిని సూచిస్తుందని రాకేష్ చోప్దార్ పేర్కొన్నారు. 2024 నవంబర్ 3న ఆజాద్ జపాన్‌లోని మిత్సుబిషి హెవీ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌తో దీర్ఘకాలిక కాంట్రాక్ట్, ప్రైస్ అగ్రిమెంట్ (ఎల్టిసిపిఎ)పై సంతకం చేసిన తర్వాత ఈ పరిణామం జరిగింది.

సంపాదకీయం

కాలుష్య కాసారం

దేశం కాలుష్య కాసారంగా మారుతున్న తీరు తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. స్విస్ ఎయిర్ టెక్నాలజీకి చెందిన ప్రతిష్టాత్మక సంస్థ 'ఐక్యు ఎయిర్' తాజాగా విడుదల చేసిన 'ది వరల్డ్ ఎయిర్ క్వాలిటీ రిపోర్ట్-2024' ప్రకారం ప్రపంచంలోని 20 అత్యంత కాలుష్య నగరాల్లో 13 మన దేశంలోనే ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యంత కాలుష్య రాజధాని నగరంగా ఢిల్లీ కొనసాగుతూనే ఉంది. అస్సాం-మేఘాలయ సరిహద్దుల్లోని బైర్నిహాట్ పట్టణం వాయు కాలుష్యంలో ఢిల్లీని మించిపోయి, అత్యంత కాలుష్య నగరాల జాబితాలో ప్రపంచంలోనే మొట్టమొదటి స్థానంలో నిలవడం మరింత ఆందోళనకరం! మేఘాలయకు చెందిన ఈ చిన్న నగరంలో అభివృద్ధి పేరుతో విచ్చలవిడిగా పరిశ్రమలు ఏర్పాటు చేయడమే ఈ పరిస్థితికి కారణం. ఈ నివేదిక ప్రకారం ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, బహమాస్, బార్బడోస్, గ్రెనడా, ఎస్టోనియా, ఐస్‌లాండ్ దేశాలు మాత్రమే ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశాల మేరకు వాయు కాలుష్యాన్ని నియంత్రించగలిగాయి. భారత్ 2023తో పోలిస్తే అత్యధిక కాలుష్య ర్యాంకుల్లో మూడవ స్థానం నుండి ఐదవ స్థానానికి చేరి కొంత మెరుగైన ఫలితాలు సాధించినట్టు నివేదిక పేర్కొంది. పి.ఎం 2.5 స్థాయిని 7 శాతానికి తగ్గించగలిగింది. అయినప్పటికీ, పాకిస్తాన్, బంగ్లాదేశ్ తదితర దేశాల సరసన డేంజర్ జోన్‌లోనే కొనసాగుతుండటం, కాలుష్య నగరాల సంఖ్య పెరుగుతుండటం పొంచిఉన్న ముప్పునకు నిదర్శనం.

చికాగో విశ్వవిద్యాలయానికి చెందిన ఎనర్జీ పాలసీ ఇన్‌స్టిట్యూట్ 2023 లోనే కాలుష్య స్థాయి ఇదే మాదిరి కొనసాగితే ఢిల్లీ ప్రజానీకం తమ జీవిత కాలంలో 11.9 సంవత్సరాలు కోల్పోతారంటూ హెచ్చరిక చేసింది. ఆ నివేదిక ప్రకారం ప్రపంచ ఆరోగ్య సంస్థ జారీ చేసిన మార్గదర్శకాలకు మించిన కాలుష్యంలో దేశంలోని మొత్తం జనాభా మగ్గుతోంది. ప్రతి క్యూబిక్ మీటర్‌కు 40 మైక్రోగ్రాముల కాలుష్యానికి అనుమతి ఇస్తూ మన దేశం రూపొందించుకున్న సొంత నాణ్యతా ప్రమాణాలు సైతం ఆచరణలో అమలు కావడం లేదు. జాతీయ పరిమితి కన్నా అధికంగా కాలుష్యం ఉన్న ప్రాంతాల్లో దేశంలోని 67.4 శాతం జనాభా జీవనం సాగిస్తోంది. 2023లోనే విడుదలైన 'ది లాన్‌సెట్ ప్లానెటరీ హెల్త్' నివేదిక ప్రకారం మన మహా నగరాలన్నీ వాయు కాలుష్యంతో అతలాకుతలమౌతున్నాయి. కాలుష్యంతో నిండిన గాలిని పీల్చడం ద్వారా దేశం మొత్తం మీద ప్రజానీకం సగటున 5.2 సంవత్సరాల జీవితాన్ని కోల్పోతున్నారు. వాయు కాలుష్య సంబంధిత రోగాల ద్వారా ప్రతి సంవత్సరం 15 లక్షల మంది మరణిస్తున్నారు. దేశ వ్యాప్తంగా అత్యధిక మరణాలకు కారణమవుతున్న వాటిలో వాయు కాలుష్యం ఐదవ స్థానంలో నిలుస్తోంది. ఈ కారణంగా ఢిల్లీలో 50 శాతం మంది చిన్నారుల ఊపిరితిత్తులు కోలుకోలేని విధంగా దెబ్బతిన్నాయి. పరిస్థితి ఇంత తీవ్రంగా ఉంది కాబట్టే 2019 నవంబర్‌లో అత్యున్నత న్యాయస్థానం 'నరకానికన్నా అధ్వాన్నంగా ఢిల్లీ నగరం తయారైంది' అని వ్యాఖ్యానించింది. ఆ సమయంలోనే సుప్రీంకోర్టు న్యాయమూర్తి అరుణ్ మిశ్రా 'పేలుడు పదార్థాలు అమర్చి ప్రతి ఒక్కరినీ చంపేయడం మంచిది.' అని అన్నారంటే అప్పటికే పరిస్థితి ఏ స్థాయికి దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. అయినా, పాలకులలో స్పందన లోపించడంతో, ఆ దుస్థితి దేశమంతా విస్తరిస్తోంది.

వాయు కాలుష్యానికి, వాతావరణ మార్పులకు దగ్గర సంబంధం ఉన్న విషయాన్ని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ల పేరుతో కార్పొరేట్లకు ఎర్రతివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు దేశ వ్యాప్త వాయు కాలుష్యంలో 51 శాతానికి పరిశ్రమలు వెదజల్లే విష వాయువులే కారణమని తేలినా నియంత్రణకు చర్యలు తీసుకోవడం లేదు, ప్రజా రవాణా వ్యవస్థను మెరుగు పరచడం ద్వారా వ్యక్తిగత వాహనాల వినియోగాన్ని తగ్గించే అవకాశం ఉన్నప్పటికీ స్పందన శూన్యం. స్వర్ణాంధ్ర విజన్ 2047 పేరుతో మన రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పలు పాలసీల్లోనూ కాలుష్య నియంత్రణ చర్యల ప్రస్తావన లేకపోవడం తీవ్రమైన లోపం! కార్పొరేట్ల లాభాల కోసం సామాన్యుల ప్రాణాలను సమిధలుగా చేసే ఈ తరహా విధానాలను ప్రభుత్వాలు ఇప్పటికైనా విడనాడాలి. తక్షణం కాలుష్య నియంత్రణకు చర్యలు చేపట్టాలి. అడవులను పరిరక్షించడంతో పాటు, వీలైన అన్ని ప్రాంతాల్లోనూ చెట్లను పెంచాలి. ఈ తరహా చర్యలే కాలుష్య కోరల నుండి ప్రజానీకాన్ని కాపాడుతాయి.

మహనీయుల మాట



అసూయ ద్వేషాలకు
తావు లేకుండా
నీతి, నిజాయితీ, నిబద్ధతతో...
తమ వృత్తిని
సమాజ కళ్యాణానికి,
రోగ నిరోధానికి
వినియోగించాలి.
- హిపోక్రిటస్,
ప్రాచీన గ్రీకు వైద్య విజ్ఞాని.

వికసిత భారత్ పది శాతం మందికేనా?

విశ్లేషణ

వి. రాంభూపాల్



మేకిన్ ఇండియా గురించి ప్రధాని మాటలు కోటలు దాటుతున్నప్పటికీ తయారీ రంగంలో దేశం చాలా పేలవమైన తీరులో వుంది. దేశ స్థూల జాతీయ ఆదాయంలో తయారీ రంగం వాటా 1960లో 15 శాతంగా వుంటే 2023లో 12.9 శాతానికి దిగజారింది. మన పొరుగున వున్న బంగ్లాదేశ్, శ్రీలంకల జాతీయ ఆదాయంలో తయారీ రంగం వాటా వరుసగా 22, 18 శాతంగా వుంది. దేశంలో పరిశ్రమలను ప్రోత్సహిస్తామని ప్రధాని చెప్పే మాటలకు చేతలకు పొంతన లేదు. ఉదాహరణకు చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు దేశంలో బ్యాంకు రుణాలపై వడ్డీ 12-15 శాతం వుండగా, చైనాలో కేవలం 3-5 శాతం మాత్రమే ఉంది. అంతేకాకుండా జిఎస్‌టి విధానంతో చిన్న తరహా తయారీ రంగం పూర్తిగా పతనమైంది. ఈ అసమానతలను పరిష్కరించకుండా దేశాభివృద్ధి గురించి మాట్లాడటమంటే పది శాతంగా వున్న సంపన్నుల గురించి మాట్లాడటమే.

పాలకుల మాటలకు, ప్రజల వాస్తవ జీవితాలకు పొంతనే లేదు. ప్రపంచ మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా, వికసిత భారత్‌గా ఎదిగిపోతున్నామని పాలకులు చెబుతుంటే, 140 కోట్ల మందిలో వంద కోట్ల మంది భారతీయుల దగ్గర కొనడానికి డబ్బులు లేవని, మరో 30 కోట్ల మంది ఉన్నత మధ్యతరగతి వర్గం తమ దగ్గర వున్న కొద్దిపాటి డబ్బును ఖర్చు చేయడానికి భయపడుతున్నారని బ్లూమ్ వెంచర్స్ అనే పెట్టుబడుల సంస్థ తాజా సర్వే తేల్చింది. దేశ పాలకులు అనుసరించిన నూతన ఆర్థిక విధానాల వల్ల దేశంలో వినియోగదారుల కొనుగోలు శక్తి పెరగకపోగా, అందుకు విరుద్ధంగా కొద్దిమంది సంపన్నుల వద్దే సంపద మరింతగా పోగుబడిందని ఈ అధ్యయనం చెప్పింది. 1990లో జాతీయ ఆదాయంలో 10 శాతం మంది దగ్గర దేశ సంపదలో 34 శాతం సంపద ఉండగా, ప్రస్తుతం 57.7 శాతానికి చేరుకుంది. నరేంద్ర మోడీ పాలనలో ఈ ధోరణి మరింతగా పెరిగింది. సంపద కేంద్రీకరణతో పాటు, ప్రకృతి వనరులు, ప్రభుత్వ ఆస్తులు కొద్దిమంది ఆస్తిగా మారి, అత్యధికమంది ఆస్తి లేని వారుగా దిగజారారు. అందువల్ల దేశంలో మూడు విభిన్న ఆర్థిక తరగతులు ఏర్పడ్డాయని ఈ సర్వే చెప్పింది. ఈ వాస్తవ పరిస్థితిని కప్పిపుచ్చేందుకు కోట్ల మందిని కుంభమేళాలో పుణ్యం కోసం ముంచుతున్నారు.

మూడు భిన్న ఆర్థిక వ్యవస్థలు

దేశ జనాభాలో 46 శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. అయితే జాతీయ ఆదాయంలో ఈ రంగం వాటా మాత్రం కేవలం 15 శాతం. స్వాతంత్ర్యానంతరం పాలకులు గ్రామీణ ప్రాంతంలో అత్యధికంగా వున్న సన్న, చిన్నకారు రైతులను, వ్యవసాయ కూలీలను, వృత్తిదారులను గాలికి వొదిలేసి భూస్వాముల సేవలో తరించారు. దీని ఫలితంగా 1964లో జాతీయ ఆదాయంలో వ్యవసాయం వాటా 48 శాతం వుండగా, 2024 నాటికి 15 శాతానికి పడిపోయింది. ప్రజల కొనుగోలు శక్తి పెంచడంలో భూ పంపిణీ కీలకమైంది. ఆ దిశగా పాలకుల చర్యలు నామమాత్రమే.

పాలకులు అనుసరించిన విధానాల వల్ల మూడు విభిన్న ఆర్థిక తరగతులు ఏర్పడ్డాయని బ్లూమ్ వెంచర్స్ నివేదిక తెలిపింది. అవి ఒకటి, సంపన్నులు; ఏ సరుకునైనా ఎంతటి ఖరీదైనా కొనగలిగిన అత్యున్నత తరగతి. రెండు, ఊగిసలాటలో వున్న ఉన్నత మధ్యతరగతి. మూడు, మనుగడ కోసం పోరాడుతున్న కోట్లాది శ్రామికవర్గం. మొదటి తరగతిలో 13 లేదా 14 కోట్ల మంది సంపన్నులు. వీరిని ఒక దేశంగా పరిగణిస్తే ప్రపంచ జనాభాలో పదవ దేశంగా, తలసరి ఆదాయంలో 63వ దేశంగా వుంటారు. వీరి వద్ద మాత్రమే అత్యంత కొనుగోలు శక్తి వుంది. ఈ కొద్దిమంది కొనుగోలు పైనే కీలకమైన వ్యాపార సంస్థలు ఆధారపడి ఉన్నాయి. వీరిని ఆకర్షించగలిగే వాటినే ఉత్పత్తి చేయడం, ప్రచారం చేయడం పెరిగింది. వీరి వల్ల ఖరీదైన బ్రాండ్ల అమ్మకాలు పెరిగాయి. వీటి అమ్మకాల్లో భారీగా ఆఫర్లు ఇవ్వడం కంటే, నాణ్యమైన, ఆకర్షణీయమైన ఉత్పత్తులను మెరుగుపరిచి, సంపన్నులకు దగ్గరయ్యేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయి. దేశంలో పెరుగుతున్న అల్ట్రా లగ్జరీ గేటెడ్ హౌసింగ్, ఖరీదైన ఫోన్ల అమ్మకాలు పెరగడం, పెళ్ళిళ్లకు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం ఇందుకు నిదర్శనం. 2015లో బ్రాండెడ్ కంపెనీల ఉత్పత్తుల అమ్మకాలు, 70 శాతంగా వుంటే 2022 నాటికి 90 శాతానికి పెరగడం ఇందులో భాగమే. జనాభాలో ఈ 10 శాతంగా ఉన్న వీరు ఎలాంటి ఆలోచన లేకుండా, ఇష్టానుసారంగా ఖర్చు చేయగలిగిన వినియోగదారులు.

ఇక రెండో తరగతికి చెందిన వినియోగదారులు కష్టపడి సంపాదించిన డబ్బును ఖర్చు చేయడానికి ఊగిసలాడుతున్నవారు. నూతన ఉపాధి అవకాశాల ద్వారా కొంత సొమ్ము పోగేసుకున్నప్పటికి భవిష్యత్ వారిని ఆందోళనకు గురిచేస్తున్నది. ముఖ్యంగా ఉద్యోగ భద్రత, పిల్లల చదువులు, ఆరోగ్యం, రోజువారి ఖర్చులు, నివాసం, వృద్ధాప్యం ఇలా అనేక అంశాలు వీరి కొనుగోలును తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. కోవిడ్ తర్వాతి పరిణామాలు వీరి జీవితాలను మరింత ఆందోళనకరంగా మార్చాయి. కోవిడ్ తర్వాత భారత దేశంలో ఆర్థిక పునరుత్తేజం ఆంగ్ల అక్షరం 'కె' ఆకారంలో ఉందన్న దీర్ఘకాలపు అభిప్రాయాలను ఈ నివేదిక బలపరుస్తుంది. ఈ కాలంలో ధనికులు మరింత ధనికులు అయ్యారు, పేదలు కొనుగోలు శక్తిని కోల్పోయారు. వాస్తవానికి, ఈ పరిణామం కోవిడ్ కంటే ముందే ప్రారంభం అయింది. దేశంలో ఆర్థిక అసమానతలు వేగంగా పెరుగుతూనే ఉన్నాయి. గత 11 సంవత్సరాల మోడీ పాలనలో కార్పొరేట్లకు ప్రభుత్వ రాయితీలు, సహాయం భారీగా పెరిగి, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు, ప్రజా సంక్షేమ పథకాలకు కోతలు వేయడంతో దేశంలో వినియోగం మరింతగా పడిపోయింది. కొనుగోలే లేనప్పుడు పొదుపు అనేది వుండదు. మన దేశ ప్రజల ఆర్థిక పొదుపు 2000 సంవత్సరంలో 10.1 శాతం వుండగా, 2023 నాటికి 5.1 శాతానికి పడిపోయింది. మన పొరుగు ఆసియా దేశాల ప్రజలు 30 శాతం, చైనా ప్రజలు 44 శాతం పొదుపు చేస్తున్నారు. ఈ మధ్యతరగతి తమ జీవిత అవసరాల కోసం అప్పులపై ఆధారపడుతున్నారు. విద్యార్థుల నుండి ఫించన్‌దారుల వరకు రకరకాల యాప్‌లతో రుణాలు ఇచ్చే సంస్థలు పెరిగాయి. ఆన్‌లైన్ లోనింగ్ యాప్‌లు యువతలో బలమైన పట్టును సాధించుకున్నాయి. అనేక దుష్పరిణామాలు జరుగుతున్నాయి. కోవిడ్ తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల కోసం ఖర్చు చేయడం తగ్గించుకున్నాయి. ఇందులో భాగంగా ప్రజలకు తేలిగ్గా అందుబాటులోకి వచ్చిన జామీను అక్కరలేని రుణాల విషయంలో రిజర్వ్ బ్యాంక్ కఠినంగా వ్యవహరించింది. 2023 ఆగస్టులో ఇలాంటి రుణాల వాటా 24 శాతం వుండగా 2024 జూన్ నాటికి 15 శాతానికి తగ్గిపోయింది. దేశంలో కొత్తగా పుట్టుకొస్తున్న ఆశావహులైన వినియోగదారుల వర్గం ఇలాంటి రుణాల వల్లనే పుట్టుకొచ్చింది. ఆ రుణాలను కట్టడి చెయ్యడం వినియోగాన్ని ప్రభావితం చేసింది.

భారతదేశంలో అందుబాటులో ఉన్న నివాస గృహాల మార్కెట్ ఐదేళ్ల కిందట 40 శాతం ఉండేది. అది ప్రస్తుతం 18 శాతానికి పడిపోయింది. రియల్ ఎస్టేట్ వ్యాపారాలు బాగా క్షీణించాయి. భారతదేశపు వినియోగదారుల మార్కెట్‌కు మూల స్తంభంగా ఉన్న మధ్య తరగతి వర్గాన్ని పీల్చి పిప్పి చేశారని, వారి ఆదాయం చాలా కాలం నుంచి ఎదుగు బొదుగు లేకుండా ఉందని మార్సెల్లస్ ఇన్వెస్ట్‌మెంట్స్ మేనేజర్లు రూపొందించిన మరో నివేదిక చెబుతోంది. మోడీ పాలనలో దేశంలో పన్ను చెల్లిస్తున్న వారిలో 50 శాతం ప్రజల ఆదాయం స్తబ్దతగా ఉంది. "ఆర్థికంగా పెరుగుతున్న భారం మధ్య తరగతి ప్రజల పొదుపును దాదాపు ఖాళీ చేసింది. భారత దేశంలో కుటుంబాల నికర పొదుపు 50 సంవత్సరాల కనిష్ట స్థాయికి చేరుకుంటోందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పదే పదే హెచ్చరిస్తూ వస్తోంది. దీని వల్ల మధ్య తరగతి ప్రజలు వినియోగించుకునే వస్తువులు, సేవలకు డిమాండ్ రానున్న రోజుల్లో భారీగా పడిపోతుందని" ఆ నివేదిక చెప్పింది. సేవా రంగం మన జాతీయ ఆదాయంలో కీలకంగా ఉంది. జిడిపిలో 54 శాతం వాటా కలిగి, 31 శాతం శ్రామిక శక్తికి ఉపాధి కలిపిస్తుంది. ఎ.ఐ ముప్పుతో, చాలా తక్కువ నైపుణ్యం కలిగిన ఉద్యోగాలు ఎక్కువ సంఖ్యలో కోల్పోయే అవకాశం ఉంది. భారతదేశ భవిష్యత్ అభివృద్ధికి ఇదొక సవాలుగా మారుతంది.

మూడో తరగతికి చెందిన 90 శాతం మంది శ్రమజీవులను ప్రభుత్వాలు ఆచరణలో విస్మరిస్తున్నాయి. వీరు రోజువారీ పనిచేసుకుని కడుపు నింపుకునే పేదలు, ఆర్థికంగానే కాక, సామాజికంగా తరతరాలుగా అణచబడినవారు. ప్రభుత్వాలు, వ్యాపార సంస్థల దృష్టిలో వీరు వినియోగదారులు కాదు. వీరికి ఎలాంటి ఉద్యోగ భద్రత లేదా ఆరోగ్య ప్రయోజనాలు అందుబాటులో లేవు. దేశంలో విస్తరిస్తున్న గిగ్ ఆర్థిక వ్యవస్థను శక్తివంతం చేస్తున్నది వీరిలోని చదువుకున్న యువతే. న్యాయమైన వేతనాలు, కార్మిక హక్కులు లేవు. అత్యధికులు ఉపాధి సమస్యను తీవ్రంగా ఎదుర్కొంటున్నారు. దేశంలో 15 సంవత్సరాలు పైబడిన యువత 96 కోట్ల మంది వున్నారు. ఇందులో 57.8 కోట్ల మంది పనిచేయగలిగే శ్రామికులుగా వున్నారు. వీరిలో 18 కోట్ల మంది నిరుద్యోగులు, ముప్పై రెండున్నర కోట్ల మంది స్వయం ఉపాధి పొందుతున్నవారు. 11 కోట్ల మంది కాంట్రాక్టు, క్యాజువల్ కార్మికులు, కేవలం 9 శాతం మంది మాత్రమే రెగ్యులర్ వేతనాలు పొందుతున్నవారు. మన పక్కన వున్న బంగ్లాదేశ్‌లో 42 శాతం మంది రెగ్యులర్ వేతనాలు పొందుతున్నారని బ్లూ వెంచర్ నివేదిక తెలిపింది. చదువుకున్న వారిలో నిరుద్యోగం పెరిగిపోతున్నదని ఈ నివేదిక కూడా మరోసారి స్పష్టం చేసింది. డిగ్రీ ఆపైన చదివినవారిలో 28.7 శాతం, సెకండరీ/ హయ్యర్ సెకండరీ చదివిన వారిలో 11.5 శాతం నిరుద్యోగులు వున్నారు.

మేకిన్ ఇండియా గురించి ప్రధాని మాటలు కోటలు దాటుతున్నప్పటికీ తయారీ రంగంలో దేశం చాలా పేలవమైన తీరులో వుంది. దేశ స్థూల జాతీయ ఆదాయంలో తయారీ రంగం వాటా 1960లో 15 శాతంగా వుంటే 2023లో 12.9 శాతానికి దిగజారింది. మన పొరుగున వున్న బంగ్లాదేశ్, శ్రీలంకల జాతీయ ఆదాయంలో తయారీ రంగం వాటా వరుసగా 22, 18 శాతంగా వుంది. దేశంలో పరిశ్రమలను ప్రోత్సహిస్తామని ప్రధాని చెప్పే మాటాలకు చేతలకు పొంతన లేదు. ఉదాహరణకు చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు దేశంలో బ్యాంకు రుణాలపై వడ్డీ 12-15 శాతం వుండగా, చైనాలో కేవలం 3-5 శాతం మాత్రమే ఉంది. అంతేకాకుండా జిఎస్‌టి విధానంతో చిన్న తరహా తయారీ రంగం పూర్తిగా పతనమైంది.

ఈ అసమానతలను పరిష్కరించకుండా దేశాభివృద్ధి గురించి మాట్లాడటమంటే పది శాతంగా వున్న సంపన్నుల గురించి మాట్లాడటమే. ఉన్నత మధ్య తరగతికి చెందిన 30 కోట్ల మంది ఆందోళనతో జీవిస్తుండడం, మిగిలిన వంద కోట్ల మందికి కొనుగోలు లేకపోవడం నేడు దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లు. ఈ సవాళ్లను కేంద్ర ప్రభుత్వం పరిష్కరించే అవకాశం లేదు. ఈ ఆర్థిక, సామాజిక అసమానతల అంతం కోసం విశాల ప్రజా ఉద్యమాలే అంతిమ పరిష్కారం.

/ వ్యాసకర్త సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు /

కార్మిక హక్కులు-లేబర్‌కోడ్స్

వ్యాఖ్య

ఎస్.ఎస్.ఆర్.ఎ. ప్రసాద్

ఒక్కసారి కార్మిక మంత్రిత్వ శాఖ ఈ నాలుగు లేబర్ కోడ్స్ నిబంధనలను నోటిఫై చేసిన తరువాత... 29 కార్మిక చట్టాలు ఉనికిలో వుండవు. ఇవన్నీ కార్మికులపై బానిసత్వపు దోపిడీ పరిస్థితులను ఉద్దేశించినవి. పని పరిస్థితులు, కనీస వేతనం, పని గంటలు, శ్రామిక ప్రజల దాదాపు అన్ని చట్టబద్ధమైన హక్కులను తొలగించడమే లక్ష్యంగా పాలకవర్గం పెట్టుకుంది. సామాజిక భద్రతతోపాటు, సమిష్టి బేరసారాల హక్కు, సమ్మె చేసే హక్కు మొదలైనవి సందర్భానుసారంగా వుంటాయి. వీటితోపాటు కార్మిక చట్టాల అమలుకు ప్రధానమైన తనిఖీ నిబంధనలు తొలగించింది. అందుకే అన్ని కార్మిక సంఘాలు ఈ నాలుగు లేబర్ కోడ్‌లను తీవ్రంగా వ్యతిరేకిస్తూ...వీటిని రద్దు చేయాలని మోడీ సర్కార్‌ను డిమాండ్ చేస్తున్నాయి.

దేశ రాజకీయ, ఆర్థిక పాలనా వ్యవస్థలో కార్మిక సంస్కరణలను అమలు చేయడానికి కార్మికులు, యూనియన్లు ఎన్నో ఉద్యమాలు చేయాల్సి వచ్చింది. తొంభయ్యవ దశకంలో అమలైన ప్రపంచీకరణ విధానాల ప్రభావం అన్ని రంగాలపై పడింది. మొదటగా వాజ్‌పేయి నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం 2002లో రెండవ లేబర్ కమిషన్ చేసిన సిఫార్సులను అనుసరించి కార్మిక హక్కులపై దాడి ప్రారంభించింది. 2019లో రెండోసారి వరుసగా అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం నయా ఉదారవాద విధానాలు అవలంభిస్తూ. కార్పొరేట్ శక్తులకు లాభాలు చేకూర్చి పెట్టడానికి కార్మిక చట్టాల క్రోడీకరణను చేపట్టింది. 29 కార్మిక చట్టాలను సవరించే పేరుతో నాలుగు కోడ్‌లుగా మార్చింది. పార్లమెంటులో వేతనాలపై కోడ్‌ను ఆమోదించింది. మిగిలిన మూడు కోడ్‌లు 2020 సెప్టెంబరులో ఎటువంటి చర్చ లేకుండా ప్రతిపక్షాలు గైర్హాజరయిన సమయంలో ఆమోదింపజేసుకుంది. అయితే వీటిని ఈ ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి తీసుకురావాలని సన్నాహాలు చేస్తున్నది. నోటిఫికేషన్ ఎప్పుడైనా వెలువడే అవకాశముంది.

వేతనాల కోడ్-2019

కార్మికుల శ్రమను మరింత దోచుకుని కార్పొరేట్లకు లాభాలు కట్టబెట్టేందుకు మోడీ ప్రభుత్వం తెచ్చినవే ఈ లేబర్‌కోడ్స్. వేతనాలకు సంబంధించిన చట్టాలను, బోనస్‌కు సంబంధించిన చట్టాలను వేతనాల కోడ్ ద్వారా రద్దుచేసింది. కానీ వాస్తవానికి యజమానులకు ప్రయోజనం కలిగే విధంగా మార్పు చేసి మరికొన్ని నిబంధనలను చేర్చింది. 1957లో జరిగిన 15వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ కనీస వేతనాలను నిర్ణయించాలని సిఫార్సు చేసింది. 1992లో సుప్రీంకోర్టు కూడా ఒక కేసులో ధృవీకరించింది. దీన్నే 44, 45, 46 ఇండియన్ లేబర్ కాన్ఫరెన్సులు 2012, 2013, 2015ల్లో వరుసగా పునరుద్ఘాటించాయి. కానీ మోడీ పాలనలో ఒకే ఒక లేబర్ కాన్ఫరెన్సు 2015లో జరిగింది. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ కూడా ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ ఏకగ్రీవంగా చేసిన సిఫార్సులను ఆమోదించింది. 2019 నవంబరులో పార్లమెంటులో బిల్లును ఆమోదింపచేసుకుంది కేంద్రం. తరువాత ముసాయిదా నిబంధనలను నోటిఫై చేసిన తర్వాత అభిప్రాయాలను తెలియపరచాలని అసంబద్ధంగా కోరింది. ముసాయిదా నోట్స్‌లో కనీస వేతనాలను నిర్ణయించే నిబంధనను చేసింది. వీటిపై కార్మిక సంఘాలు తమ అభిప్రాయాలను తెలియచేశాయి. ఈ రోజు వరకు కూడా కేంద్రం రూల్స్‌ను ఖరారు చేయలేదు. యాజమాన్యాల ఒత్తిడి కారణంగా వేతనాల కోడ్ నిబంధనలను రూపొందించడంలో జాప్యం చేస్తూ, కనీస వేతనాల నిబంధనను తొలగించాలని చూస్తున్నది.

వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం, పనిపరిస్థితుల కోడ్-2020

పదమూడు చట్టాల్లోని కార్మికులకు సంబంధించిన అన్ని ప్రాథమిక అంశాలను ఒకే కోడ్‌లో రద్దు చేసింది. పని పరిస్థితులు, కాంట్రాక్టు పని విషయంలో యజమానుల బాధ్యతలు, వేతనానికి సంబంధించి నిర్వచనాన్ని పక్కదారి పట్టించింది. పాత చట్టాల్లో ఉన్న ప్రాథమిక అంశాలు వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం లాంటి ద్వైపాక్షిక అమలు యంత్రాంగాన్ని నీరుగార్చింది. ఈ కోడ్ ద్వారా యజమానులు అన్నింటిని ఉల్లంఘించి కార్మికులను దోచుకోవడాన్ని న్యాయబద్ధం చేయాలని చూస్తున్నది. దానికనుగుణంగా వారి ప్రయోజనార్థం ప్రభుత్వం మార్పులు చేసింది. పని పరిస్థితులు, ఉపాధి సంబంధాలు, భద్రత, ఇతర అంశాలకు సంబంధించిన విషయాలు రద్దు చేయబడినవి. నిర్మాణ, బీడీ, సిగార్, గనులు, డాక్ కార్మికులు, వర్కింగ్ జర్నలిస్టులు, సేల్స్ ప్రమోషన్ ఉద్యోగులు, మోటారు రవాణా కార్మికులు మొదలైన వారికి సంబంధించిన అంశాలను ఈ కోడ్‌లో మార్పు చేసింది. ఫలితంగా అసంఘటిత రంగంలోని అనేకమంది కార్మికులు నష్టపోతున్నారు.

పారిశ్రామిక సంబంధాల కోడ్ -2020

కార్మికుల ప్రాథమిక హక్కులతోపాటు ట్రేడ్ యూనియన్లతో తమను తాము సంఘటిత పర్చుకోవడం, సమిష్టిగా ఆందోళనలు చేయడం, తమ ప్రాథమిక హక్కులపై వ్యతిరేకంగా ఉద్యమించడం, ఫిర్యాదుచేసే హక్కులు కలిగి ఉన్నారు. ఈ ప్రాథమిక హక్కులన్నింటిని ఈ కోడ్ ద్వారా నిరోధించింది. కార్మిక, ఉద్యోగ సంబంధాల స్వభావంలో మార్పులు చేయాలని, స్థిరకాల ఉపాధి, కాంట్రాక్టు పని విధానం మొదలైంది. ఇది ఒకసారి అమల్లోకి వచ్చిన తర్వాత యజమానులు, ప్రభుత్వం ఏ విధంగాను ఇబ్బంది పడనవసరం లేకుండా లబ్ధి చేకూరుతుంది.

కార్మికులకు సమ్మె హక్కు లేకుండా చేసేందుకు తమ డిమాండ్ల సాధన కోసం పోరాడే కార్మికుల హక్కులను కాలరాయడానికి ఉద్దేశించింది ఈ కోడ్. కార్మిక సంఘాలు సంఘటితం కాకుండా చేయడానికి పెట్టుబడిదారీ వర్గానికి చట్టబద్ధంగా ఆయుధాలను అందజేసేలా రూపొందించినదే ఈ పారిశ్రామిక సంబంధాల కోడ్.

ఇది అంతర్జాతీయ లేబర్ ఆర్గనైజేషన్ (ఐఎల్‌ఓ) చేసిన తీర్మానాలకు విరుద్ధంగా, సామూహిక బేరసారాల హక్కును కార్మికులకు దూరం చేయడం తప్ప మరొకటి కాదు.

సామాజిక భద్రతపై కోడ్ - 2020

సామాజిక భద్రతపై బీడీ, ఇనుప ఖనిజం, మైకా గనులు, సున్నపురాయి, డోలమైట్ గనుల వంటి పరిశ్రమల్లో పనిచేసే చాలామంది కార్మికులకు ఇప్పటికే చట్టబద్ధంగా వున్న సామాజిక భద్రతా హక్కులను ఈ కోడ్ అనిశ్చితిలో పడేసింది. అన్ని నిబంధనలను రద్దు చేసిన ప్రభుత్వం సెస్ వసూలు నిబంధనలను విస్మరించింది. అసంఘటిత రంగ కార్మికులకు కనీస సామాజిక భద్రతా చర్యలను చేపట్టేందుకు ప్రభుత్వం నిధుల కేటాయింపులో ఎటువంటి నిబద్ధత లేకుండా దుర్మార్గంగా వ్యవహరించింది. ఈ కోడ్‌లో వారి గురించి ప్రస్తావించలేదు. ఈ విధంగా సామాజిక భద్రతపై ఇ.పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ లతో సహా ఇప్పటికే ఉన్న సామాజిక భద్రతా పథకాలను, హేతుబద్ధీకరించి మోసపూరితంగా ఈ కోడ్ వ్యవహరించింది.

వాస్తవానికి ఈ కోడ్ ద్వారా సామాజిక భద్రతా పథకాలను నిర్వీర్యం చేసే ప్రక్రియకు పునాది వేసింది. ప్రయివేటు సంస్థలు, కార్పొరేట్లు కోరుకునే విధంగా ఇపిఎఫ్ స్కీంను పూర్తిగా నిర్మూలించడానికి ప్రభుత్వానికి అధికారాన్నిచ్చింది. గ్రాట్యుటీ అనేది అన్ని ట్రేడ్ యూనియన్ల ఏకగ్రీవ డిమాండ్. దీనిని ప్రభుత్వం తిరస్కరించింది.

ఒక్కసారి కార్మిక మంత్రిత్వ శాఖ ఈ నాలుగు లేబర్ కోడ్స్ నిబంధనలను నోటిఫై చేసిన తరువాత, 29 కార్మిక చట్టాలు ఉనికిలో వుండవు. ఇవన్నీ కార్మికులపై బానిసత్వపు దోపిడీ పరిస్థితులను ఉద్దేశించినవి. పని పరిస్థితులు, కనీస వేతనం, పని గంటలు, శ్రామిక ప్రజల దాదాపు అన్ని చట్టబద్ధమైన హక్కులను తొలగించడమే లక్ష్యంగా పాలకవర్గం పెట్టుకుంది. సామాజిక భద్రతతోపాటు, సమిష్టి బేరసారాల హక్కు, సమ్మె చేసే హక్కు మొదలైనవి సందర్భానుసారంగా వుంటాయి. వీటితోపాటు కార్మిక చట్టాల అమలుకు ప్రధామైన తనిఖీ నిబంధనలు తొలగించింది.

అందుకే అన్ని కార్మిక సంఘాలు ఈ నాలుగు లేబర్ కోడ్‌లను తీవ్రంగా వ్యతిరేకిస్తూ...వీటిని రద్దు చేయాలని మోడీ సర్కార్‌ను డిమాండ్ చేస్తున్నాయి. ఈ డిమాండ్‌కు రైతులు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు, అభ్యుదయవాదులు మద్దతు తెలుపుతున్నారు. లేబర్ కోడ్‌ల అమలుకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలను మరింతగా ఉధృతపరచాలి. కార్మికుల హక్కులను కాలరాసే ఈ లేబర్ కోడ్స్‌ను రద్దు చేసే వరకు విశ్రమించకూడదు.

/వ్యాసకర్త సెల్ : 9490300867/

కవిత్వం

అన్నాన్ని గెలిపిద్దాం!

కంచాల్లో రైతు కష్టం కంగుతింటోంది
ప్రాణం పణం పెట్టి ప్రకృతితో పోరాడి
పండించిన తెల్లబంగారం
ఆకలి విలువ తెలియని ఆడంబరాల్లో
గట్టు తెగిన నదిలా నేలపాలై
మెతుకుకర్త శ్రమను అపహాస్యం చేస్తోంది!
కడుపు నింపడానికొచ్చి
కాళ్ళకింద పడి నలిగిపోతోంది
మంచి ముత్యాల్లాటి మెతుకులు
చెత్తకుప్పల్లోకి జాలువారి ఆకలి తీర్చే
అస్తిత్వాన్ని కోల్పోతున్నాయి
ఆకలి కేకలకు అందకుండా అన్నాన్ని
అవహేళన చేస్తున్న పాపం మనదే!
కడుపు నిండిన నిర్లక్ష్యం
కడుపు కట్టుకు పుట్టించిన
ఆరుగాలం శ్రమను అడుసులో తొక్కుతుంటే
ఓ పక్క, ఒక్క మెతుకు కోసం చేసే
బతుకు పోరాటంలో ఆకలే నెగ్గుతుంటే
మరో పక్క, ఒక్కో మెతుకు పోగేస్తూ చేసే
అన్నదాత వ్యవసాయ పోరాటంలో
అన్నమిలా ఓడిపోవడం శోచనీయం!
హరిశ్చంద్రుళ్ళా పెళ్ళాం పిల్లల్ని కష్టాల పాల్జేసి
కర్షకుడు పూనిన అన్నవ్రతానికి
చెమటకు ఖరీదు కట్టే అహం నక్షత్రకుళ్ళా
అడుగడుగునా అడ్డుపడుతూనే వుంది!
ఆకలి తీర్చబోయి భంగపడ్డ ప్రతీ మెతుకు
హాలికుడి ఘర్మజలమే కాదు...
అన్నమో రామచంద్రా అని అలమటించే
వ్యథార్తుల ఆకలి కన్నీరు కూడా!
ఈ నిర్లక్ష్యానికి మూల్యం చెల్లించక ముందే
మేలుకొందాం..!

- భీమవరపు పురుషోత్తమ్,
రాజమండ్రి, సెల్ :9949800253

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ :
editpageps @gmail.com

చిత్తూరులో దోపిడీ దొంగల హల్‌చల్

- సినిమా ఫక్కీలో పోలీసుల రెస్క్యూ ఆపరేషన్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

చిత్తూరు నగరంలో పట్టపగలు కత్తులు, తుపాకులతో దోపిడీ దొంగలు హల్‌చల్ చేశారు. ఆరుగురు సభ్యులుగల ముఠా ఓ షాపింగ్ మాల్‌లో చొరబడి దోపిడీకి విఫలయత్నం చేసింది. వారిలో నలుగురిని పోలీసులకు పట్టుకున్నారు. ఇద్దరు పరారయ్యారు. ఈ సందర్భంగా హైడ్రామా నడిచింది. బుధవారం చోటుచేసుకున్న ఈ ఘటన నేపథ్యంలో నగర వాసులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. స్థానికుల కథనం ప్రకారం.... ముందుగా వేసుకున్న పథకం ప్రకారం ప్రెస్ స్టికర్‌తో ఉన్న ఓ మినీ వ్యాన్‌లో ఆరుగురు దుండగులు ఉదయం 5.30 గంటల సమయంలో గాంధీ రోడ్డులోని పుష్ప కిడ్స్ షాపింగ్ మాల్‌లో చొరబడి వస్తువుల చోరీకి యత్నించారు. వెంట తెచ్చుకున్న తుపాకులతో గాల్లో రెండు రౌండ్లు కాల్పులు జరిపారు. షాపింగ్ మాల్ పైఅంతస్తులో నివసిస్తున్న షాపింగ్ మాల్ యజమాని చంద్రశేఖర్ అప్రమత్తమై చాకచక్యంగా వ్యవహరించారు. షాపింగ్ సెంటర్ డోర్‌ను క్లోజ్ చేశారు. ఈ సందర్భంగా గోడ దూకే సందర్భంలో ఆయన స్వల్పంగా గాయపడ్డారు. షాపింగ్ మాల్ యజమాని సమాచారం మేరకు పోలీసులు తొలుత చిన్నపాటి దొంగతనంగా భావించారు. టూ టౌన్ సిఐ, ఎస్ఐ, సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. దుండగులు ఆరుగురు ఉన్నారని, వారి వద్ద తుపాకులు, కత్తులు ఉన్నాయని తెలియడంతో జిల్లా ఎస్‌పి మణికంఠ చందోలు, డిఎస్‌పిలకు వారు సమాచారం అందించారు. తిరుపతి నుంచి స్పెషల్ ఫోర్స్‌ను రప్పించి జిల్లా ఎస్‌పి స్వయంగా రంగంలోకి దిగారు. షాపింగ్ మాల్ ఉన్న భవనం నలువైపులా పోలీసులు మోహరించారు. ఆ ప్రాంతం నుంచి ఎవరినీ బయటకు వెళ్లనీయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. సినిమా షూటింగ్ తరహాలో రెస్క్యూ ఆపరేషన్ ప్రారంభించారు. తొలుత నలుగురిని అరెస్టు చేశారు. మాల్‌లో దాక్కొని ఉంటారని భావించి మిగతా ఇద్దరి కోసం గంటల కొద్దీ రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించినా వారి జాడలేదు. పట్టుబడిన ముఠా సభ్యుల నుంచి పోలీసులు రెండు తుపాకులను, బుల్లెట్ల మాగ్జిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిని పోలీసులు విచారిస్తున్నారు. దొంగతనం కోసమే వెళ్లారా? లేక ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా? అనే కోణంలో విచారణ సాగుతోంది. ఈ దోపిడీ యత్నంలో చిత్తూరుకు చెందిన ఓ ఫర్నిచర్ యజమాని కూడా సంబంధం ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఆపరేషన్‌లో డిఎస్‌పి సాయినాథ్, సిఐలు శ్రీనివాసరావు, జయరామయ్య ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, ఆక్టోపస్ పోలీసులు పాల్గొన్నారు. విచారణలో పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని ఎస్‌పి తెలిపారు. దోపిడీకి ప్రయత్నించిన వారు కర్నూలు, అనంతపురం ప్రాంతాలకు చెందిన వారై ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఆరుగురిలో ఇద్దరు తప్పించుకొని ఉంటారని భావిస్తున్నారు.

పి-4కు కనిపించని స్పందన

వెతుకులాటలో సర్కారు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పి-4 (పబ్లిక్, ప్రైవేటు, ఫిలాంథ్రిపిస్ట్ భాగస్వామ్యం)కు పెద్దగా స్పందన కనిపించడం లేదని సమాచారం. ధనవంతులైన దాతల సహకారంతో పేదరికాన్ని నిర్మూలించడం ఈ విధాన సారాంశం. ప్రభుత్వం ఎంతగా ప్రయత్నించినా ఈ తరహా కార్యక్రమాలకు ధనవంతులు ముందుకు రావడం లేదని అధికారులు చెబుతున్నారు. గతంలో ఉన్న కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటీలో పలు పరిశ్రమల యజమానులు కొంత మొత్తాన్ని అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేసే విధానం ఉండేది. దానికి ఎంతో కొంత స్పందన కూడా కనిపించేదని చెబుతున్నారు. తాజా విధానంలో భాగంగా ఎన్ని సమీక్షలు నిర్వహించినా, ఎన్ని సార్లు పిలుపులు ఇచ్చినా ధనవంతుల నుండి ఆశించిన స్థాయిలో కదలిక లేదని అంటున్నారు. దీంతో. కొంతమంది ఆర్థిక దిగ్గజాలతో నేరుగా సంప్రదింపులు చేసేందుకు కూడా రాష్ట్ర స్థాయి అధికారులు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. ఉన్నతాధికారులు, రాజకీయ ప్రముఖులు కూడా ఈ దిశగా కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. అయితే సరైన స్పందన మాత్రం రాలేదని చెబుతున్నారు.

త్వరలో ఉన్నతస్థాయి భేటీ

దీంతో రాష్ట్రంలోని ధనవంతులైన పారిశ్రామిక వేత్తలను గుర్తించి వారితో నేరుగా భేటీ కావాలన్న ఆలోచన కూడా ప్రభుత్వం చేస్తున్నట్లు తెలుస్తోంది. ముందుగా సమాజసేవపై ఆసక్తి ఉన్న వారిని గుర్తించి, వారిని నేరుగా ఆహ్వానించాలని భావిస్తున్నారు. వారికి ప్రభుత్వ ఆలోచనను స్వయంగా వినిపించి పేదలను ఆదుకునేలా ఒప్పించాలని యోచిస్తున్నారు.

ముందుగా తొలి పది మందిని ఒప్పిస్తే తరువాత కాలంలో మిగిలిన వారు కూడా స్వతంత్రంగా ముందుకు వచ్చే పరిస్థితి ఉంటుందని చెబుతున్నారు.

ధనికుల జాబితాపై దృష్టి

పి-4ను అమలు చేసేందుకు ముందుగా రాష్ట్రంలో ఉన్న ధనికుల వివరాలను సేకరించే పనిలో ప్రణాళిక శాఖ అధికారులు నిమగ్నమై ఉన్నారు.

అదే విధంగా విదేశాల్లో ఉన్న తెలుగువారిలో పి-4కు సహకరించే ఆసక్తి ఉన్న వారి వివరాలు కూడా సేకరిస్తున్నట్లు తెలిసింది. త్వరలోనే మరోసారి పి-4 అమలుపై కీలక సమావేశాన్ని నిర్వహించాలని యోచిస్తున్నారు.

మొక్కజొన్నకు నిరంతర డిమాండు

వ్యవసాయశాఖ డైరెక్టర్ ఢిల్లీ రావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అన్ని రకాల ఉపయుక్తమైన మొక్కజొన్నకు నిరంతరం డిమాండు ఉందని వ్యవసాయశాఖ సంచాలకులు ఢిల్లీరావు తెలిపారు. మొక్కజొన్నసాగు, దిగుబడి, మార్కెటింగ్ తదితర అంశాలపై బుధవారం విజయవాడలో గుంటూరు, బాపట్ల, అనంతపూరు, సత్యసాయి నంధ్యాల కర్నూలు, ఏలూరు, ఎన్‌టిఆర్, శ్రీకాకుళం జిల్లాల్లో ఎంపిక చేసిన రైతులు, ఔత్సాహికులతో వర్కుషాపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఢిల్లీరావు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా మొక్కజొన్నకు ఎగుమతుల్లోనూ, దేశీయంగా వినియోగంలోనూ డిమాండు పెరుగుతోందని పేర్కొన్నారు. వాహన రంగంలో వాడే పెట్రోల్‌లో ఇథనాల్‌ను తప్పనిసరిగా 20శాతం కలపాలని ఇచ్చిన కేంద్ర ఆదేశాల మేరకు మొక్కజొన్న డిమాండు మరింత ఎక్కువైందని అన్నారు. రాబోయే కాలంలో దీన్ని 50 శాతానికి పెంచే అవకాశం ఉందని తెలిపారు. పరిశోధన సంచాలకులు డాక్టర్ పి.వి.సత్యనారాయణ మాట్లాడుతూ దేశంలో మొక్కజొన్న సాగు ప్రపంచ మొక్కజొన్న విస్తీర్ణంలో నాలుగోస్థానంలో ఉందని పేర్కొన్నారు. ఉత్పత్తిలో ఏడో స్థానంలో ఉందని తెలిపారు. మొక్కజొన్న పంట 10 డిగ్రీల ఉష్ణోగ్రత నుండి 36 డిగ్రీల ఉష్ణోగ్రత వరకూ పండగలదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు చంద్రమోహన్‌రెడ్డి, రామభద్రరాజు, ప్రసాదు, విజయభారతి, బాలూనాయక్ తదితరులు పాల్గొన్నారు.

డీలిమిటేషన్ వ్యతిరేక సదస్సుకు రండి

- జగన్‌కు తమిళనాడు మంత్రి వేలు ఆహ్వానం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

నియోజక వర్గాల పునర్విభజన (డీలిమిటేషన్)కు వ్యతిరేకంగా ఈనెల 22న చెన్నైలో జరగనున్న దక్షిణ భారత అఖిలపక్ష నాయకుల సమావేశానికి హాజరు కావాలని తమిళనాడు పిడబ్ల్యుడిశాఖ మంత్రి వేలు వైసిపి అధ్యక్షులు జగన్‌ను ఆహ్వానించారు. బుధవారం తాడేపల్లిలోని జగన్ నివాసంలో ఎంపి విల్సన్‌తో కలిసి మంత్రి ఆహ్వానపత్రం అందించారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై చర్చించేందుకు తమిళనాడు సిఎం స్టాలిన్ వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, వివిధ పార్టీల అధినేతలకు ఆహ్వానం పంపిన విషయం తెలిసిందే. దీనిలో భాగంగానే మంత్రి జగన్‌ను ఆహ్వానించారు.

మహిళలను మోసం చేసిన ప్రభుత్వం : ఎమ్మెల్సీ కల్యాణి

కూటమి ప్రభుత్వం మహిళలను నమ్మించి మోసం చేసిందని వైసిపి మహిళా విభాగం అధ్యక్షులు వరుదు కల్యాణి విమర్శించారు. బుధవారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన హామీల్లో ఉచిత బస్, ఆడబిడ్డనిధి, తల్లికివందనం, దీపం పథకం వంటివి అమలు చేయలేదని తెలిపారు. వైసిపి హయాంలోనే మహిళలకు న్యాయం జరిగిందని వివరించారు.

హత్యారాజకీయాలు చంద్రబాబువే : లక్ష్మీపార్వతి

హత్యారాజకీయాలకు చంద్రబాబు ఆద్యుడని ఆయన ఎదుగుదల అంతా కుట్రలు, కుతంత్రాలతోనే ముడిపిందని వైసిపి ప్రధాన కార్యదర్శి లక్ష్మీపార్వతి విమర్శించారు. తాడేపల్లిలోని కేంద్ర కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ తొలిసారి సిఎం అయినప్పటి నుండి ఆయన అరాచక పాలన చేశారని తెలిపారు. రాయలసీమ జిల్లాల్లో హత్యలను ప్రోత్సహించాడని విమర్శించారు.

యువతపోరు విజయంతం : లేళ్ల అప్పిరెడ్డి

రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో యువత పోరు విజయవంతం అయిందని ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి తెలిపారు. తొమ్మిది నెలల్లోనే కూటమి ప్రభుత్వంపై తీవ్ర ప్రజావ్యతిరేకత వచ్చిందని, హామీల అమల్లో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.

HDFC BANK
We understand your world

బంగారు ఆభరణాల వేలం ప్రకటన

ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు, సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది ఏమనగా దిగువ పేర్కొన్న ఖాతాలకు సంబంధించి తనఖా పెట్టిన బంగారు ఆభరణాలు వేలం వెయ్యడానికి ప్రతిపాదించబడినది. ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు తాము స్వయంగా సంతకం చేసిన ఋణ ఒప్పంద పత్రంలోని నియమ నిబంధనల ప్రకారం, తాము తీసుకున్న ఋణాలను చెల్లించకపోవడం, ఋణ బకాయిలు చెల్లించవలసిందిగా హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు లిమిటెడ్ (బ్యాంకు) నోటీసులు జారీ చేసినప్పటికీ బకాయి చెల్లింపులో విఫలం చెందడంతో సదరు తాకట్టు పెట్టిన బంగారు నగలు వేలం వేయబడతాయి. దిగువ పేర్కొన్న ఖాతాల్లోని ఋణం మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా ఋణగ్రహీతలకు 7 రోజుల తుది గడువుతో నోటీసు(లు) జారీచేయబడింది. ఒకవేళ సదరు ఋణ మొత్తం చెల్లించడంలో విఫలమైన పక్షంలో తనఖా పెట్టిన మొత్తం బంగారాన్ని మరో నోటీసు జారీచేయకుండా వేలం వేసే హక్కు బ్యాంకు కలిగియుంది. బ్యాంకుకు చెల్లించవలసిన ఋణ మొత్తం చెల్లించడంలో ఋణగ్రస్తులు నిర్లక్ష్యం వహించడంతో, ఋణ ఒప్పంద నియమాల ప్రకారం బ్యాంకుకున్న హక్కులను అమలు చేస్తూ, తాకట్టు పెట్టిన బంగారం మొత్తాన్ని వేలం వేయడం ద్వారా అమ్మకాలు చేపట్టి రుణగ్రహీతలు బ్యాంకుకు చెల్లించవలసిన ఋణం మొత్తాన్ని రాబట్టుకోవాలని నిర్ణయించింది.

దిగువ తెలిపిన షెడ్యూల్ ప్రకారం దిగువ తెలిపిన శాఖల వద్ద తేది: **21-03-2025**, మ॥ గం॥ **03:30** ని॥ల నుండి వేలం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో దిగువ తెలిపిన తేదీన తనఖా పెట్టిన సెక్యూరిటీ వేలం నిర్వహించకపోయినా లేదా పూర్తి కాకపోయినా, ఏదేని తదుపరి తేదీన సదరు వేలం నిర్వహించుటకు లేదా కొనసాగించుటకు బ్యాంకు హక్కు కలిగి ఉంటుంది.

క్ర. సం.	లోన్/రిఫరెన్స్ నం.	రుణగ్రహీత పేరు	ఋణం (రూ.)	వేలం జరుగు ప్రదేశం
1	75374300	పీత రామకృష్ణ గౌడ్	850500	HDFC బ్యాంక్ లిమిటెడ్ విజయవాడ (0109) - నెం.40-1-129, గ్రౌండ్ ఫ్లోర్, బెంజ్ సర్కిల్ దగ్గర, M.G. రోడ్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520008
2	73726273	కొండపల్లి సూర్యనారాయణ	114000	HDFC బ్యాంక్ LTD రాజమండ్రి బ్రాంచ్ (0215) - H.No 46-17-20 మెయిన్ రోడ్, దానవయపేట, రాజమండ్రి, ఆంధ్రప్రదేశ్, 533103
3	75257452	శాఖపురం రవి	91000	HDFC బ్యాంక్ LTD నెల్లూరు బ్రాంచ్ (0473) బ్రాంచ్ - డోర్ నెం. 16-3-207 & 208, రామలింగపురం మెయిన్ రోడ్, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ - 524003
4	74276636	చెంజి వెంకటేశ్వర్లు	34000	
5	73589159	పవన్ కుమార్ మారం	200000	HDFC బ్యాంక్ LTD వన్ టౌన్- విజయవాడ (0568) - 11-25-394 నుండి 398, 1వ మరియు 2వ అంతస్తులు, శ్రీ చక్ర నిలయం, మెయిన్ రోడ్, విన్నకోటవారి చౌక్, శ్రీ బాలాజీ స్వీట్స్ పక్కన, వన్ టౌన్ - విజయవాడ 52, ఆంధ్ర ప్రదేశ్ 01
6	74779265	ఎ జయప్రద	250000	HDFC బ్యాంక్ LTD, కడప (0704) D-నం: 1/725, ఎదురుగా. మానస ఇన్, R S రోడ్, ద్వారకా నగర్, కడప, కడప, ఆంధ్రప్రదేశ్ - 516001
7	74735738	కునాల అమరావతి	61000	
8	74758417	ఆనంద్ తుమలూరు	41000	
9	74733497	బసిరెడ్డి సాయి చంద్రారెడ్డి	25000	
10	74768079	అనూష చెంగా	25000	
11	74769409	మాదిరెడ్డి పెంచలమ్మ	25000	
12	74735527	రేనాటి అంజన్ రెడ్డి	236000	HDFC బ్యాంక్ LTD అనంతపురం (0705) - 11/165-1, M S మాన్షన్, సుభాష్ రోడ్, మేడా పెట్రోల్ బంక్‌తో పాటు, అనంతపురం, ఆంధ్రప్రదేశ్ - 515001
13	75507963	నాగోతి ఆనంద్	144000	
14	74759534	కుమ్మర రామకృష్ణ	42000	
15	74382780	సాకి శివాజీ	35000	
16	74780009	కత్తె లక్ష్మీదేవి	26000	
17	74683303	యనమల శశి కుమార్	50900	HDFC బ్యాంక్ LTD, గూడూరు-నెల్లూరు (0973) - Sr కాంప్లెక్స్, RTC బస్టాండ్ దగ్గర, షిర్డీ సాయి నగర్, గూడూరు నెల్లూరు జిల్లా, గూడూరు, ఆంధ్రప్రదేశ్ - 524101
18	74778290	షేక్ హుస్సేన్ బాషా	339500	HDFC బ్యాంక్ LTD, నంద్యాల్ (0995) - 2-414, N.K. రోడ్, కర్నూలు జిల్లా, నంద్యాల, ఆంధ్రప్రదేశ్ - 518501
19	74540064	అత్తర్ మహమ్మద్ ఫరూక్	297000	
20	74740245	జె వి శివశంకర్	157000	
21	74747228	గాజుల నాగేంద్రుడు	30000	
22	74782410	టంగుటూరి శివ శంకరరెడ్డి	51000	HDFC బ్యాంక్ LTD, ప్రొద్దుటూరు (1013) - కృష్ణ ఆర్కేడ్, గాంధీ రోడ్, సుందరాచర్లు క్లబ్ ఎదురుగా, ప్రొద్దుటూరు, ప్రొద్దుటూరు, ఆంధ్రప్రదేశ్ - 516360
23	74595932	తాటి అనంతమ్మ	47000	
24	74777052	మేడిబోయిన వెంకట శేషయ్య	31000	HDFC బ్యాంక్ LTD, ఒంగోలు (1023) - డోర్ నెం 31-1-67, A RN కాంప్లెక్స్, కర్నూల్ రోడ్, ఒంగోల్, ఒంగోల్, ఆంధ్రప్రదేశ్ - 523001
25	75256945	గోకాడ మహా రాజు	140000	HDFC బ్యాంక్ LTD, అనకాపల్లి (1032) - 14-8-14, సత్యనారాయణ థియేటర్ ఎదురుగా, మెయిన్ రోడ్, విశాఖపట్నం, అనకాపల్లి, ఆంధ్రప్రదేశ్ - 531002
26	74757838	దొంగ అనంతలక్ష్మి	100000	HDFC బ్యాంక్ LTD, చిన్నమిరం (1033) - H, No 7-9, JP రోడ్, చిన్నమిరం, భీమవరం పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534204
27	74769689	పెచ్చెట్టి రాముడు	35000	
28	74783218	మహ్మద్ జాన్ అహ్మద్	90000	HDFC బ్యాంక్ LTD, నరసరావుపేట (1034) - విద్యా టవర్స్, అంజలి టాకీస్ ఎదురుగా, అరండేల్‌పేట, నర్సరావుపేట, ఆంధ్రప్రదేశ్ - 522601
29	74760984	జల్లా లక్ష్మి శిరీష	25000	
30	74769903	బొమ్మ భాస్కర్ రావు	25000	
31	74798481	పాపసాని భూలక్ష్మి	25000	
32	75479130	మల్లెల రామాంజనేయులు	24000	
33	74774351	తోట నరసింహారావు	25000	HDFC బ్యాంక్ LTD, పిడుగురాళ్ల (1624) - D.No. 1-118, పద్మావతి ప్లాజా, బ్రహ్మంగారి ఆలయం ఎదురుగా, మాచెర్ల రోడ్, పిడుగురాళ్ల, ఆంధ్రప్రదేశ్ - 522413
34	74756247	కె రామలింగేశ్వర	80000	HDFC బ్యాంక్ LTD, ఆదోని (1933) - నం.15-461, ఐ.శ్రీ వైష్ణవ దేవి నిలయం, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వెనుక, ఆదోని, ఆంధ్రప్రదేశ్ - 518301
35	74767903	నిమ్మకాయల గోపి	71000	HDFC బ్యాంక్ LTD, ఆళ్లగడ్డ (1938) - D No.8-1-63, T.B రోడ్, ఆళ్లగడ్డ, నంద్యాల జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 518543
36	75458194	జలవత్ నైన్సింగ్	386900	HDFC బ్యాంక్ LTD రాయదుర్గ్ బ్రాంచ్ (2025) శాఖ - నం.10-1-136/3, గ్రౌండ్ ఫ్లోర్, లక్ష్మీ ప్లాజా, కనేకర్ రోడ్, రాయదుర్గ్, ఆంధ్రప్రదేశ్ - 515865
37	75195399	గొడ్డలి జయలక్ష్మి	226900	
38	74732607	సన్నా ఒబయ్యగారి రాజకుమార్	126000	
39	74758815	బోయ మోహన్	125000	
40	74835202	సోమ అజయ్ కుమార్	103000	
41	74734580	సన్నఓబయ్య గారి హరికృష్ణ	66000	
42	74779435	సన్నమరియగారి వెంకటేశులు	52000	
43	74764611	బాదిరెడ్డి కృష్ణ రెడ్డి	160000	HDFC బ్యాంక్ LTD బద్వేల్ బ్రాంచ్ (2275) శాఖ - D.No.8-3-34, మైదుకూరు రోడ్, M.V.పల్లి, గోపవరం మండలం, బద్వేల్, ఆంధ్రప్రదేశ్ - 516227
44	75399270	జాజం చిన్న సుబ్బారావు	94400	
45	75470361	జాజం చిన్న సుబ్బారావు	58100	
46	74757565	మద్దిక లక్షుమ్మ	41000	
47	74737358	పల్లెం హైమావతి	25000	
48	74553327	యెల్లికేరి తిప్పేస్వామి	27000	HDFC బ్యాంక్ LTD కళ్యాణదుర్గ్ బ్రాంచ్ (2280) బ్రాంచ్ - 8-231-6, S.No.443/2, S.V.S. రెసిడెన్సీ, అనంతపురం రోడ్, కళ్యాణదుర్గ్, ఆంధ్రప్రదేశ్ - 515761
49	75652481	వెసపోగు వసుంధరాదేవి	155000	HDFC బ్యాంక్ LTD మార్కపూర్ బ్రాంచ్ (2381) బ్రాంచ్ - గ్రౌండ్ ఫ్లోర్, 1 202 P, సందుపేట్ రోడ్, EB ఆఫీస్ ఎదురుగా, మార్కాపూర్, ఆంధ్రప్రదేశ్ - 52331675
50	73763006	రేవంత్ కుమార్ గౌరబతుని	147208	HDFC బ్యాంక్ LTD చీరాల (2392) - D నెం 13-11-10, పొలిమెర రోడ్, M M R కాంప్లెక్స్, చీరాల, ఆంధ్రప్రదేశ్ - 523157
51	74798476	వంగళ్ల శేషగిరి	40000	HDFC బ్యాంక్ LTD వినుకొండ (2478) - # 27-29, గ్రౌండ్ ఫ్లోర్, లాయర్స్ స్ట్రీట్, కొత్తపేట, వినుకొండ, ఆంధ్రప్రదేశ్ - 522647
52	74791791	నేలపట్ల మరియ దాసు	13000	
53	75063487	జగన్నాదం నాగసాయి రవీంద్ర	100700	HDFC బ్యాంక్ LTD నూజివీడు (2548) - డోర్ నెం: 17-201, మహతి హెూటల్ కాంప్లెక్స్, మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా, బస్ స్టాండ్ రోడ్, నూజివీడు, ఆంధ్రప్రదేశ్ - 521201
54	74758251	వేమూరి పాండురంగారావు	25000	
55	75381785	మల్లెల రామాంజనేయులు	96400	HDFC బ్యాంక్ లిమిటెడ్ గాంధీ పార్క్-గుంటూరు (2825)-డోర్ నెం: 24-3-24, గ్రౌండ్ ఫ్లోర్, G.T రోడ్, హిందూ కళాశాల వెనుక, ఓల్డ్ మట్టుపల్లి ఎలక్ట్రానిక్ షాప్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522003
56	74794313	షేక్ మహమ్మద్ బషీర్	237000	HDFC బ్యాంక్ LTD పిలేరు బ్రాంచ్ (2963) శాఖ - నెం. 1-7-48, తిరుపతి రోడ్, సబ్-ట్రెజరీ ఆఫీస్ దగ్గర, పీలేరు, ఆంధ్రప్రదేశ్ - 517214
57	75277738	గట్టు ప్రవీణ్ కుమార్	118200	
58	75653014	కంబం తేజప్రకాష్ రెడ్డి	96000	
59	75687372	పులగంటి ఈశ్వర్ రెడ్డి	71600	HDFC బ్యాంక్ లిమిటెడ్ కదిరి బ్రాంచ్ (3035) బ్రాంచ్ - డి నెం: 1/649, 1వ అంతస్తు, నామా లాడ్జ్, కాలేజ్ రోడ్, కదిరి, ఆంధ్రప్రదేశ్ - 515591
60	74419826	పటాన్ మహమ్మద్ వాసిం అక్రమ్	70500	
61	74682648	జెండా సూర్యనారాయణ	35000	HDFC బ్యాంక్ లిమిటెడ్ పులివెందుల బ్రాంచ్ (3244) - 4-11-94-1, అంబకపల్లి రోడ్, గౌతం మోడల్ స్కూల్ పక్కన, పులివెందుల, ఆంధ్రప్రదేశ్ - 516390
62	74758460	ముచ్చుకోట నరేంద్రబాబు	25000	
63	74787240	యడవల్లి వెంకట రామాంజనేయులు	72000	HDFC బ్యాంక్ లిమిటెడ్ అద్దంకి (3297) - D. నం. 30-171, గ్రౌండ్ ఫ్లోర్, బ్యాంగ్లో రోడ్, జిల్లా-బాపట్ల, అంబేద్కర్ విగ్రహం దగ్గర, అద్దంకి, ఆంధ్రప్రదేశ్ - 523201
64	74056545	ఎస్ విజయ భాస్కర్	26700	HDFC బ్యాంక్ లిమిటెడ్ పలమనేర్ (3347) - 13-208, SRB కాంప్లెక్స్, లింగాయత్ స్ట్రీట్, జిల్లా-చిత్తూరు, పలమనేర్, ఆంధ్రప్రదేశ్ - 517408
65	74774913	పిట్టి కిషోర్	190000	HDFC బ్యాంక్ లిమిటెడ్ కోవూర్ నెల్లూరు (3944) - గ్రౌండ్ ఫ్లోర్, చావిడివారి వీధి, రైల్వే ఫీడర్స్ రోడ్, కోవూరు, నెల్లూరు జిల్లా., ఆంధ్రప్రదేశ్ - 524137
66	75437806	ఇందురుపల్లి వంశీ	119300	
67	74747379	రాజులపూడి శివ	222300	HDFC బ్యాంక్ లిమిటెడ్ అమలాపురం రెడ్ బ్రిడ్జ్ (4001) - గ్రౌండ్ ఫ్లోర్, డా.నెం. 6-1-25/1/2, రెడ్‌బ్రిడ్జ్ రోడ్, జానకిపేట ఏరియా, అమలాపురం మునిసిపాలిటీ, అమలాపురం, ఆంధ్రప్రదేశ్-533201
68	75306303	సింహాద్రి కృష్ణ	138500	HDFC బ్యాంక్ లిమిటెడ్ రణస్తలం బ్రాంచ్ (4002) శాఖ - గ్రౌండ్ ఫ్లోర్, ఎదురుగా. ఎలక్ట్రికల్ ఆఫీస్, Nh-16, మెయిన్ రోడ్, Jr పురం (గ్రామం), రణస్థలం (మండల్), జిల్లా. శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్ - 532407
69	74708637	సరస్వతి దేవిరెడ్డి	39000	HDFC బ్యాంక్ లిమిటెడ్ DC రోడ్ కడప బ్రాంచ్ (4009) బ్రాంచ్-D నం: 18/360, గ్రౌండ్ ఫ్లోర్, Dc రోడ్, మాచుపల్లి బస్ స్టాండ్ దగ్గర, కడప, ఆంధ్రప్రదేశ్, కడప, ఆంధ్రప్రదేశ్ - 516001
70	74795429	మోపూరి స్వాతి	25000	
71	74798437	మండపల్లి జ్యోత్స్నా దేవి	25000	
72	75416036	డేరంగుల హరీష్	465000	HDFC బ్యాంక్ లిమిటెడ్ రామ్ నగర్ అనంతపూర్ బ్రాంచ్ (4246) బ్రాంచ్ - ప్లాట్ నెం 7, LP No 592/83-B, S.No 61, మారుతీ నగర్, అనంతపురం, ఆంధ్రప్రదేశ్ - 515001
73	74778285	యేమినేని హరికృష్ణ	60000	
74	74659307	బి ప్రత్యూష	45000	
75	73879480	ఇరగరాజు చెంచు కృష్ణయ్య	35000	
76	74603390	జొన్నాదుల బాజ్జీ	29000	HDFC బ్యాంక్ లిమిటెడ్ వెంకటగిరి బ్రాంచ్ (4284) బ్రాంచ్ - HDFC బ్యాంక్ లిమిటెడ్, డోర్ నెం - 5-157 & 5-158 /1, మరియు 5-158, అమ్మవారిపేట, రిలయన్స్ స్మార్ట్ బజార్ దగ్గర, రైల్వే స్టేషన్ రోడ్, వెంకటగిరి టౌన్, తిరుపతి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 524132
77	75617314	డేరంగుల అశోక్	280000	HDFC బ్యాంక్ లిమిటెడ్ ధోన్ (4494) - 8-36 కొత్తపేట , ధోన్, ఆంధ్రప్రదేశ్ - 518002
78	75470099	పటాన్ షారుఖ్‌ఖాన్	335000	HDFC బ్యాంక్ లిమిటెడ్ పోరుమామిళ్ల బ్రాంచ్ (4988) శాఖ - గ్రౌండ్. అంతస్తు, H. నం. 11-297, రంగ సముద్రం, పోరుమామిళ్ల, జిల్లా. వైయస్ఆర్ కడప, ఆంధ్రప్రదేశ్ - 516193
79	74735327	బసిరెడ్డి రమణ రెడ్డి	90000	
80	75409415	ఏరూరు రెడ్డి ప్రశాంత్‌గౌడ్	111000	HDFC బ్యాంక్ లిమిటెడ్ గుంతకల్ బ్రాంచ్ (5451) శాఖ - గ్రౌండ్ ఫ్లోర్, #146-B, 9/246, DMM గేట్ రోడ్, గుంతకల్, జిల్లా. అనంతపురం, ఆంధ్రప్రదేశ్ - 515801
81	74754220	గ్యారంగి దేవేంద్ర	23000	
82	74783306	యెరుకల మారెన్న	81000	HDFC బ్యాంక్ లిమిటెడ్ ఆస్పరి (6173) - గ్రౌండ్ ఫ్లోర్, సైట్ నెం. 397/B, పత్తికొండ రోడ్, బీసీ కాలనీ, ఆస్పరి, జిల్లా. కర్నూలు, ఆంధ్రప్రదేశ్ - 518347
83	74798601	పాపిరెడ్డి సూర్యలింగ రెడ్డి	41500	HDFC బ్యాంక్ LTD జమ్మలమడుగు బ్రాంచ్ (6507) బ్రాంచ్ - గ్రౌండ్ ఫ్లోర్, H. నం. 11/29, మెయిన్ బజార్, ముద్దనూర్ రోడ్, TNR పెట్రోల్ బంక్ పక్కన, జమ్మలమడుగు, జిల్లా. వైయస్ఆర్ కడప, ఆంధ్రప్రదేశ్ - 516434
84	74756451	ముత్యాల హేమశ్రీ	36000	
85	74742353	జిల్లెల్ల పద్మావతి	46000	HDFC బ్యాంక్ LTD, ప్రొద్దుటూరు 2 బ్రాంచ్ (6514) - గ్రౌండ్ ఫ్లోర్, అరవేటి కాంప్లెక్స్, D. నం. 9/624, మైదుకూరు రోడ్, ప్రొద్దుటూరు, జిల్లా. వైయస్ఆర్ కడప, ఆంధ్రప్రదేశ్, 516360
86	74792323	తిరుకం సాయిప్రకాష్	167000	HDFC బ్యాంక్ LTD సూళ్లూరుపేట బ్రాంచ్ (6947) శాఖ - గ్రౌండ్ ఫ్లోర్, 8-3-2 81/2, V G S భవనం, పరమేశ్వరి నగర్, సూళ్లూరుపేట, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ - 524121
87	74789301	కొండా మణెయ్య	25000	
88	74792624	ఉండ్రు కరుణలత	452000	HDFC బ్యాంక్ LTD తాటిపాక (7958) - గ్రౌండ్ ఫ్లోర్, ఇంటి నెం: 7-207, అన్నపూర్ణ థియేటర్ ఎదురుగా, తాటిపాక, రాజోల్ మండలం, ఆంధ్రప్రదేశ్ - 533249
89	75034798	విజయకుమార్ సరెల్ల	67500	HDFC బ్యాంక్ LTD జగ్గంపేట (8155) - గ్రౌండ్ ఫ్లోర్, విక్టరీ బజార్స్ పక్కన, డోర్ నెం: 10-436, GNT రోడ్ NH-216, జగ్గంపేట, జగ్గంపేట మండలం, జిల్లా తూర్పు గోదావరి, ఆంధ్రప్రదేశ్-533435
90	75391174	కొప్పిశెట్టి వీరబాబు	32100	
91	74616074	మల్లెల రామాంజనేయులు	12000	HDFC బ్యాంక్ LTD అరండల్‌పేట్ (8202) - గ్రౌండ్ ఫ్లోర్, గండూరి భవనం, 14వ లైన్, 1వ క్రాస్ రోడ్, అరండల్‌పేట్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522002
92	75263391	పి కృష్ణ కుమార్	135500	HDFC బ్యాంక్ LTD చిత్తూరు టౌన్ (8282) - గ్రౌండ్ ఫ్లోర్, ఇంటి నెం: 8-341/3, వార్డ్ నెం: 08, గాంధీ రోడ్, చిత్తూరు టౌన్, జిల్లా. చిత్తూరు, ఆంధ్రప్రదేశ్ - 517001
93	74705898	మీనుగ రఘు	56000	HDFC బ్యాంక్ LTD ఉరవకొండ (8380) - గ్రౌండ్ ఫ్లోర్, బళ్లారి రోడ్, బజాజ్ షోరూమ్ పక్కన, ఉరవకొండ, అనంతపురం, ఆంధ్రప్రదేశ్ - 515812
94	74740201	రాప్తాడు నాగరాజు	30000	
95	75178101	ఏకభక్తుల శివసాయి	202600	HDFC బ్యాంక్ LTD శ్రీశైలం (8689) - షాప్ నెం: 44 నుండి 49, 1వ అంతస్తు, శ్రీ సిద్ధ రామప్ప షాపింగ్ కాంప్లెక్స్, శ్రీశైలం, జిల్లా కర్నూలు, ఆంధ్రప్రదేశ్ - 518101
96	75329166	కురువ ఆంజనేయులు	178700	
97	74723171	పొన్నగంటి సత్యనారాయణ	186000	HDFC బ్యాంక్ LTD చింతలపూడి (9146) - గ్రౌండ్ ఫ్లోర్, రత్న షాపింగ్ మాల్, మెయిన్ రోడ్, చింతలపూడి, ఆంధ్రప్రదేశ్ - 534460
98	74736822	కొంగర మోషే	32000	
99	75643274	ఒంటిపులి వెంకమ్మ	142000	HDFC బ్యాంక్ LTD నందిగామ (9181) - గ్రౌండ్ ఫ్లోర్, కొత్త TDP ఆఫీస్ దగ్గర, మెయిన్ రోడ్, రైతుపేట, నందిగామ, ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, ఆంధ్రప్రదేశ్ - 521185
100	75342523	గొర్లె లలిత శేఖర్	775000	HDFC బ్యాంక్ LTD అచ్యుతాపురం (9292) - గ్రౌండ్ ఫ్లోర్, కోనం పాలెం, అభిజిత్ గెస్ట్ హౌస్ పక్కన, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 531011
101	74819101	యెండ్లూరి నిఖిల్దాస్	48000	HDFC బ్యాంక్ LTD అజిత్ సింగ్ నగర్ (9354) - డి నెం 43-106/1-25A, గ్రౌండ్ ఫ్లోర్, సాయి రెసిడెన్సీ, ఆంధ్ర ప్రభ కాలనీ, అజిత్ సింగ్ నగర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520015
102	74775570	దోర్నిపాడు శివ జ్యోతి	53000	HDFC బ్యాంక్ లిమిటెడ్, నూనెపల్లి బ్రాంచ్ (9396)-H.No.28/982, ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా, నూనేపల్లి, నంద్యాల, ఆంధ్రప్రదేశ్ 518501

ఈ వేలం "ఎక్కడ ఉన్నది అక్కడే" మరియు "ఉన్నది ఉన్నట్లు" ప్రాతిపదికన నిర్వహించబడుతుంది మరియు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారెట్ విలువ, బరువు లేదా మదింపుకు సంబంధించి ఎటువంటి ప్రాతినిధ్యాలు లేదా వారెంటీలు ఎట్టి పరిస్థితుల్లో బ్యాంకు ఇవ్వదు మరియు ఇవ్వబోదు. తాము ఇవ్వజూపిన విలువ మొత్తాన్ని బిడ్లు రూపంలో దాఖలు చేయడానికి ముందు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారెట్ విలువ, బరువు లేదా మదింపు గురించి తమకు తాము ధృవీకరించుకోడం, పరిశీలించుకోడం మరియు సంతృప్తి చెందడం మొదలగు అంశాలు కొనుగోలుదారుల యొక్క ఏకైక మరియు సంపూర్ణ బాధ్యత. వేలం నిర్వహించడానికి నిర్దేశించిన సమయానికి 45 నిమిషాల ముందు వేలందారులు తమ సొంత ఖర్చు మరియు వ్యయంతో, వేలం జరిగే చిరునామాలో నిపుణుల సలహాతో కానీ లేకుండా కానీ బంగారు ఆభరణాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవచ్చు. బ్యాంకు సముచితం అని భావించి నిర్ధారించిన కనీస రిజర్వు ధరకు లోబడి వేలం నిర్వహించబడుతుంది. వేలం విలువ మునుపటి రోజు **IBJA** (ఇండియా బులియన్ అండ్ జువెలర్స్ అసోసియేషన్ లిమిటెడ్) ప్రకారం బంగారం ముగింపు ధరపై ఆధారపడి ఉంటుంది. బ్యాంక్ తన అభీష్టానుసారం విధించటానికి సబబుగా భావించే అదనపు నిబంధనలు మరియు షరతులకు లోబడి సదరు వేలానికి సంబంధించిన వేలం ప్రక్రియ మరియు అమ్మకం (ఒకవేళ ఉంటే) నిర్వహించబడుతుంది. ఒకవేళ పైన పేర్కొన్న రుణగ్రహీత(లు), ఋణ ఒప్పందం ప్రకారం బ్యాంకుకు చెల్లించాల్సిన తన వ్యక్తిగత ఋణ ఖాతా లోని ఋణం మొత్తాన్ని వేలానికి ముందు చెల్లిస్తే, తదుపరి నోటీసు లేకుండా, సదరు ఋణానికి సంబంధించి తనఖా పెట్టిన ఆభరణాలు వేలం నుండి ఉపసంహరించబడతాయి. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా మరియు ఎటువంటి కారణం చూపకుండా వేలాన్ని వాయిదా వేయడం లేదా రద్దు చేయడం మరియు ఎటువంటి కారణం చూపకుండా ఏదైనా ఒక బిడ్డును కానీ లేదా అన్ని బిడ్లను కానీ రద్దు చేయడం లేదా తిరస్కరించడం వంటి సంపూర్ణ విచక్షణాధికారాలు బ్యాంకు అధీకృత అధికారి కలిగియున్నారని తెలియచేయడమైనది.

ప్రదేశం: హైదరాబాద్, తేది: 13-03-2025

అధీకృత అధికారి
HDFC బ్యాంకు లిమిటెడ్

15న తణుకుకు సిఎం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమలో భాగంగా ఈనెల 15న తణుకులో జరిగే కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హాజరు కానున్నారు. ఈ మేరకు పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ కార్యాలయం బుధవారం ప్రకటన విడుదల చేసింది.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ కార్యాలయము, విజయవాడ

బంగారు నగల వేలం ప్రకటన

ఇందుమూలంగా తెలియజేయుట ఏమనగా మా బ్యాంకు ద్వారా బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణములు ఎన్ని నోటీసులు పంపిననూ దిగువ తెలిపినవారు తమ బాకీలను చెల్లించిచుండలేదు మరియు ఋణము చెల్లించవలసిన కాలము గతించినందున, సదరు బంగారు నగలు **ది.19-03-2025, బుధవారం, సాయంత్రం 04.00 గం॥లకు** మా బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలము వేసి వారి పేరునయున్న బకాయిలకు జమకట్టుకొనబడును. వేలములో పాల్గొనదలచినవారు **ది.19-03-2025 మధ్యాహ్నం 02.00 గం॥లలోపు తమ గుర్తింపు కార్డును చూపి రూ.5,000/-** లు ధరావత్తుగా చెల్లించవలయును. ఎట్టికారణము చూపకనే వేలమును రద్దుచేయుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. వేలము వేసినా కూడో బకాయి రద్దుకాని యెడల మిగిలిన బకాయి మరియు ఇతర ఖర్చులు కొరకు వారిపై చట్టరీత్యా తగుచర్య తీసుకొని మిగిలిన బకాయిలను వసూలు చేయబడును. ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారులలో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

క్రమ. సం	లోన్ ఖాతా నెంబరు	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	మొత్తం తూకం గ్రాముల్లో
ఆగిరిపల్లి బ్రాంచి. ఫోన్: 9440973227			
1.	000316540008667	కొండా దేవి	4.8
2.	000316540009822	కొండా దేవి	12.0
వత్సవాయి బ్రాంచి. ఫోన్: 9490432717			
1.	229716540006379	పెనుగొండ నాగ జ్యోతి	13.0
సత్యనారాయణపురం బ్రాంచి. ఫోన్: 9984432820			
1.	050416630000776	పిల్లుట్ల రూపేష్ కుమార్	35.2
2.	050416630000855	పిల్లుట్ల రూపేష్ కుమార్	48.0
3.	050416540000374	పిల్లుట్ల రూపేష్ కుమార్	127.0
ఇబ్రహీంపట్నం బ్రాంచి. ఫోన్: 9918509222			
1.	102716630000660	జరపాల గీత పవన్	15.5
(గొల్లపూడి బ్రాంచి) SPL AGL ఫైనాన్స్ బ్రాంచి. ఫోన్: 9676811838			
1.	105716630000863	వెణిగళ్ళ రమేష్	84.0

తేదీ.12-03-2025, స్థలం: విజయవాడ. అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,రీజనల్ ఆఫీస్, విజయవాడ

కెనరా బ్యాంక్ Canara Bank ప్రాంతీయ కార్యాలయం : విజయవాడ
డోర్ నెం. 54-15-18/6, యలమంచిలి కాంప్లెక్స్ (స్పెన్సర్స్) ఎదురుగా, విజయవాడ-520008. ఫోన్: 0866-2468600

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు:
1. **పాముల అరుణ,** భర్త: పాముల డేవిడ్, డోర్.నెం.56-7-12, రామినేని వారి వీధి, హై స్కూల్ రోడ్డు, పటమట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్, భారతదేశం - 520010. (ఋణగ్రహీత / తనఖాదారు).
2. **పాముల అరుణ,** భర్త: పాముల డేవిడ్, జాహ్నవి హైట్స్, ఫ్లాట్ నెం. 401, మూడవ అంతస్తు, డోర్ నెం. 57-13-15/5, 3వ రోడ్డు, టీచర్స్ కాలనీ, న్యూ పోస్టల్ కాలనీ, పటమట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్, భారతదేశం - 520010. (ఋణగ్రహీత / తనఖాదారు).
3. **పాముల డేవిడ్,** తండ్రి: అమృతయ్య, డోర్.నెం.56-7-12, రామినేని వారి వీధి, హై స్కూల్ రోడ్డు, పటమట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్, భారతదేశం - 520010. (ఋణగ్రహీత/తనఖాదారు).
4. **పాముల డేవిడ్,** తండ్రి: అమృతయ్య, జాహ్నవి హైట్స్, ఫ్లాట్ నెం. 401, మూడవ అంతస్తు, డోర్ నెం. 57-13-15/5, 3వ రోడ్డు, టీచర్స్ కాలనీ, న్యూ పోస్టల్ కాలనీ, పటమట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్, భారతదేశం - 520010. (ఋణగ్రహీత / తనఖాదారు).

డియర్ సర్ / మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.

మా కెనరా బ్యాంక్, పటమట బ్రాంచ్ నుండి పాముల అరుణ మరియు పాముల డేవిడ్ పొందిన లోన్ వివరములు:

లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేది	ఈ తేది నాటికి వడ్డీతో కలిపి బకాయి మొత్తం	వడ్డీ రేటు
హౌసింగ్ లోన్ A/c. No. 0892619007508	రూ. 49,00,000/- తేది. 28-12-2017	రూ. 47,78,482.00/-	11.25%

మాకు తనఖా పెట్టిన వ్యక్తి/వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు/ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని తేది 03.03.2025న నిరర్ధక ఆస్తి (ఎన్.పి.ఎ)గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా **రూ.47,78,482.00 (అక్షరాల నలభై ఏడు లక్షల డబ్బై ఎనిమిది వేల నాలుగు వందల ఎనభై రెండు రూపాయలు మాత్రమే)** + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో ...

తేది: 05.03.2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank ప్రాంతీయ కార్యాలయం : విజయవాడ
డోర్ నెం. 54-15-18/6, యలమంచిలి కాంప్లెక్స్ (స్పెన్సర్స్) ఎదురుగా, విజయవాడ-520008. ఫోన్: 0866-2468600

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేది	ఈ తేది నాటికి వడ్డీతో కలిపి బకాయి మొత్తం	వడ్డీ రేటు
హౌసింగ్ లోన్ A/c. No. 3341721000754	రూ. 20,00,000/- తేది. 25.05.2009	రూ. 2,42,786.00/-	13.20%

తేది: 04.03.2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

రోడ్లు, డ్రెయినేజీల్లేక ఇబ్బందులు పడుతున్నాం

- ప్రజా చైతన్య యాత్రల్లో వెల్లువెత్తుతున్న సమస్యలు

ప్రజాశక్తి-యంత్రాంగం

'మంచినీటి సౌకర్యం, వీధిలైట్లు, డ్రెయినేజీ, సిసి రోడ్లు లేక ఇబ్బందులు పడుతున్నాం. శ్మశాన వాటిక లేకపోవడంతో మరణించిన వారిని ఖననం చేయడం పెద్ద సమస్యగా మారింది'. అంటూ ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలను ఏకరువు పెట్టారు. ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ సిపిఎం చేపట్టిన ప్రజా చైతన్య యాత్రలు బుధవారం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో సాగాయి. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను నేతల దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఎన్నికల ముందు టిడిపి కూటమి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం యర్రంపల్లి, గరుడాపురం, శెట్టూరు మండలం యాటకల్లు గ్రామాల్లో ఉపాధి హామీ పనులను సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వి.రాంభూపాల్ ఆధ్వర్యంలో పరిశీలించారు. కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. పెండింగ్ బిల్లులను వెంటనే కూలీలకు చెల్లించాలని రాంభూపాల్ డిమాండ్ చేశారు. బుక్కరాయసముద్రం మండలం సిద్ధరాంపురం గ్రామంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప పర్యటించారు. గ్రామంలో దళితులకు శ్మశానవాటిక స్థలాన్ని కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. విజయనగరం జిల్లా ఎస్.కోట, జామి మండలాల్లో సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ పర్యటించారు. ఈ సందర్భంగా రైతులు, స్థానిక ప్రజల పలు సమస్యలను సిపిఎం నేతల దృష్టికి తీసుకొచ్చారు. పెందుర్తి నుంచి బొడ్డవర వరకు నాలుగు లైన్ల రహదారిగా విస్తరించబోతున్న 516 బి జాతీయ రహదారికి రెండు చోట్ల బైపాస్ రోడ్డు వేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ రహదారిలో 33 ఎకరాల భూమిని కోల్పోతామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

నెల్లూరు జిల్లా కోవూరులో ప్రజా చైతన్య యాత్ర నిర్వహిస్తున్న సిపిఎం నేతలు

ఇప్పటికే అదే భూముల్లో నుంచి పోలవరం ఎడమ కాలువ నిర్మాణానికి సర్వేలు చేపట్టారని, ఉన్న కాస్తంత భూమిని సైతం ప్రభుత్వం బలవంతంగా తీసుకోవాలని చూస్తోందని తెలిపారు. దీనిపై తమ్మినేని స్పందిస్తూ భూములను కోల్పోతున్న రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ఐదు రెట్లు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి తాహశీల్దార్‌కు వినతి అందజేశారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు పట్టణంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. విశాఖ నగరంలోని దుర్గానగర్, కాకరలోవ, స్వతంత్రనగర్, అక్కిరెడ్డిపాలెం ప్రాంతాల్లో ప్రజా చైతన్య యాత్రలు నిర్వహించారు. స్వతంత్ర నగర్‌లో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు పాల్గొని ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం, అల్లూరి జిల్లా కూనవరం, జికె.వీధి, డుంబ్రిగుడ, హుకుంపేట మండలాల్లో యాత్రలు నిర్వహించారు. డుంబ్రిగుడ మండలం టిక్కిలిబెడ్డలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.సురేంద్ర మాట్లాడుతూ ఏజెన్సీలో గిరిజనులు సాగు చేస్తున్న మిరియాల పంటకు కిలోకు రూ.1000 మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వం ద్వారా గృహాలు మంజూరైన వారికి రూ.10 లక్షలు చెల్లించాలని కోరారు. టిడిపి కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలను నెరవేర్చాలన్నారు. తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు, దేవరపల్లిలో సిపిఎం బృందం పర్యటించింది. పలువురు స్థానికులు వారికి సమస్యలను ఏకరువు పెట్టారు. దేవరపల్లిలో తాగునీరు, డ్రెయినేజీ సమస్యలను ఎదుర్కొంటున్నామని తెలిపారు. కాకినాడ జిల్లా ఇంద్రపాలెంలో స్మార్ట్ మీటర్లపై పలువురు వ్యాపారులు వినతిపత్రాలు అందించారు. పశ్చిమగోదావరి జిల్లా పెంటపాడు, గణపవరం, అత్తిలి, పెనుమంత్ర మండలాల్లో సిపిఎం బృందం పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుంది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్ మాట్లాడుతూ పేద కుటుంబాలు నివాసముంటున్న కాలనీల్లో కనీస సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక మొత్తంలో నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. నెల్లూరు జిల్లా కోవూరులో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ.. గ్రామాల్లో చిన్న చిన్న సమస్యలు సైతం పరిష్కారం కాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రకాశం జిల్లా కనిగిరి పట్టణంలో సిపిఎం పట్టణ కార్యదర్శి పిసి కేశవరావు ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను నేతలకు వివరించారు. రోడ్లు, డ్రెయినేజీ, మంచినీటి సౌకర్యం లేదని వాపాయారు. శ్మశాన వాటిక లేకపోవడంతో మరణించిన వారిని ఖననం చేయడం సమస్యగా మారిందని తెలిపారు. మున్సిపాలిటీలో ప్రతి ఇంటింటికీ సాగర్ జలాలను కుళాయిల ద్వారా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. నేటికీ పూరిపాకల్లోనే నివాసం ఉంటున్నామని పామూరులోని గణేష్‌నగర్, ఎస్‌టి కాలనీ వాసులు తెలిపారు. అందరికీ కాలనీలు మంజూరు చేయాలని, ప్రభుత్వమే కాలనీలు కట్టించాలని కోరారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై 'పోరు'

- రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ల వద్ద వైసిపి నిరసనలు
- నిరుద్యోగ భృతి, ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్

ప్రజాశక్తి - యంత్రాంగం

విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగులకు నెలకు రూ. మూడు వేలు భృతి ఇవ్వాలని, ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని, కొత్త మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఉపసంహరించుకుని, పేదలకు వైద్య విద్యను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగులు, విద్యార్థులు, వైసిపి శ్రేణులు ఆందోళనకు దిగారు. రాష్ట్రవ్యాప్తంగా వైసిపి చేపట్టిన 'యువత పోరు'లో భాగంగా కలెక్టరేట్ల వద్ద బుధవారం నిరసనలు తెలిపారు. పలు జిల్లాల్లో పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. అనంతరం కలెక్టర్లకు, ఆయా అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. విజయవాడ కోర్టు సెంటర్‌లోని సివిఆర్ స్కూల్ నుంచి మ్యూజియం రోడ్డు గుండా కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. పోలీసులు వారిని అడుగడుగునా అడ్డుకున్నారు. మ్యూజియం రోడ్డులో నాలుగు చోట్ల బారికేడ్లను ఏర్పాటు చేశారు. వైసిపి శ్రేణులు కలెక్టరేట్‌కు వెళ్లకుండా అడ్డుకోవడంతో తోపులాట చోటు చేసుకుంది. పోలీసుల నిర్బంధాలను దాటుకుని వైసిపి నాయకులు కలెక్టరేట్‌కు చేరుకున్నారు. అయితే కలెక్టరేట్ గేట్లను పోలీసులు మూసివేయడంతో పోలీసులకు వైసిపి నాయకులకు వాగ్వాదం జరిగింది. అనంతరం డిఆర్ఒకు వినతిపత్రం అందజేశారు. మచిలీపట్నంలో జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని)

విజయవాడ కలెక్టరేట్ ఎదుట బారికేడ్లు పెట్టి వైసిపి శ్రేణులను అడ్డుకుంటున్న పోలీసులు

తదితరులు పాల్గొన్నారు. తూర్పుగోదావరి, కాకినాడ, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలకు చెందిన మాజీ ఎమ్మెల్యేలు, మంత్రుల ఆధ్వర్యంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కాకినాడకు చేరుకున్నారు. మాజీ మంత్రి దాడిశెట్టి రాజా ఆధ్వర్యంలో కలెక్టరేట్‌ను ముట్టడించారు. ఒకానొక దశలో పోలీసులకు, వైసిపి నాయకులు వాగ్వాదం చోటు చేసుకుంది. కాకినాడ మాజీ ఎంపి వంగా గీత, మాజీ ఎమ్మెల్యేలు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, మాజీ మంత్రులు తోట నరసింహం, ముద్రగడ పద్మనాభం తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు నేటికి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం దారుణమన్నారు. ఏలూరులో కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతరం కలెక్టర్ వెట్రిసెల్వికి వినతిపత్రం అందించారు.

విశాఖ జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ పాల్గొన్నారు. అనకాపల్లి కలెక్టరేట్ వద్ద తలపెట్టిన కార్యక్రమంలో మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ... మోసపూరిత హామీలతో టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ప్రభుత్వం ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో చాలా మంది విద్యార్థులు చదువులు మానుకోవాల్సిన పరిస్థితి రాష్ట్రంలో నెలకొందన్నారు. నిరుద్యోగ భృతి ఒట్టి హామీగానే మిగిలిపోయిందని విమర్శించారు. అల్లూరి జిల్లా పాడేరులో అంబేద్కర్ సెంటర్ నుంచి ఐటిడిఎ కార్యాలయం మీదుగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. శ్రీకాకుళంలోని జ్యోతిరావు పూలే పార్కు నుంచి కలెక్టరేట్ వరకూ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం మాట్లాడుతూ..విద్యా వసతి దీవెన బకాయిలు చెల్లించలేని దౌర్భాగ్య స్థితిలో కూటమి ప్రభుత్వం ఉందని, మెగా డిఎస్‌సి పేరుతో ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన తొలి సంతకానికి నేటికి అతీగతి లేకుండా పోయిందని విమర్శించారు. మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ.. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆ హామీలు అమలు చేయలేక చేతులెత్తేసిందన్నారు.

విజయనగరం కంటోన్మెంట్ పార్కు నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. పార్వతీపురంలో ఆర్‌టిసి కాంప్లెక్సు నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ చేశారు. మాజీ ఎంపి బెల్లాన చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యేలు శంబంగి చిన అప్పలనాయుడు, కడుబండి శ్రీనివాసరావు, బడుకొండ అప్పలనాయుడు పాల్గొన్నారు. పార్వతీపురంలో మాజీ మంత్రి రాజన్నదొర, పాముల పుష్పశ్రీవాణి ప్రసంగించారు. విద్యార్థులకు రూ.4,600 కోట్లు బకాయిలు ఉండగా బడ్జెట్‌లో రూ.2,000 కోట్లు కేటాయించారని, నిరుద్యోగ భృతికి అసలు బడ్జెట్‌లో నిధులే కేటాయించలేదన్నారు. అనంతపురంలో జడ్‌పి కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకూ ర్యాలీ నిర్వహించారు. గుంటూరు కలెక్టర్ వద్ద చేపట్టిన ఆందోళననుద్దేశించి మాజీ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ.. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి తొమ్మిదినెలలు గడిచినా యువతకు ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా అమలు చేయలేదని విమర్శించారు.

కెనరా బ్యాంక్ Canara Bank ప్రాంతీయ కార్యాలయం : విజయవాడ
డోర్ నెం. 54-15-18/6, యలమంచిలి కాంప్లెక్స్ (స్పెన్సర్స్) ఎదురుగా, విజయవాడ-520008. ఫోన్: 0866-2468600

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు:
1. **M/s ఎయిమ్స్ విజయవాడ,** ప్రొప్రయిటర్: ఊకోటి కృష్ణ చైతన్య, 37 విజయవాడ అర్బన్, నందివాడ, కృష్ణా - 521312.
2. **శ్రీ ఊకోటి కృష్ణ చతన్య,** తండ్రి: పుష్కందరరావు (లేటు), 41-1/6-8, 2వ లైన్, గౌతమినగర్, కృష్ణలంక, విజయవాడ - 520010.
3. **శ్రీ ఊకోటి కృష్ణ చతన్య,** తండ్రి: పుష్కందరరావు (లేటు) డి.నెం.1-39, గన్నవరం, గుడివాడ రోడ్డు, ఉంగుటూరు మెయిన్ రోడ్డు, కళ్యాణమండపం దగ్గర, ఉంగుటూరు - 521312.
4. **శ్రీమతి ఊకోటి రాజ కుమారి,** భర్త: పుష్కందరరావు (లేటు), MDO ఆఫీస్, అటెండర్, నందివాడ, ఉంగుటూరు - 521312.
5. **శ్రీమతి ఊకోటి రాజకుమారి,** భర్త: పుష్కందరరావు (లేటు) డి.నెం.1-39, గన్నవరం, గుడివాడ ...

లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేది	ఈ తేది నాటికి వడ్డీతో కలిపి బకాయి మొత్తం	వడ్డీ రేటు
OD/OCC A/c. No. 1530285000001	రూ. 15,00,000/- తేది. 24.12.2018	రూ. 15,42,345.00/-	13.75%

తేది: 04.03.2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

ఇంజనీర్లపై కేసు ఎత్తివేతపై ఆళ్ల హర్షం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

నీరు - చెట్టు కార్యక్రమం పనులు చేసిన ఇంజనీర్లపై వైసిపి ప్రభుత్వం పెట్టిన కేసులను ఎత్తివేస్తూ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ల గోపాలకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రూ.2,036 కోట్లతో 32,040 పనులు చేశారని తెలిపారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం బిల్లులను పెండింగ్‌లో పెట్టడంతోపాటు విజిలెన్స్ విచారణ పేరుతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వివిధ హోదాల్లో ఉన్న 386 మంది ఇంజనీర్లపై కేసులు పెట్టిందని తెలిపారు. దీనిపై విచారణ అనంతరం చర్యలను వెనక్కి తీసుకోవాలని టిడిపి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

శ్రీనివాసవర్మకు తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి -భీమవరం

కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మకు తృటిలో పెను ప్రమాదం తప్పింది. ఢిల్లీలో లోక్‌సభ సమావేశాలనంతరం మంత్రిత్వ శాఖ కార్యాలయానికి వెళ్తుండగా విజయ్ చౌక్ వద్ద ఆయన ప్రయాణిస్తున్న కారును ఎదురుగా వస్తున్న మరో కారు ఢీ కొట్టింది. ఈ ఘటనలో వర్మ కాలికి తీవ్ర గాయమైంది. కేంద్ర మంత్రి కార్యాలయ వైద్య బృందం ప్రత్యేక చికిత్స అందించారు. కాలికి బలమైన గాయం కావడం వల్ల విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించారు. నరసాపురం పార్లమెంట్ పరిధిలో గురువారం పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొనాల్సి ఉన్నందున ఢిల్లీ నుంచి భీమవరానికి వచ్చారు.

"ఉక్కు' పరిరక్షణకు ఎంతటి పోరాటానికైనా సిద్ధం'

విశాఖపట్నం : వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను పరిరక్షించుకునేందుకు ఎంతటి పోరాటానికైనా కార్మికవర్గం సిద్ధంగా ఉందని స్టీల్‌ప్లాంట్ ఒబిసి అసోసియేషన్ అధ్యక్షులు బి అప్పారావు అన్నారు. కూర్మన్నపాలెం కూడలిలో రిలే నిరాహార దీక్షలో ఆయన మాట్లాడారు.

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK)
బ్రాంచి చిరునామా: # 4-1-1, గాయత్రి ప్లాజా, 1వ అంతస్తు, కొరిటిపాడు మెయిన్ రోడ్డు, హరిహర్ మహల్ థియేటర్ ప్రక్కన, గుంటూరు-522007. ఫోన్ నం.0863-2333064. మొబైల్: 7625079146
ఇ-మెయిల్: guntur@canfinhomes.com (CIN: L85110KA1987PLC008699)

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 (నెం.54 యొక్క 2002) లోని సెక్షన్ 13(2) క్రింద

తేది: 12-03-2025, ప్రదేశం: గుంటూరు సం/- అధీకృత అధికారి, కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ADITYA BIRLA CAPITAL

అమ్మకపు ప్రకటన

తేది: 13.03.2025, ప్రదేశం: విజయవాడ. సం/- అధీకృత అధికారి, ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.

ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ADITYA BIRLA CAPITAL

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

తేది: 13.03.2025, ప్రదేశం: విజయవాడ. సం/- అధీకృత అధికారి, ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.

పిరామల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ Piramal Capital & Housing Finance
సిఐఎన్ : L65910MH1984PLC032639

బ్రాంచ్ ఆఫీసు: డోర్ నెం.7-1-615, 616 & 617/ఎ, ...
సంప్రదించు వ్యక్తి: 1) దుర్గ విజయ ప్రసాద్ వానచర్ల ...

ఇ-వేలం అమ్మకపు ప్రకటన-తదుపరి అమ్మకం

ఋణగ్రహీత/ల నుండి బకాయి మొత్తాల రికవరీ కొరకు సెక్యూరిటైజేషన్ ... ఇంట్రెస్ట్ చట్టం, 2002 క్రింద పిరామల్ క్యాపిటల్ & హౌసింగ్ ... చేసుకునేందుకు అనుగుణంగా స్వాధీనంలోని దిగువ వివరించి... క్రింది సంతకందారుడు ఆఫర్లను ఆహ్వానిస్తున్నారు, వివరాలు ...

లోన్ కోడ్/ బ్రాంచ్/ ఋణగ్రహీత(ల) సహ-ఋణగ్రహీత(ల)/ హామీదారు(లు)	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	ఆస్తి వివరణ
లోన్ కోడ్ నెం: M0167793, విజయవాడ (బ్రాంచ్) రత్నకుమార్ దేవతోటి (ఋణగ్రహీత) హుల్దా దేవతోటి (సహ-ఋణగ్రహీత 1)	తేది. 20-02-2024 రూ. 23,18,439/- (రూపాయలు ఇరవైమూడు లక్షల పద్దెనిమిదివేల నాలుగువందల ముప్పై తొమ్మిది మాత్రమే)	ఆస్తి విస్తీర్ణం ... 1-8 దగ్గర, ... రెవెన్యూ వార్డ్ ... విజయవాడ, 51.28 చ.గ. ... మరియు సరిహద్దులు: ... ఆస్తి, దక్షిణం: ... సురేష్ కుమార్ ...

ఇ-వేలం తేది: 29-03-2025, ఉ॥ 11.00గం. ...

అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనల కొరకు ... piramal.auction@piramal.com ద్వారా మాకు ఇమెయిల్ ...

తేది: 13-03-2025, ప్రదేశం: క్రిష్ణా, ఆంధ్రప్రదేశ్

ఆర్థిక రుగ్మతలను పట్టించుకోని మోడీ

- తొందరపాటు నిర్ణయాలతో అనర్థాలు
- నత్తనడకన హామీల అమలు
- విమర్శకులు, ముస్లింలే లక్ష్యంగా ప్రతీకార చర్యలు
- మరింత విస్తృతంగా తెర పైకి హిందూత్వ అజెండా



న్యూఢిల్లీ : కేంద్రంలో బిజెపి నేతృత్వ ఎన్‌డిఎ ప్రభుత్వ విధానాలు ప్రత్యేకించి ఆర్థిక రంగాన చేపడుతున్న చర్యలు దేశ ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నాయి. కార్పొరేట్ మిత్రులకు దోచిపెట్టే విధానాలతో దేశ ప్రజల కొనుగోలు శక్తి క్రమేపీ క్షీణిస్తూ మొత్తం ఆర్థిక వ్యవస్థ కునారిల్లుతోంది. ఇటీవల కాలంలో స్టాక్‌మార్కెట్లు నేలచూపులు చూస్తున్నాయి. ద్రవ్యోల్బణం రంకెలేస్తోంది. నిత్యావసరాల ధరలు పెరిగిపోతున్నాయి. అంతిమంగా సామాన్య ప్రజానీకం భారాల మోతతో నానా అవస్థలు పడుతుంటే బిజెపికి సన్నిహితులైన క్రోనీ పెట్టుబడిదారులు కోట్లకుకోట్లు పడగలెత్తుతున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు విప్లవాత్మకమైనవని ఆయన మద్దతుదారులు కీర్తిస్తూ ఉంటారు. కానీ అవి నిరాశాజనకమైన ఫలితాలనే అందించాయి. దేశంలో నిరుద్యోగిత రేటు 8.1 శాతానికి పెరిగింది. ముఖ్యంగా యువతలో నిరుద్యోగం చాలా భయానకంగా ఉంది. పెద్దల్లో నిరుద్యోగిత రేటుతో పోల్చిస్తే యువతలో పది శాతం అధికంగా ఉంది. మన దేశంలోని కార్మికుల్లో సుమారు సగం మందికి వ్యవసాయ రంగమే ఉపాధి కల్పిస్తోంది. అయితే ఈ రంగంలో ఉత్పాదకత తక్కువగా ఉంటోంది. స్థిరమైన ఉద్యోగాల కల్పనలో ప్రభుత్వ వైఫల్యాన్ని ఇది వేలెత్తి చూపుతోంది. నెల నెలా జీతాలు పొందే ఉద్యోగుల వాస్తవ వేతనాలు తగ్గుతుండగా కార్పొరేట్ లాభాలు కొండలా పెరిగిపోతున్నాయి.

తొందరపాటు నిర్ణయాలతో చేటు

ప్రజలకు ఆకస్మిక షాక్‌లు ఇవ్వడమంటే మోడీకి ఎంతో ఇష్టం. 2016లో పెద్ద నోట్ల రద్దు ఈ కోవలోనిదే. అయితే ఇలాంటి ఉదంతాలన్నీ ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా నష్టపరిచాయి. పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ అమలు వంటి నిర్ణయాల వెనుక ప్రణాళికలను సరిగా రూపొందించకపోవడం, అమలులో తొందరపాటు స్పష్టంగా కన్పించాయి. ఈ చర్యలతో చిరు వ్యాపారులు, ఉద్యోగులు, అనధికార కార్మికులు బాగా ఇబ్బందులు పడ్డారు. రిజర్వ్‌బ్యాంక్ నిర్దేశించిన మధ్యకాలిక లక్ష్యం నాలుగు శాతం కంటే వినియోగ ద్రవ్యోల్బణం ఎక్కువగా ఉంది. అమెరికా డాలరుతో పోలిస్తే రూపాయి విలువ రికార్డు స్థాయిలో తగ్గిపోయింది. విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు భారతీయ మార్కెట్ నుండి రికార్డు సంఖ్యలో పెట్టుబడులను ఉపసంహరించుకున్నారు. ఇంత జరుగుతున్నా మోడీ ప్రభుత్వం ఆర్థిక రుగ్మతలకు మూల కారణాలను కనుగొని వాటిని పరిష్కరించాల్సింది పోయి ప్రతీకారాత్మక చర్యల పైనే దృష్టిని కొనసాగిస్తోంది.

హామీల అమలు ఎక్కడ?

ఎన్నికల ప్రచార సమయాల్లో మోడీ ఇచ్చిన హామీలకు లెక్కే లేదు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిలో అమలు చేయనివే ఎక్కువగా ఉన్నాయి. దీంతో భారతీయులు నిరాశానిస్పృహలకు గురయ్యారు. 2022 నాటికి 100 స్మార్ట్‌సిటీలను నిర్మిస్తామని ఇచ్చిన హామీ అమలు నత్తనడక నడుస్తోంది. స్మార్ట్‌సిటీల నిర్మాణం ఇంకా ప్రణాళికల దశనే దాటలేదు. బడ్జెట్ కేటాయింపులు కూడా అరకొరగానే ఉన్నాయి. లేఔట్లు కూడా పూర్తి కాలేదు. ఇక 2019 నాటికి బులెట్ రైలు ప్రాజెక్ట్ కార్యరూపం దాలుస్తుందని అనుకున్నప్పటికీ అది పలు దఫాలుగా ఆలస్యమవుతూ వస్తోంది. దేశ ప్రజలందరికీ 2022 నాటికి నిరంతర విద్యుత్ అందిస్తామని ఇచ్చిన హామీ కూడా నెరవేరలేదు. అనేక ప్రాంతాలలో అధిక లోడ్ కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయాలు ఏర్పడుతున్నాయి. గంగానదిని ప్రక్షాళన చేసే పని మాత్రం కొంత పురోగతి సాధించింది. అయితే ఇటీవల జరిగిన కుంభమేళా సందర్భంగా గంగానది నీటి నాణ్యతపై కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు చెప్పిన పెదవి విరుపు మాటలు ప్రభుత్వ వాదనకు బలం చేకూర్చేలా లేవు. వీటన్నింటినీ గమనిస్తే మనకు అర్థమవుతున్నది ఏమంటే హామీల అమలు, సమస్యల పరిష్కారంపై శ్రద్ధ పెట్టకుండా కేవలం ప్రచార ఆర్భాటాలకు, నిత్యం వార్తల్లోని వ్యక్తిగా నిలవడానికే మోడీ ప్రాధాన్యత ఇస్తున్నారు. హామీలను నెరవేర్చే సామర్థ్యం మోడీకి ఉన్నదా అని చాలా మంది ప్రజలు ఇప్పుడు సందేహిస్తున్న పరిస్థితి కన్పిస్తోంది.

అంతరిస్తున్న ప్రజాస్వామిక విలువలు

సామాజిక, రాజకీయ అంశాలలో మోడీ పాలనను గమనిస్తే దేశంలో ప్రజాస్వామిక విలువలు అంతరించిపోతున్నాయని స్పష్టమవుతోంది. విమర్శకుల నోరు మూయించడానికి దేశద్రోహ చట్టాలను ప్రయోగించడం ఎక్కువైంది. 2010 నుండి ఈ తరహా కేసుల్లో చిక్కుకున్న 11 వేల మందిలో 65 శాతం మందిపై మోడీ ప్రభుత్వం ఏర్పడిన 2014 తర్వాతే అభియోగాలు నమోదు చేశారు. అసమ్మతికి కళ్లెం వేయడంతో ప్రభుత్వ చర్యలపై పార్లమెంటరీ పరిశీలన తగ్గిపోయింది. బిల్లులు పెద్దగా చర్చ లేకుండానే ఆమోదం పొందుతున్నాయి. అంతర్జాతీయంగా మన ఖ్యాతి మసకబారుతోంది. మైనారిటీలపై జరుగుతున్న దాడులు, మానవ హక్కుల సమస్యల విషయంలో మిత్ర దేశాల నుండి కూడా విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తోంది. పౌరసత్వ సవరణ చట్టం, కాశ్మీర్‌కు ప్రత్యేక హోదా రద్దు వివాదాస్పదమయ్యాయి. మైనారిటీల హక్కుల విషయంలో ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరికి ఇవి అద్దం పడుతున్నాయి.

హిందూత్వ అజెండాయే శరణ్యం

దేశంలో మోడీకి ప్రజాదరణ క్రమేపీ తగ్గిపోతోంది. 2024లో పార్లమెంటరీ మెజారిటీకి బీజేపీ ఆమడ దూరంలో నిలవడమే దీనికి తార్కాణం. దీంతో ఆ పార్టీ మళ్లీ హిందూత్వ వాదాన్ని విస్తృతంగా ముందుకు తెస్తోంది. అయితే ఇది వ్యవస్థాగత వివక్ష, మత అసహనానికి దారి తీస్తోంది. ముస్లింలకు వ్యతిరేకంగా విద్వేష ప్రసంగాలు చేయడం, హింస వంటివి నిత్యకృత్యమయ్యాయి. ముస్లింల ఇళ్లను బుల్డోజర్లతో నేలమట్టం చేస్తున్నారు. గో రక్షణ పేరుతో ముస్లిం మైనారిటీలపై దాడులు చేస్తూ హతమారుస్తున్నారు. మోడీ ప్రభుత్వం భారతదేశాన్ని మత ప్రాతిపదికన ఎలా విభజిస్తోందో దీనిని బట్టి అర్థమవుతోంది. దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక, రాజకీయ, దౌత్యపరమైన సవాళ్లను పరిష్కరించడంలో విఫలమవుతున్న మోడీ ప్రభుత్వం ఇప్పుడు పూర్తిగా హిందూత్వపై ఆధారపడుతోంది. ఇలాంటి కీలక తరుణంలో 140 కోట్ల మంది భారతీయుల భవిష్యత్తు ఇప్పుడు అగమ్యగోచరంగా మారింది.

అది జాతీయ కాషాయ విధానం!

- ఎన్‌ఇపిపై స్టాలిన్ విమర్శ

చెన్నై : జాతీయ విద్యా విధానం (ఎన్‌ఇపి), హిందీ భాషను అభివృద్ధిపరచడానికి ఉద్దేశించిన జాతీయ కాషాయ విధానమని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ బుధవారం విమర్శించారు. ప్రతిపాదిత పునర్విభజన ప్రక్రియతో ఉత్తరాది రాష్ట్రాల్లో విజయం సాధించడం ద్వారా అధికారంలో కొనసాగడానికి బిజెపి ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఇక్కడ ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి, తమ ప్రభావం, ప్రాబల్యం వున్న రాష్ట్రాల్లో ఎంపిల సంఖ్యను పెంచుకోవడానికి, తద్వారా తమ పార్టీని అభివృద్ధిపరుచుకోవడానికి బిజెపి చూస్తోందని అన్నారు. డిఎంకె దాన్ని నిరోధిస్తుందని స్పష్టం చేశారు. నూతన విద్యా విధానం వల్ల తమిళనాడు విద్యా రంగంలో పురోగతి అంతా పూర్తిగా నాశనమవుతుందని స్టాలిన్ పేర్కొన్నారు. కేంద్రం విధానాలను, వైఖరిని ఖండిస్తూ ఏర్పాటు చేసిన పార్టీ ర్యాలీలో ఆయన ప్రసంగించారు. సామాజిక న్యాయమైన రిజర్వేషన్లను ఎన్‌ఇపి అంగీకరించదన్నారు. వృత్తి విద్య పేరుతో కుల ప్రాతిపదిక విద్యను ప్రవేశపెట్టేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని విమర్శించారు.

పెరియార్ ఆరాధ్యనీయుడు

- నిర్మలా సీతారామన్ వ్యాఖ్యలను ఖండించిన విజయ్

చెన్నై : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తమపై విమర్శలను కప్పిపుచ్చుకోవడానికి ఇప్పటికి కూడా పెరియార్ రామస్వామి పేరును వాడుకుంటోందంటే తమిళనాడులో ఆయన్ను ఇప్పటికీ ఎంతగా ఆరాధిస్తున్నారో.. ఆయనతో ఎంతగా అనుబంధం కలిగివున్నారో వెల్లడిస్తుందని ప్రముఖ నటుడు, తమిళగ వెట్రి కజగం (టివికె) అధ్యక్షులు విజయ్ పేర్కొన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేసిన ప్రసంగాన్ని ప్రస్తావిస్తూ విజయ్ ఎక్స్‌లో ఈ మేరకు పోస్టు చేశారు. తమిళం ఒక అనాగరిక భాష అని పెరియార్ చెప్పినట్లుగా ఆర్థిక మంత్రి పేర్కొన్నట్లు కథనాలు వచ్చాయి. ఇదే విషయాన్ని విజయ్ ప్రస్తావిస్తూ 'ఈ విషయంపై నిజంగా మంత్రి ఆందోళన చెందుతున్నారా..? అని ఆయన ప్రశ్నించారు. తమిళంపై అంత మమకారం నిజంగా ఆమెకు ఉంటే తమిళనాడుపై త్రిభాషా విధానాన్ని రుద్దడాన్ని ఎందుకు ఆపలేకపోతున్నారు..?' అని విజయ్ ప్రశ్నించారు. తన వరకూ.. వితంతు పునర్వివాహాలకు మద్దతు ఇవ్వడం, బాల్య వివాహాలు, కుల ఆధారిత అణచివేతలను వ్యతిరేకించడం.. వంటి అనేక కారణాలతో తమిళనాడులో పెరియార్‌ను ఆరాధిస్తున్నారని విజయ్ తెలిపారు.

చారిత్రిక క్యాథలిక్ చర్చి ట్రస్టీగా తొలిసారి మహిళ నియామకం

అలప్పుజా : ప్రగతిశీల, అభ్యుదయ భావాలకు నిలయమైన కేరళలో మరో ఘటన చోటు చేసుకుంది. రాష్ట్రంలోని 165 ఏళ్ల చరిత్ర కలిగిన క్యాథలిక్ చర్చిలో ట్రస్టీగా తొలిసారి ఒక మహిళను నియమించారు. సాధారణంగా చర్చిలో ఈ ట్రస్టీ బాధ్యతలను పురుషులే నిర్వహించడం ఇప్పటి వరకూ అనవాయితీగా వస్తోంది. దీనికి భిన్నంగా అలప్పుజా పట్టణ శివారుల్లో ఉన్న అవర్ లేడీ ఆఫ్ అజంప్షన్ చర్చి ట్రస్టీగా 39 ఏళ్ల సుజా అనిల్‌ను నియమించారు. దీంతో ఈ వారం ప్రారంభంలో జరిగిన కార్యక్రమంలో మరో ఇద్దరు పురుష ట్రస్టీలతో పాటు సుజా అనిల్ కూడా బాధ్యతలు స్వీకరించారు. కేరళలోని క్యాథలిక్ చర్చిల్లో ట్రస్టీగా ఒక మహిళను నియమించడం ఇదే మొదటిసారని ఫాదర్ జేవియర్ చెప్పారు. ట్రస్టీగా ఒక మహిళా నియామకాన్ని పరిగణించాలని పారిస్ పాస్టోరల్ కౌన్సిల్‌ను ఫాదర్ జేవియర్ గతంలో కోరారు. దీనికి అనుగుణంగా కొన్ని వారాల క్రితం కౌన్సిల్ చేసిన సిఫార్సుకు కొచ్చిన్ డియోసెస్ ఆమోదం తెలిపింది.

అదానీ ప్రాజెక్టుతో సరిహద్దు భద్రతకు ముప్పు

- లోక్‌సభలో నిరసన

ప్రజాశక్తి - న్యూఢిల్లీ బ్యూరో

భారత్-పాకిస్తాన్ సరిహద్దులో భద్రతా ఏర్పాట్లను దెబ్బతీసేలా అదానీ గ్రూప్ ఇంధన ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపడంపై లోక్‌సభలో తీవ్ర నిరసన వ్యక్తమైంది. సరిహద్దుకు కేవలం ఒక కిలోమీటరు దూరంలోనే ఇంధన ప్రాజెక్టుకు అనుమతించడం జాతీయ భద్రతకు ముప్పు కలిగిస్తుందని ప్రతిపక్ష సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ సరిహద్దుకు 10 కిలోమీటర్ల వెలుపల మాత్రమే పెద్ద ప్రాజెక్టులకు అనుమతి ఉంటుందని భద్రతా ప్రమాణాలు పేర్కొంటున్నాయని, అయితే, ఈ నిబంధనను ఉల్లంఘించి గుజరాత్‌లోని రాన్ ఆఫ్ కచ్‌లో అదానీ గ్రూప్ ఇంధన ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వడం మర్మమేంటని ప్రతిపక్ష సభ్యులు ప్రశ్నించారు. దీనిపై కేంద్ర ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ఇచ్చిన వివరణ సంతృప్తికరంగా లేకపోవడంతో ప్రతిపక్షం సభ నుండి వాకౌట్ చేసింది. వ్యూహాత్మక ప్రాంతంలో అదానీ గ్రూప్ సౌరశక్తి ప్రాజెక్టుకు ఆమోదం తెలుపుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పెద్ద వివాదంగా మారింది. ప్రారంభంలో ఈ ప్రాజెక్టును సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సెకి)కి అప్పగించాలనేది ప్రణాళిక. అయితే, ప్రభుత్వం తరువాత ఈ ప్రాజెక్టును అదానీ గ్రూప్‌కు అప్పగించాలని నిర్ణయించింది. దీనికోసం, జాతీయ భద్రతా ప్రోటోకాల్‌లో కూడా పెద్ద మార్పులు చేసింది. సరిహద్దు నుండి ఒక కిలోమీటరు దూరంలో టర్బైన్లను, రెండు కిలోమీటర్ల దూరంలో సౌర ఫలకాలను ఏర్పాటు చేయడానికి అనుమతి ఇచ్చింది. ఎప్పుడూ జాతీయ భద్రత గురించి మాట్లాడే బిజెపి, కేంద్ర ప్రభుత్వం సరిహద్దుకు సమీపంలో ఉన్న ప్రాంతాన్ని ప్రైవేట్ కంపెనీకి అప్పగించడం వారి ద్వంద్వ ప్రమాణాలకు నిదర్శనమని ప్రతిపక్ష సభ్యులు విమర్శించారు.

30 రోజుల కాల్పుల విరమణ!

- రష్యాతో తక్షణమే చర్చలు
- జెద్దా సమావేశంలో అమెరికా ప్రతిపాదనకు ఉక్రెయిన్ అంగీకారం



జెద్దాలో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో పాల్గొన్న అమెరికా, ఉక్రెయిన్ ప్రతినిధులు

జెద్దా : రష్యాతో తక్షణమే చర్చలు జరిపేందుకు, అలాగే 30 రోజుల పాటు కాల్పుల విరమణకు అమెరికా చేసిన ప్రతిపాదనకు ఉక్రెయిన్ అంగీకరించింది. జెద్దాలో మంగళవారం ఉక్రెయిన్, అమెరికా మధ్య జరిగిన చర్చల్లో ఈ మేరకు అంగీకారం కుదిరింది. వైట్‌హౌస్‌లో ట్రంప్, జెలెన్‌స్కీ ఘర్షణ పడిన అనంతరం జరిగిన మొట్టమొదటి ఈ ఉన్నత స్థాయి సమావేశంలో కీవ్‌కు మిలటరీ సాయాన్ని పునరుద్ధరించేందుకు అమెరికా అంగీకారం తెలిపింది. సాధ్యమైనంత త్వరలో ఉక్రెయిన్ ఖనిజాలపై కూడా ఒప్పందం కుదుర్చుకుందామని వారు భావించారు. ఈ మేరకు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. తాము చేసిన ప్రతిపాదనకు ఉక్రెయిన్ అంగీకరించిందని, ఈ విషయాన్ని రష్యాకు కూడా తెలియచేస్తామని, వారు కూడా శాంతి స్థాపనకు అంగీకరిస్తారని భావిస్తున్నామని అమెరికా విదేశాంగ మంత్రి మార్క్ రూబియో చెప్పారు. అమెరికా ప్రతిపాదనను వెంటనే అమల్లోకి తీసుకురావడానికి ఉక్రెయిన్ సంసిద్ధతను వ్యక్తం చేసిందని ఆ ప్రకటన పేర్కొంది. కాల్పుల విరమణ అనేది రష్యా సమాఖ్య ఆమోదానికి, అమలుకు లోబడి వుంటుందని ప్రకటన పేర్కొంది. రష్యా స్పందనే ఇప్పుడు కీలకమని పేర్కొంది. జాతీయ భద్రతా సలహాదారు మైక్ వాల్ట్జ్ మాట్లాడుతూ, ఈ ప్రతిపాదనపై రష్యాతో తాను మాట్లాడనున్నట్లు చెప్పారు. యుద్ధాన్ని ఎలా ముగించాలన్నదే ఇప్పుడు ప్రశ్న అని ఆయన వ్యాఖ్యానించారు. శాంతి నెలకొల్పేందుకు చేయగలిగినదంతా చేయడానికి తాము సిద్ధంగా వున్నామని ఉక్రెయిన్ అధ్యక్షుడి చీఫ్ ఆఫ్ స్టాఫ్ ఆండ్రీ యార్మార్క్, మంగళవారం సమావేశానికి ముందు విలేకర్లతో వ్యాఖ్యానించారు.

జెద్దాలో చర్చలు జరగడానికి ముందు రోజు డ్రోన్‌లతో కీవ్ విరుచుకుపడడాన్ని ప్రస్తావిస్తూ, ఈ దాడుల వల్ల శాంతిచర్చలు పట్టాలు తప్పాయని భావిస్తున్నారా అని ప్రశ్నించగా, అసలు చర్చలే ఇంకా ప్రారంభం కాలేదు, కాబట్టి పట్టాలు తప్పడమనే ప్రశ్నే లేదని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్ర పెస్కోవ్ వ్యాఖ్యానించారు. ప్రతిపాదిత పాక్షిక కాల్పుల విరమణపై రష్యా వైఖరి గురించి వ్యాఖ్యానించడానికి కూడా ఆయన తిరస్కరించారు. ఈ సమయంలోనే వాటి గురించి మాట్లాడడం సాధ్యం కాదన్నారు. శాంతిని నెలకొల్పేందుకు ఉక్రెయిన్ ఏ మేరకు సిద్ధంగా వుందో అమెరికా చెప్పిన తర్వాతే తెలుస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. అమెరికా, ఉక్రెయిన్ రూపొందించిన ఈ ప్రతిపాదనకు రష్యా కూడా సమ్మతిస్తుందని ఆశిస్తున్నట్లు ట్రంప్ మంగళవారం పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మొత్తంగా కాల్పుల విరమణ జరగగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఛత్తీస్‌గఢ్‌లో చేతులు మారిన రూ.350 కోట్లు

- సిబిఐ దర్యాప్తునకు ప్రతిపక్షాల డిమాండ్

రాయ్‌పూర్ : కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న భారత్‌మాల రోడ్డు ప్రాజెక్టుల్లో భారీ అవినీతి చోటుచేసుకున్నట్లు ఛత్తీస్‌గఢ్‌లో తీవ్ర దుమారం చెలరేగుతోంది. రాష్ట్రంలో చేపట్టిన ఈ ప్రాజెక్టుల్లో సేకరించిన భూములకు గాను రైతులకు అందజేసే పరిహార నిధుల్లో రూ.350 కోట్ల మేర గోల్‌మాల్ జరిగినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ కుంభకోణంపై కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ)తో దర్యాప్తునకు ఆదేశించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. భారత్‌మాల కింద ప్రాజెక్టులకు ఛత్తీస్‌గఢ్‌లో భూములిచ్చిన రైతుల కు నష్టపరిహారంగా చెల్లించిన నిధుల్లో రూ.350 కోట్ల మేరకు నిధులు దుర్వినియోగమయ్యాయని రాష్ట్ర ప్రతిపక్ష నేత చరణ్‌దాస్ మహంత్ తెలిపారు. దీనిపై సిబిఐతో దర్యాప్తు జరిపించాలని ఆయన బుధవారం అసెంబ్లీలో డిమాండ్ చేశారు. ఇందుకు బాధ్యులైన అధికారులు క్రిమినల్ అభియోగాలు ఎదుర్కోనాలని డిమాండ్ చేశారు.

డీలిమిటేషన్‌పై పోరుకు కర్ణాటక ప్రభుత్వ మద్దతు

బెంగళూరు : దక్షిణాది రాష్ట్రాలకు నష్టం వాటిల్లే రీతిలో జరగనున్న పునర్విభజన ప్రక్రియ (డీలిమిటేషన్) అంశాన్ని వ్యతిరేకిస్తూ తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ చేస్తున్న పోరాటానికి కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతు తెలియచేసింది. అయితే దీనిపై 22న స్టాలిన్ ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరవుతున్నారా లేదా అనేది వెల్లడించలేదు. బుధవారం తనను కలిసిన తమిళనాడు అటవీ శాఖ మంత్రి, రాజ్య సభ సభ్యుడు ఎం.ఎం.అబ్దుల్లాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఈ విషయం తెలియ చేశారు. ఈ అంశంపై చేసే నిరసనలు, ఆందోళనలకు సిద్ధరామయ్య మద్దతు కావాలని తమిళనాడు ప్రతినిధి బృందం కోరింది. ప్రతినిధి బృందం సిద్ధరామయ్యను కలవడానికి ముందుగానే స్టాలిన్, సిద్ధరామయ్యకు ఫోన్ చేసి ఈ విషయాన్ని చర్చించారు. కర్ణాటక ప్రయోజనాలను దెబ్బ తీసే లేదా రాజ్యాంగంలో పొందుపరిచిన సమాఖ్య సిద్ధాంతాలకు విఘాతం కలిగించేందుకు కేంద్రం చేపట్టే ఏ ప్రయత్నాలనైనా ఖండించి తీరుతామని ముఖ్యమంత్రి కార్యాలయం పేర్కొంది.

కాశినాయన అన్నదాన సత్రాలు ధ్వంసం

(మొదటి పేజీ తరువాయి)

పవన్‌కల్యాణ్‌ను కోరినట్లు సమాచారం. అయినా, అటవీ అధికారులు విధ్వంసానికి దిగడంతో ప్రభుత్వం నుండి వచ్చిన ఆదేశాలతోనే ఈ చర్యకు పాల్పడి ఉంటారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ఎన్‌డిఎ హయాంలో హిందూ సంస్కృతి నాశనం : విజయశంకర స్వామీజీ

కేంద్ర, రాష్ట్రంలోని ఎన్‌డిఎ, టిడిపి కూటమి ప్రభుత్వాలు హిందూ ధర్మం పేరుతో హిందువులను రాజకీయంగా వాడుకుని హిందువుల సంస్కృతి, సంప్రదాయాలను నాశనం చేస్తున్నాయని అన్నమయ్య కళాపీఠానికి చెందిన విజయశంకరస్వామీజీ అన్నారు. కూల్చివేతలు జరిగిన ప్రాంతాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ 1967 చట్టం నోటీసుల జారీ పేరుతో ఫారెస్ట్ అధికారులు వసతి సదుపాయాలను ధ్వంసం చేస్తుంటే హిందూ ప్రతినిధులమని చెప్పుకునే నాయకులు, హిందూ సంస్థలు ఏమిచేస్తున్నాయని ప్రశ్నించారు.

కాశినాయన క్షేత్రంలో ఇప్పటి వరకు ఎనిమిది కట్టడాలను కూల్చివేశారని తెలిపారు. కూల్చివేతలకు నిరసనగా ఈ నెల 17న అన్నమయ్య కళాక్షేత్రం, జయభారత్ సంస్థ ఆధ్వర్యంలో కడప కలెక్టరేట్ ఎదుట నిరసనకు ఆయనకు పిలుపునిచ్చాం. అటవీ శాఖ పరిధిలోని 30 ఎకరాలను, కట్టడాలను, స్థలాన్ని కాశినాయన ట్రస్టుకు కేటాయించాలని డిమాండ్ చేశారు. కాశినాయనలోని సదుపాయాల కూల్చివేతలతోపాటు తిరుమలలోని వరాహస్వామి ఆలయ సమీపంలోని తాళ్లపాక అన్నమాచార్యుల గృహాన్ని, అన్నమయ్య, హనుమంతుని విగ్రహాలను కూల్చేయడాన్ని ఏమనుకోవాలో తెలియడం లేదన్నారు

కూల్చివేతకు పాల్పడినవారిపై చర్యలు : లోకేష్

ఈ చర్య దుమారం రేపడంతో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జోక్యం చేసుకుని అన్నదాన సత్రాన్ని కూల్చివేసిన అటవీశాఖ అధికారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. వీలైనంత త్వరగా తన సొంత నిధులతో అదేచోట సత్రం పునర్నిర్మిస్తామని తెలిపారు. తన పిఎను కూడా సంఘటన స్థలానికి పంపారు.

ఫారెస్ట్ భూములు బదలాయించాలి

జి.చంద్రశేఖర్, సిపిఎం, జిల్లా కార్యదర్శి. కడప.

ఫారెస్ట్ భూములకు సరిపడా రెవెన్యూ భూములు కేటాయించాలి. 1800 సంవత్సరలో బ్రిటీష్ హయాంలోని రెవెన్యూ రికార్డుల్లో నరసింహస్వామి ఆలయంగా ఉంది. ఇటువంటి ప్రశాంత ప్రదేశంలో కాశినాయన అనే సాధువు తపస్సు చేసుకునేవారు. ఇటువంటి ప్రదేశంలోని భూములు కేంద్రప్రభుత్వ పరిధిలోని టైగర్‌జోన్, వైల్డ్‌లైఫ్ శాంక్చురీ పరిధిలోకి వెళ్లిన భూములను కాశినాయన ట్రస్టుకు అప్ప గించాలి. తాజాగా కూల్చిన ఆశ్రమ వసతి సదుపాయాలను పునర్నిర్మించాలి.

భవనాలు కూల్చడం బాధాకరం : బిసివై

కాశినాయన క్షేత్రంలో భవనాలు కూల్చడం బాధాకరమని బిసివై పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు. బుధవారం ఆయన ఈ క్షేత్రాన్ని సందర్శించి అక్కడ కులదొచ్చినటువంటి కొన్ని భవనాలను పరిశీలించారు అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూల్చివేతల వెనుక అధికార పార్టీ నాయకుల హస్తం ఉందని, దీనికి పూర్తి బాధ్యత వారే వహించాలని అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సహజ ధర్మం అని తిరుగుతూ హిందూ ధర్మాన్ని మోసం చేస్తున్నారని విమర్శించారు.

డేంజర్ జోన్‌గా మారిన ప్రమాదస్థలం

- మల్లెల తీర్థం, నల్లవాగు నుంచి నీటి ఊట
- సహాయక చర్యల్లో హైడ్రాలిక్ పవర్డ్ రోబో

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఎస్‌ఎల్‌బిసి సొరంగంలో ప్రమాద స్థలం డేంజర్ జోన్‌గా మారింది. మల్లెల తీర్థం, మల్లెవాగు, నల్ల కాలువ నుంచి నీటి ఊట అధికమై పనులకు ఆటంకం కలిగిస్తోంది. విద్యుత్‌కు అంతరాయం ఏర్పడిన సొరంగం చెరువును తలపిస్తోంది. ఉబికి వస్తున్న నీటితో పాటు పై కప్పు నెర్రెలు బారి కూలే అవకాశాలు ఉన్నాయని అధికారులు, కార్మికులు చెబుతున్నారు. టిబిఎం చివర పైభాగాన రిబిలిమెంట్ చేయకపోవడంతో జల్లెడ తూట్ల మాదిరిగా నీరు కురుస్తోంది. నీటితోపాటు రాళ్లు, మట్టి పడుతుండడంతో రెస్క్యూ, టీంకు సహాయక చర్యలు ఆటంకంగా మారాయి. సహాయక చర్యలను వేగవంతం చేసేందుకు అన్వీ రోబోటిక్స్ సంస్థకు చెందిన అటానమస్ హైడ్రాలిక్ పవర్డ్ రోబోను బుధవారం ప్రమాద ప్రదేశానికి తీసుకెళ్లారు. రోబో ద్వారా టన్నెల్ లోపల ఉన్న శిథిలాలను తొలగించడం, భూమిని తవ్వడం, వంటి సహాయక చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. టన్నెల్‌లో సహాయక చర్యలను వేగంగా పూర్తి చేయడానికి ఎదురవుతున్న అడ్డంకులను అధిగమించేందుకు, సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లడానికి రోబోలు ఉపయోగిస్తున్నట్టు అధికారులు తెలిపారు. టన్నెల్ లోపల ఉన్న శిథిలాలు, మట్టి కుప్పలు, తేమ, ఆక్సిజన్ సమస్యలు వంటి అడ్డంకులను దృష్టిలో పెట్టుకొని, రోబోలను రంగంలోకి దించినట్టు చెప్పారు. అటానమస్ హైడ్రాలిక్ పవర్డ్ రోబో ద్వారా 40హెచ్‌పి పంపు సహాయంతో బురదను బయటికి పంపనున్నారు. ఈ రోబో గంటకు 5000 క్యూబిక్ మీటర్ల మట్టిని తొలగించే సామర్థ్యం కలిగి ఉందని తెలిపారు. ప్రస్తుతం సహాయక చర్యల్లో 12 కేంద్ర, రాష్ట్ర సంస్థలకు చెందిన బృందాలు పనిచేస్తున్నాయి.

'మహాత్మా గాంధీ హత్య'పై పాఠ్యాంశం అవసరం లేదు ! : ధర్మేంద్ర ప్రధాన్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

జాతిపిత మహాత్మా గాంధీ హత్యపై పాఠ్యాంశం అవసరం లేదని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. గాంధీ ఎలా చనిపోయారో దేశంలోని ప్రతి ఒక్కరికీ తెలుసునని, దానిని మళ్లీ మళ్లీ బోధించాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. గాంధీజీ ఎలా హత్యకు గురయ్యారో అందరికీ తెలుసు అని, దాన్ని మళ్ళీ ఒక సబ్జెక్ట్‌గా చేయడం సరైనదేనా?' అని ఆయన ప్రశ్నించారు. రాజ్యసభలో అడిగిన ఒక ప్రశ్నకు బదులిస్తూ ఆయన ఈ విషయం చెప్పారు. ఈ అంశాన్ని సిలబస్ నుండి మినహాయించడాన్ని కూడా మంత్రి సమర్థించుకున్నారు. పాలక ప్రభుత్వానికి విరుద్ధమైన అంశాలేవీ సిలబస్‌లో ఉండదని ఆయన చెప్పారు.

హిందీని రుద్దడం లేదట !

హిందీ భాషపైనా కేంద్ర విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కేంద్రం తీరును సమర్థించుకున్నారు. హిందీ భాషను రుద్దడానికి కేంద్ర ప్రభుత్వం ఎప్పటికీ ప్రయత్నించదని చెప్పుకొచ్చారు. భాషా వైవిధ్యాన్ని తిరస్కరించే వారే హిందీని రుద్దుతున్నట్లు భావిస్తున్నారని పేర్కొన్నారు. 22 షెడ్యూలు భాషలను కేంద్రం సమానంగా చూస్తుందన్నారు. ఈ అంశంపై జరిగిన చర్చలో సిపిఎం ఎంపి జాన్ బ్రిట్టాస్ కూడా పాల్గొన్నారు. విద్యా రంగంతో సహా అన్ని రంగాల్లోనూ కేంద్ర ప్రభుత్వం మితిమీరిన కేంద్రీకరణకు ప్రయత్నిస్తోందని తప్పుబట్టారు. సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీసే ఇటువంటి చర్యలను విరమించుకోవాలని కోరారు. రాష్ట్రాల హక్కులను గౌరవించాల్సిందేనని డిమాండ్ చేశారు.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate

భారతినగర్-II బ్రాంచ్ (13749)
భారతినగర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్.
ఫోన్: 0866-2546744, 7382604434

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
1. **శ్రీ ముత్తంశెట్టి కృష్ణారావు,** డోర్ నెం. 54-15-14, ఎన్ హెచ్-16, సర్వీస్ రోడ్డు, భారతినగర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520008.
2. **శ్రీమతి ముత్తంశెట్టి విజయ నిర్మల,** డి.నెం. 8-2-293/82/NL, ప్లాట్ నెం. 238, రోడ్డు నెం.10సి, న్యూ MLA & MP కాలనీ, జూబ్లీ హిల్స్ హైదరాబాద్-500033, తెలంగాణ.
3. **శ్రీమతి ముత్తంశెట్టి విజయ నిర్మల,** డోర్ నెం. 54-15-14, ఎన్ హెచ్-16 సర్వీస్ రోడ్డు, భారతినగర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520008.
4. **శ్రీ ముత్తంశెట్టి కృష్ణారావు,** డి.నెం. 8-2-293/82/NL, ప్లాట్ నెం. 238, రోడ్డు నెం.10సి, న్యూ MLA & MP కాలనీ, జూబ్లీ హిల్స్ హైదరాబాద్-500033, తెలంగాణ.

హామీదారు: శ్రీ జొన్నాదుల శ్రీనివాసరావు, తండ్రి: కనకయ్య, డోర్ నెం. 20-3/2-1C, రామాలయం వీధి, ఆయోధ్యనగర్, విజయవాడ.

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, భారతినగర్-II బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీతలు: శ్రీ ముత్తంశెట్టి కృష్ణారావు, శ్రీమతి ముత్తంశెట్టి విజయ నిర్మల, హామీదారు: శ్రీ జొన్నాదుల శ్రీనివాసరావు వారి లోను అకౌంట్‌కు సంబంధించిన బకాయి **రూ. 3,84,68,350/- (అక్షరాల మూడు కోట్ల ఎనభై నాలుగు లక్షల అరవై ఎనిమిది వేల మూడు వందల యాభై రూపాయలు)** మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ **కెనరా బ్యాంక్, భారతినగర్-II బ్రాంచ్** యొక్క అధీకృత అధికారి **చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 29.02.2024 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **తేది. 18.05.2024**న మీ సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మక/భౌతిక **స్వాధీనం తీసుకున్నారు** మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును **ఆంధ్రప్రభ** (తెలుగు) & **ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్** (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.19.05.2024న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. **28.02.2025** నాటికి చెల్లించవలిసిన బకాయి **రూ. 4,71,13,194.00/- (అక్షరాల నాలుగు కోట్ల డబ్బై ఒక్క లక్షల పదమూడు వేల నూట తొంభై నాలుగు రూపాయలు)** + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటి. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు. చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 03.03.2025, ప్రదేశం: విజయవాడ **సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్**

Paper Publication
[Substituted Service]
FORM NO.14
{See Regulation 33(2)}

OFFICE OF THE RECOVERY OFFICER-I
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Narayana Bhavanam,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

DEMAND NOTICE

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

RC/125/2017 **21.02.2025**

Indian Overseas Bank, Andhra Loyola College Branch, Vijayawada, Krishna District.
Versus
M/s R K Food Products

To,
(CD-1) M/s R K Food Products, Rep. by its Prop. Sri. J Ravi Kumar, S/o Sri. Rama Murthy, 8-30, Near Jammi Chettu Centre, Prasadampadu, Vijayawada, Krishna District.

1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal Vishakhapatnam in **OA/58/2015** an amount of **Rs. 24,07,698.35 Ps** (Rupees twenty four lakhs seven thousand six hundred ninety eight and thirty five paisa only) along with pendentellite and future interest @ 14% p.a. compounded with monthly rests from the date of application i.e. 21.01.2015 till realization / date of payment and the costs become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **28.04.2025** at **10:30 a.m**. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay :
   (a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
   (b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.
6. Attention is invited to **Rule 16** of the Second Schedule to the Income Tax Act, 1961 which is reproduced below:

16(1) Where a notice has been served on a defaulter under Rule 2, the defaulter or his representative in interest shall not be competent to mortgage, charge, lease or otherwise deal with any property belonging to him except with the permission of the Recovery Officer, nor shall any Civil Court issue any process against such property in execution of a decree for the payment of money.

16(2) Where an attachment has been made under this Schedule, any private transfer or delivery of the property attached or of any interest therein and any payment to the defaulter of any debt, dividend or other moneys contrary to such attachment shall be void as against all claims enforceable under the attachment.

(Given under my hand and the seal of the Tribunal, Visakhapatnam on this day 21st February 2025)

(Avasarala Anil) Recovery Officer
Debts Recovery Tribunal, Visakhapatnam



మీకోసం

గోడలపై ఇంకు లేక పెన్నుతో గీసిన గీతలు పోవాలంటే.. నెయిల్ పాలిష్ రిమూవర్‌ను కొంచెం దూదిపై వేసుకుని మరకలు ఉన్నచోట రుద్దాలి.

జీవన సౌరభం

గమ్యం స్థిరంగా ఉండాలి. మార్గం కచ్చితంగా నిర్ణయించుకోవాలి. ప్రయత్నం రాజీలేని ధోరణిలో సాగాలి. అప్పుడే విజయం మనదవుతుంది.

కాటన్ ఆనకట్ట చూశాం!

హాయ్ ఫ్రెండ్స్,

నా పేరు ఎం.కె.ధన్విన్. 7వ తరగతి చదువుతున్నాను. మా చెల్లి ఎం.శ్రీ వైష్ణవి 6వ తరగతి చదువుతోంది. మా అమ్మ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విశ్వవిద్యాలయంలో పని చేస్తున్నారు. ఇటీవల మా అమ్మ దగ్గర చదువుకున్న స్టూడెంట్ పెళ్లికి మేము ధవళేశ్వరం వెళ్లాం. అక్కడ మేము సర్ ఆర్థర్ కాటన్ ఆనకట్ట, మ్యూజియం సందర్శించాం. ఆ ఆనకట్ట గురించి అమ్మ మాకు ఎన్నో విషయాలు చెప్పింది.

గోదావరి డెల్టా పితామహుడుగా, ఉభయ గోదావరి జిల్లాల ప్రజల మన్ననలు పొందిన వ్యక్తి, విజ్జేశ్వరం ఆనకట్ట నిర్మాణ కర్త సర్ అర్థర్ కాటన్ గొప్పతనం, ఆనకట్ట ఆవశ్యకత గురించి మేము తెలుసుకున్నాం.

ఇప్పటి ఈ గోదావరి డెల్టా ప్రాంతంలో 1845 సంవత్సరం వరకూ అతివృష్టి, అనావృష్టితో ఆకలి చావులు ఎక్కువగా ఉండేవి. అప్పటి జిల్లా బ్రిటిష్ అధికారి ప్రజల కష్టాలను వివరిస్తూ యూకె ప్రభుత్వానికి నివేదిక పంపారు. దానికి స్పందించి బ్రిటిష్ ప్రభుత్వం గోదావరి నదిపై ఆనకట్ట కట్టటానికి అనుకూల, ప్రతికూల పరిస్థితులను అంచనా వేయడానికి ఆర్థర్ కాటన్ అనే ఇంజనీర్‌ని నియమించింది. ఆయన గోదావరి తీర ప్రాంతాన్ని గుర్రంపై పర్యవేక్షించి ధవళేశ్వరం – విజ్జేశ్వరం మధ్య నది వెడల్పుగా ఉండటం గమనించారు. అక్కడ ఉన్న అనేక లంక ప్రాంతాలు, ఇసుక తిప్పల వల్ల నది నీటిని పక్కకు మళ్లించి, ఆనకట్ట నిర్మించవచ్చని భావించారు. అలా 1847లో కాటన్ ఆనకట్టకు శ్రీకారం చుట్టారు. కేవలం ఐదేళ్లలో అంటే 1852 నాటికి నిర్మాణం పూర్తి చేశారు. ఈ క్రమంలో కాటన్‌కి తోడు తొలి తెలుగు ఇంజనీర్ వీరం వీరన్న సహకారం అందించారు. ఆయన చేసిన సేవకు గాను వీరన్నకి బహుదూర్ బిరుదును ప్రదానం చేశారు. గోదావరి జలాలను పొలాలకు తరలించి, సస్యశ్యామలం చేసిన కాటన్ దొరని ఆ ప్రాంత వాసులు రైతు బాంధవుడుగా పిలుచుకుంటారు.

ఈ ఆనకట్ట ఆధునీకరణ 1982లో చేశారు. అప్పుడే ఇక్కడ కాటన్ పేరు మీద మ్యూజియం నిర్మించారు. ఇందులో ఆనకట్ట నిర్మాణానికి ఉపయోగించిన ఇటుకలు, యంత్రాలను సందర్శన కోసం పెట్టారు. అవన్నీ చూస్తుంటే మాకు భలే సంతోషమేసింది. గోదావరి నది పరివాహక అందాలు బాగా ఆకట్టుకున్నాయి. జాలర్ల పడవలు, వలలు, వేట ఆడే విధానం అలా చూస్తూ ఉండిపోయాం.

- ఎం.కె.ధన్విన్, ఎం.శ్రీవైష్ణవి,
7వ తరగతి. 6వ తరగతి.

నేను గీసిన బొమ్మ

బి.దరహాస్,
6వ తరగతి,
శ్లోక కాన్వెంట్,
కుకునూరు,
ఏలూరు జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

సరదాగా సిగరెట్టు... ఆరోగ్యానికి చేటు

పొగ తాగటం ముందు ఆసక్తితోనే ప్రారంభమవుతుంది. చివరికి వ్యసనంగా ఊబిలోకి లాగేసుకుంటుంది. ఉత్సుకత.. ఉబలాటం కొద్దీ ఆకర్షణకు గురైతే అది క్రమంగా అలవాటుగా జీవితాన్నే చిదిమేస్తుంది. సిగరెట్లు, చుట్టలు, బీడీలు... ఇలా ఏవైనా గానీ తాగిన మరుక్షణం నుంచే శరీరంలోని అన్ని అవయవాలపై తీవ్ర ప్రభావాన్ని చూపటం ప్రారంభమవుతుంది. పొగాకు పొగలోని నికొటిన్ వదల్లేని అలవాటుగా మారేలా చేస్తే విష తుల్యాలు, ఊపిరితిత్తులు, గుండె జబ్బుల వంటి దీర్ఘకాల వ్యాధుల దగ్గర నుంచి వివిధ క్యాన్సర్ల వరకూ రక రకాల సమస్యలకు దారితీస్తాయి. మనదేశంలో జబ్బులు, మరణాలకు కారణమవుతున్న అంశాల్లో సిగరెట్ అలవాటు ఒకటి. దీనివల్ల ఏటా 14 లక్షల వరకూ మరణాలు సంభవిస్తున్నాయని అంచనా. 15, అంతకన్నా ఎక్కువ ఏళ్లు పైబడిన వారిలో సుమారు 30 శాతం మంది వరకూ పొగాకు ఉత్పత్తులు వినియోగిస్తున్నారని అంచనా. ప్రపంచవ్యాప్తంగా ఏటేటా 70 లక్షలకు పైగా మరణాలు ఈ తరహా కేసుల్లో సంభవిస్తున్నాయి.



హానికరమని తెలిసినా?

"మద్యపానం..ధూమపానం ఆరోగ్యానికి హానికరం" ఇది అక్షరాల నిజం. సిగరెట్టు ప్యాకెట్లపైనా, ప్రతిరోజూ సినిమా థియేటర్లలో ఇలాంటి ప్రసారాలు చూస్తూనే ఉంటాం..కానీ వాటి అమ్మకాలు తగ్గటం లేదు. ధూమపానం చేసేవాళ్ల వ్యాధుల పాలవ్వటం ఆగటం లేదు. ధూమపానం చేసేవారు అతిత్వరగా మద్యానికి కూడా బానిసవుతారు. ధూమ, మద్యపానానికి అలవాటుపడితే అది జీవితాంతం వెంటాడుతూ ఉంటుంది. ధూమపానం శృతిమించితే క్యాన్సర్‌తోపాటుగా అనేక ఆరోగ్య సమస్యలు పట్టిపీడిస్తాయి. ఒక్కోసారి ప్రాణాపాయ పరిస్థితులకు కూడా దారితీస్తున్నాయి.

అనేక రకాల హాని కారకాలు

సిగరెట్లు, చుట్టలు, బీడీల పొగలోని రసాయనాలు శరీరంలో రక రకాలుగా హాని చేస్తాయి. నికొటిన్ పొగ అలవాటుకు బానిసయ్యేలా చేస్తుంది. రక్త నాళాలు సంకోచించేలా చేస్తుంది. కాళ్లు, చేతులు, ఇతర అవయవాలకు రక్తం, ఆక్సిజన్ సరఫరా తగ్గుతుంది. . కార్బన్ మోనాక్సైడ్ ఊపిరితిత్తుల నుంచి గుండెకు ఆక్సిజన్ అందటం తగ్గుతుంది. క్రమంగా గాలిగొట్టాలూ ఉబ్బుతాయి.

తారు చిమ్నీ లోపల పొగ చూరినట్లుగా ఇది ఊపిరితిత్తుల్లో అంటుకుపోతుంది.

ఫెనాల్స్ గాలిగొట్టాల్లో శుభ్రత తగ్గుతుంది. ఫలితంగా ఇన్ఫెక్షన్ల ముప్పు పెరుగుతుంది.

సూక్ష్మరేణువులు గొంతు, ఊపిరితిత్తులను చికాకు పర్చి దగ్గును ప్రేరేపిస్తాయి. జిగురుద్రవం ఎక్కువగా ఉత్పత్తి అయ్యేలా చేసి ఊపిరితిత్తుల కణజాలాన్ని దెబ్బతీస్తాయి.

ఇవీ ఆరోగ్య సమస్యలు

ఊపిరితిత్తుల వ్యాధులు : ఊపిరితిత్తుల క్యాన్సర్ అనేది ఊపిరితిత్తుల కణజాలంలో అసాధారణ పెరుగుదల. ధూమపానమే దీనికి ప్రధాన కారణం. ధూమపానం ద్వారా 20 నుంచి 30 రెట్లు ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు ప్రధాన కారణం.

క్షయ : ఇది బ్యాక్టీరియా వల్ల వచ్చే అంటువ్యాధి. ఇది ఊపిరితిత్తులు, శరీరంలోని ఇతర భాగాలను కూడా ప్రభావితం చేస్తుంది. సిఒపిడి అనేది ఊపిరితిత్తుల ప్రవాహం వల్ల వచ్చే ఒక సమూహం. ధూమపానమే దీనికి ప్రధాన కారణం.

బ్రాంకైటిస్ : ఊపిరితిత్తుల శ్వాస గొట్టాల వాపు. ఇది తీవ్రమైన లేదా దీర్ఘకాలికంగా ఉండొచ్చు. తీవ్రమైన బ్రాంకైటిస్ సాధారణంగా వైరస్ లేదా బ్యాక్టీరియా వల్ల వస్తుంది. తీవ్రమైన బ్రాంకైటిస్ సాధారణంగా వైరస్ లేదా బ్యాక్టీరియా వల్ల వస్తుంది.

గుండె వ్యాధులు : గుండెపోటు, స్ట్రోక్, ఇతర గుండె జబ్బులను పెంచుతుంది. గుండెపోటు గుండెకు రక్త సరఫరా తగ్గినప్పుడు వచ్చే అత్యవసర పరిస్థితి. ఈ ప్రమాదాన్ని రెండు, మూడు రెట్లు పెంచుతుంది. కొరోనరీ ఆర్టరీ వ్యాధి, గుండె వైఫల్యం, గుండె సంబంధిత క్యాన్సర్, గుండె జబ్బుల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది.

పలు రకాల క్యాన్సర్లు : ఊపిరితిత్తులు, మూత్రపిండ, నోటి, గొంతు, గ్యాస్ట్రిక్, ప్యాంక్రియాస్ క్యాన్సర్లతోపాటుగా ఇతర క్యాన్సర్ల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది.

దంతక్షయం : దంతాల క్షయం, పళ్ల మధ్య రంధ్రాలు, దంతాల పసుపు వంటి దంత సమస్యల ప్రమాదాన్ని పెంచుతుంది. ఇది నోట్లో ఆమ్లాల స్థాయిలను పెంచుతుంది. దంతాల క్షయానికి దారితీస్తుంది. నోట్లో రోగ నిరోధక వ్యవస్థను బలహీనపరుస్తుంది. ఇది నోటి పుండ్లకు దారితీస్తుంది.

ఇన్ఫెక్షన్లు : గర్భవతుల్లో ధూమపానం వల్ల బిడ్డలకు ఆరోగ్య సమస్యలు వస్తాయి. పుట్టుకలో మృతిచెందటం, ఇన్ఫెక్షన్లు వంటి సమస్యలు ఏర్పడొచ్చు. రక్తపోటు పెరుగుతుంది. హృదయ నాళాల్లో అడ్డంకులు ఏర్పడతాయి.

చర్మ సమస్యలు : చరమ్మంపై వయస్సు మార్పులు, మచ్చలు పెరుగుతాయి.

మానసిక ఆరోగ్యం : మానసిక ఆరోగ్యంపైన తీవ్ర ప్రభావం చూపుతుంది. ఒత్తిడి, ఆందోళన, ఆత్మన్యూనతాభావం వంటివి వస్తాయి.

రోగ నిరోధక వ్యవస్థ తగ్గుదల : శరీరంలోని రోగ నిరోధక శక్తిని తగ్గిస్తుంది. తద్వారా అనేక అనారోగ్య సమస్యలు వెంట వెంట వెంటాడుతాయి.

మానేస్తే ఉపయోగాలు...

ధూమపానం మానేస్తే అనేక ప్రయోజనాలున్నాయి.

- హృదయ స్పందన రేటు, రక్తపోటు తగ్గుతుంది
- కార్బన్ మోనాక్సైడ్ స్థాయిల్లో నియంత్రణ
- గుండెజబ్బులు శాతం తగ్గుదల
- క్యాన్సర్ ప్రమాదాలు ఉండవు

పొగ అలవాటు మానాల్సిందే...

సిగరెట్లు, చుట్టలు, బీడీలు కాల్చటం నేరుగా ఊపిరితిత్తులపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయి. పొగలోని విష తుల్యాలు గాలి గొట్టాలను, గాలి గదులను కోలుకోలేనంత దెబ్బతీస్తాయి. ఇది దీర్ఘకాలిక ఊపిరితిత్తి సమస్య 'క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ (సిఒపిడి)కి దారితీస్తుంది. సిఒపిడిలో క్రానిక్ బ్రాంకైటిస్, ఎంఫెసీమా అనే రెండు సమస్యలు తలెత్తుతాయి. పొగతో గాలిగొట్టాల్లో వాపు ప్రక్రియ (ఇన్‌ఫ్లమేషన్) మొదలై ఉబ్బిపోతాయి. లోపల మార్గం కుంచించుకు పోవటాన్నే క్రానిక్ బ్రాంకైటిస్. ఎంఫెసీమాలో గాలిగొట్టాలతోపాటు గాలిగదులూ దెబ్బతింటాయి. శ్వాస ద్వారా తీసుకున్న ఆక్సిజన్ రక్తంలోకి, రక్తంలోని కార్బన్ డయాక్సైడ్ ఊపిరితిత్తుల్లోకి మార్పిడి కావటం అస్తవ్యస్తమవుతుంది. భరించలేనంతగా దగ్గు, ఆయాసం వంటి సమస్యలు వేధిస్తుంటాయి. ఊపిరితిత్తుల్లోని రక్తనాళాలు దెబ్బతినటంతోనూ అవయవాలకు ఆక్సిజన్ సరఫరా తగ్గుతుంది. ఆస్తమా సమస్యలు బాగా తీవ్రమవుతాయి. ఇది నియంత్రణలోకి రావటం కూడా కష్టమే. అందువల్ల వీలైనంత త్వరగా ధూమపానం నుంచి బయటపడటమే ఉత్తమం.

- డాక్టర్ ఈమని శ్రీసత్య సాంబశివరావు,
ఆరోగ్యరంగ నిపుణులు, హైదరాబాద్

టెన్త్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

- ఫేక్ న్యూస్, వదంతులు వ్యాప్తి చేస్తే కఠిన చర్యలు
- కలెక్టర్లు, ఎస్‌పిలతో సిఎస్ సమీక్ష

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 17 నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకూ 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను సక్రమంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు. పదవ తరగతి పరీక్షలపై బుధవారం రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లు, ఎస్‌పిలతో పరీక్షల సన్నాహాలపై ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. చీఫ్ సూపరింటెండెంట్ మినహా ఎవరూ మొబైల్ ఫోన్ తేకూడదని, ఎవరైనా తీసుకువస్తే వాటిని పరీక్షా కేంద్రాల ప్రధాన గేటు వద్దే భద్రపర్చి పరీక్ష అనంతరం తిరిగి అప్పగించాలన్నారు. పరీక్షా కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో 144వ సెక్షన్ కింద నిషేధాజ్ఞలు విధించాలన్నారు. పరీక్షల సమయంలో సోషల్ మీడియా, ఇతర ప్రసార మాధ్యమాల్లో పేపరు లీకు వంటి వదంతులు లేదా ఫేక్ న్యూస్ వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్, ఎస్‌పిల ఆధ్వర్యాన జిల్లాస్థాయి అధికారులతో కోఆర్డినేషన్ కమిటీ సమావేశాలు నిర్వహించుకోవాలని చెప్పారు. సెన్సిటివ్ పరీక్షా కేంద్రాలపై దృష్టి సారించాలని కలెక్టర్లను సిఎస్ విజయానంద్ ఆదేశించారు.

రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ వి.విజయ రామరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో 3,450 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా, వాటిలో 163 సెన్సిటివ్ పరీక్షా కేంద్రాలుగా గుర్తించి సిసిటివి కెమెరా సర్వెలెన్స్ ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. 6లక్షల 19వేల 275 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని చెప్పారు. కర్నూల్, అనంతపురం, ప్రకాశం జిల్లాల్లో ఎక్కువ మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతారన్నారు. 156 ఫ్లయింగ్ స్క్వాడ్స్, 682 సిట్టింగ్ స్క్వాడ్ బందాలను, ప్రతి జిల్లాకు ప్రత్యేక నోడల్ అధికారులను నియమించామని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో 08662974540 నెంబరుతో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, జిల్లాల్లోనూ ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయాలన్నారు.

ఈ నెల 17 నుండి 28 వరకూ 10వ తరగతి (ఓపెన్ స్కూల్) పబ్లిక్ పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.30 వరకూ జరగనున్నాయని, ఈ పరీక్షలకు 30,334 మంది హాజరు కానున్నారని డైరెక్టర్ విజయ రామరాజు చెప్పారు. ఈ పరీక్షలను కూడా 471 రెగ్యులర్ పరీక్షా కేంద్రాల్లో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు వివరించారు.

యువపోరు అంటూ చీప్ పాలిట్రిక్స్

- టిడిపి నేతలు దీపక్ రెడ్డి, బ్రహ్మం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

యువపోరు పేరుతో వైసిపి చీప్ పాలిట్రిక్స్ చేస్తోందని సీడాప్ చైర్మన్ దీపక్ రెడ్డి, టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి నాదెండ్ల బ్రహ్మం విమర్శించారు. టిడిపి కార్యాలయంలో వారు బుధవారం మీడియాతో మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థులకు రూ.4350 కోట్ల బకాయి పెట్టారని, అందులో రూ.800 కోట్లు కూటమి ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. కోడిగుడ్లు, చిక్కీలకు రూ.353 కోట్లు విడుదల చేసిందన్నారు. వైసిపి ధర్నాలో విద్యార్థులు, యువత ఎవరూ పాల్గొనలేదని, ఇది పూర్తిగా పొలిటికల్ స్టంట్ అని విమర్శించారు.

వ్యాపారులకు రుణాలు : రాకేష్

టిడిపి కూటమి ప్రభుత్వం 160 రకాల వ్యాపారులకు రుణాలను అందుబాటులోకి తెచ్చినట్లు ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ చెప్పారు. సబ్సిడీ రుణాల కోసం ప్రభుత్వం రూ.385కోట్లు కేటాయించిం దని చెప్పారు. ఎపిఒబిఎంఎంఎస్ ద్వారా రుణాలకు దరఖాస్తు చేసుకోవడా నికి వెసులుబాటు కల్పించామని తెలిపారు. ఈ నెల 22 వరకు దరఖాస్తు చేసుకోవచ్చునని వివరించారు.

మరింత భద్రత కల్పించండి : దస్తగిరి

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

వైఎస్.వివేకానందరెడ్డి హత్య కేసులో సాక్షుల వరుస మరణాల నేపథ్యంలో తనకు మరింత భద్రత కల్పించాలని అప్రూవర్, కీలక సాక్షి దస్తగిరి పోలీసులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం వైఎస్‌ఆర్ జిల్లా ఎస్‌పిని కలవడానికి ఆయన కార్యాలయానికి వచ్చారు. ఎస్‌పి అందుబాటులో లేకపోవడంతో ట్రిబుల్‌సి ఛాంబర్ అధికారిని కలిసి సమస్యను విన్నవించారు. అనంతరం మీడియాతో దస్తగిరి మాట్లాడుతూ.. వైసిపి సర్కారు హయాంలో తనకు ప్రాణాపాయం ఎక్కువగా ఉండడంతో టూ ప్లస్ టూ గన్‌మెన్, ఎస్కార్టు భద్రతను కల్పించారని చెప్పారు. టిడిపి కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన తరువాత ఒన్ ప్లస్ ఒన్ గన్‌మెన్ తరహాలో భద్రతకు తగ్గించారని తెలిపారు. తనకు భద్రతను పెంచాలని కోరడంతో పాటు గతంలో కడప సెంట్రల్ జైలులో బెదిరింపులు ఎదురైన సంగతిని సైతం ఎస్‌పికి వివరించడానికి వచ్చానని తెలిపారు. తాజాగా అసెంబ్లీలో సైతం వివేకా హత్య కేసు చర్చకు వచ్చిన నేపథ్యంలో త్వరగా వాస్తవాలను నిగ్గుతేల్చే పనిలో ఉన్న నేపథ్యంలో తనకు భద్రత కల్పించాలని కోరారు.

'మోహన్‌బాబుతో ఆస్తి తగాదాల్లేవు'

ఒకప్పటి నటి సౌందర్య, మోహన్ బాబు మధ్య ఆస్తి తగాదాలు ఉన్నాయంటూ ఇటీవల ఓ వ్యక్తి బహిరంగ లేఖ రాసి నిరసనకు దిగాడు. ఈ వివాదంపై సౌందర్య భర్త రఘు స్పందించారు. మోహన్ బాబుతో తమకు ఎలాంటి ఆస్తి గొడవలు లేవని స్పష్టం చేశారు. 'హైదరాబాద్ లోనిసౌందర్య ఆస్తిని మోహన్ బాబు ఆక్రమించుకున్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. మోహన్ బాబుతో సౌందర్య ఎలాంటి భూ లావాదేవీలు జరపలేదు. మంచు ఫ్యామిలీతో మాకు 25 ఏళ్లుగా మంచి అనుబంధం ఉంది. మోహన్ బాబును నేను గౌరవిస్తాను. దయచేసి తప్పుడు ప్రచారాలు చేయకండి' అని ఒక లేఖలో పేర్కొన్నారు.

ఓటీటీలో 'ముఫాసా..'

'ముఫాసా : ది లయన్ కింగ్' ఓటీటీలోకి రాబోతుంది. తాజాగా ఈ సినిమా ఓటీటీ అప్‌డేట్‌ని చిత్రబృందం ప్రకటించింది. 'ది లయన్ కింగ్' సినిమాకు ప్రీక్వెల్‌గా వచ్చిన ఈ చిత్రం డిసెంబర్ 20న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇండియాలో దాదాపు రూ.100 కోట్ల వసూలు చేసింది. తెలుగులో ముఫాసా పాత్రకు మహేశ్ బాబు డబ్బింగ్ చెప్పగా.. బాలీవుడ్ హిందీ వెర్షన్‌కి షారుఖ్ ఖాన్ డబ్బింగ్ చెప్పాడు. ఈ చిత్రం మార్చి 26 నుంచి తెలుగుతో పాటు ఇంగ్లీష్, హిందీ, తమిళం భాషల్లో ఓటీటీ వేదిక జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ కాబోతోంది.

ఫైనల్ బెర్త్ ఎవరిదో..?

- నేడు ముంబయి-గుజరాత్ జట్ల మధ్య డబ్ల్యుపిఎల్ ఎలిమినేటర్ పోరు
- రాత్రి 7.30గం॥లకు

ముంబయి: మహిళల ప్రీమియర్ లీగ్(డబ్ల్యుపిఎల్)లో మరో రెండు మ్యాచ్‌లో మాత్రమే మిగిలాయి. ఐదుజట్ల మధ్య ఫిబ్రవరి 14న ప్రారంభమైన సీజన్-3 డబ్ల్యుపిఎల్ శనివారం జరిగే ఫైనల్‌తో ముగియనుంది. ఈ మ్యాచ్‌కు ముందు గురువారం ముంబయి-గుజరాత్ జట్ల మధ్య ఎలిమినేటర్ మ్యాచ్ జరగనుంది. ఫైనల్ బెర్త్‌పై హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని ముంబయి జట్టు కన్నేయగా.. మరోవైపు తొలిసారి నాకౌట్‌కు చేరిన గుజరాత్ జట్టు కూడా ఫైనల్‌కు చేరాలని ఉవ్విళ్లూరుతోంది.

2023 తొలి సీజన్ విజేత అయిన ముంబయి జట్టు గత సీజన్‌లో ఫైనల్‌కు చేరడంలో విఫలమైంది. ఇక 2024 సీజన్, డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) ఈసారి గ్రూప్ దశను దాటలేకపోయింది. ఈ క్రమంలోనే గత రెండు సీజన్ల రన్నరప్ ఢిల్లీ క్యాపిటల్స్ ఈసారి ఎలాగైనా కప్ కొట్టాలని పట్టుదలగా వుంది. ఢిల్లీ ఈసారి లీగ్ దశలో అదరగొట్టే ప్రదర్శనను కనబర్చి నేరుగా ఫైనల్‌కు చేరుకుంది. గురువారం ముంబయి-గుజరాత్ జట్ల మధ్య ఎలిమినేటర్ మ్యాచ్ విజేతతో ఢిల్లీ తలపడనుంది. డబ్ల్యుపిఎల్ సీజన్-3 ఫైనల్ శనివారం ముంబయిలోని బ్రాబౌర్న్ స్టేడియంలో జరగనుంది.

సీజన్-3లో భాగంగా ఢిల్లీ జట్టు గ్రూప్ దశలో ఆడిన 8మ్యాచుల్లో ఐదు మ్యాచుల్లో గెలిచి 10పాయింట్లు(+0.396 రన్‌రేట్)తో నేరుగా ఫైనల్‌కు చేరగా.. ముంబయి జట్టు ఖాతాలో కూడా 10 పాయింట్లు ఉన్నా (+0.182) రన్‌రేట్‌లో వెనుకబడి 2వ స్థానానికే పరిమితమైంది. ఇక గుజరాత్ జెయింట్స్ జట్టు ఆడిన 8మ్యాచుల్లో 4మ్యాచుల్లో గెలిచి 4మ్యాచుల్లో పరాజయాన్ని చవిచూసింది. దీంతో 8పాయింట్లతో 3వ స్థానంలో నిలిచి తొలిసారి ఎలిమినేటర్‌కు అర్హత సాధించింది. ఇక స్మృతి మంధాన సారథ్యంలోని బెంగళూరు , దీప్తి శర్మ సారథ్యంలోని యుపి వారియర్స్ జట్లు కేవలం మూడు మ్యాచుల్లో గెలిచి మరో ఐదేసి మ్యాచుల్లో ఓటమిపాలయ్యాయి.

జట్లు...

ముంబయి : హర్మన్‌ప్రీత్ కౌర్(కెప్టెన్), మాథ్యూస్, స్కీవర్ బ్రంట్, యాస్తికా భాటియా(వికెట్ కీపర్), అమేలియా కెర్, సజీవన్ సజన, అమన్‌జ్యోత్ కౌర్, సంస్కృతి గుప్తా, జి. కలిత, ఇస్మాయిల్, శిఖా ఇషికా.

గుజరాత్: అలైసే గార్డినర్(కెప్టెన్), వోల్వడార్ట్, బెత్ మూనీ(వికెట్ కీపర్), హేమలత, హర్లిన్ డియెల్, డోటిన్, సిమ్రన్ షేక్, తనూజ కన్వార్, సయాలీ, కశ్వీ గౌతమ్, ప్రియా మిశ్రా.

టాప్‌లోనే శుభ్‌మన్

రోహిత్ ర్యాంక్ మెరుగు • ఐసిసి వన్డే ర్యాంకింగ్స్

దుబాయ్: అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) తాజా వన్డే ర్యాంకింగ్స్‌లో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ సత్తా చాటారు. శుభ్‌మన్ గిల్(784రేటింగ్ పాయింట్లు) తన టాప్ ర్యాంక్‌ను నిలబెట్టుకోగా.. ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో అర్ధసెంచరీతో మెరిసిన కెప్టెన్ రోహిత్ శర్మ మూడో స్థానానికి ఎగబాకాడు. రోహిత్ ఖాతాలో 756రేటింగ్ పాయింట్లు ఉండగా.. కోహ్లి(736) 5వ, శ్రేయస్ అయ్యర్(704) 8వ స్థానంలో నిలిచారు. ఈ క్రమంలో టాప్-10లో భారత్‌నుంచి ఏకంగా నలుగురు బ్యాటర్లు చోటు దక్కించుకోవడం విశేషం. ఈ క్రమంలోనే టాప్-5లో ముగ్గురు భారత ఆటగాళ్లు ఉండడం మరో విశేషం. ఇక పాకిస్తాన్ మాజీ కెప్టెన్ బాబర్ ఆజం(770) రెండోస్థానంలో ఉన్నాడు. ఇక బౌలర్లలో టీమిండియా స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్, రవీంద్ర జడేజా సైతం తమ తమ ర్యాంకింగ్స్‌ను మెరుగుపరుచుకున్నాడు. కుల్దీప్ యాదవ్(650పాయింట్లు) రెండుస్థానాలు మెరుగుపరుచుకొని మూడోస్థానానికి చేరుకున్నాడు. రవీంద్ర జడేజా(616) సైతం మూడుస్థానాలు మెరుగుపరుచుకొని పదో స్థానంలో నిలిచాడు.

తొలిరౌండ్‌లోనే ఓడిన సింధు

ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ టోర్నీ

లండన్: ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్స్‌లో పివి సింధు తొలిరౌండ్‌లోనే ఇంటిదారి పట్టింది. బుధవారం చైనీస్ తైపీకి చెందిన జి.ఇ. కిమ్‌తో తలపడిన సింధు.. తొలి గేమ్‌ను 21-19తో నెగ్గినా.. ఆ తర్వాత 13-21, 13-21తో మిగిలిన రెండు సెట్లను చేజార్చుకుంది. ఇక మహిళల సింగిల్స్‌లో మరో షట్లర్ మాల్విక బన్సోద్ గురువారం జరిగే తొలిరౌండ్ పోటీలో టాప్‌సీడ్, జపాన్‌కు చెందిన యమగుచితో తలపడనుంది. ఇక పురుషుల డబుల్స్‌లో మిశ్రా-కుంజేగమ్ జంట 9-21, 4-21తో కొరియా జంట చేతిలో ఓటమిపాలవ్వగా.. మహిళల డబుల్స్‌లో తానీసా కాస్ట్రో-అశ్విని పొన్నప్ప 20-22, 18-21తో చైనీస్ తైపీ జంట చేతిలో పోరాడి ఓటమిపాలయ్యారు. మిక్స్‌డ్ డబుల్స్‌లో ఆర్.కపూర్-గద్దే జంట 21-10, 17-21, 24-22తో చైనీస్ తైపీ జంటను ఓడించారు.

భారత మాజీ క్రికెటర్

సయ్యద్ అబిద్ అలీ కన్నుమూత



హైదరాబాద్: భారత మాజీ క్రికెటర్ సయ్యద్ అబిద్ అలీ(83) బుధవారం కన్నుమూశారు. అమెరికాలోని కాలిఫోర్నియాలో తుదిశ్వాస విడిచారు. 1971లో ఓవల్‌లో జరిగిన చారిత్రాత్మక టెస్ట్ మ్యాచ్ గెలిచిన భారత జట్టులో అబిద్ అలీ ఓ ఆటగాడు. ఆల్‌రౌండర్ అయిన అబిద్ అలీ భారత్ తరపున 29టెస్టుల్లో 47 వికెట్లు పడగొట్టారు. అత్యుత్తమ ఫీల్డర్లలోనూ ఒకరిగా గుర్తింపు పొందారు. 1980లో కాలిఫోర్నియాకు వెళ్లే ముందు అబిద్ కొన్నేళ్లపాటు హైదరాబాద్ జూనియర్ జట్టుకు శిక్షణ ఇచ్చారు. 1990 చివరలో మాల్దీవులకు, 2001-02లో రంజీ ట్రోఫీలో సౌత్ జోన్ లీగ్ గెలిచిన ఆంధ్రా జట్టుకు, 2002-2005 మధ్యకాలంలో యుఎఇ జట్టుకు శిక్షణ ఇచ్చారు. ప్రస్తుతం కాలిఫోర్నియాలో నివాసం ఉంటూ.. స్టాన్‌ఫోర్డ్ క్రికెట్ అకాడమీలో యువకులకు శిక్షణ ఇస్తున్నారు. అబిద్ అలీ మృతికి భారత క్రికెటర్లతోపాటు విదేశీ క్రికెటర్లు కూడా సంతాపం ప్రకటించారు. ఆయన క్రికెట్‌కు చేసిన సేవలను కొనియాడుతూ.. యువ ఆటగాళ్లకు మార్గదర్శిగా నిలిచారని కొనియాడారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68